ఆంధ్రసచిత్రవారపత్రిక



22-2-74

55 పైసలు

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 లో

భాస్వరామ్లము ఎందుచేత హెచ్చు పాళ్లలో వుందో తెలుసా?

మీరు పండించే వరి, వేరుశెనగ, పప్పుదినుసులు మరియు యితర పైరులు ఆరోగ్యవంతంగా పెరిగి అధిక దిగుబడినిచ్చేందుకు!




వేరుశెనగ, పప్పు దినుసులు, కూరగాయల పైరులు భాస్వరామ్లమును ఎక్కువ మోతాదులలో తీసుకుంటాయి శ్రేష్ఠమైన గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును హెచ్చు పాళ్లలో కలిగివుంది ఇందులోని భాస్వరామ్లము అంతా నీటిలో కరుగుతుంది కనుక మీరు పండించే ఈ పైర్లు ఎక్కువగా కావలసిన భాస్వరామ్లమును సులభంగా గ్రహిస్తాయి వరి, వర్రి తదితర పైర్లకు గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 దమ్ములోగాని ఆఖరి దుక్కిలోగాని వాడుటకు శ్రేష్ఠమైన ఎరువు

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14 భాస్వరామ్లమును ఎక్కువ పాళ్లలో కలిగి వుండటం చేత, భాస్వరామ్లము లోపించిన నేలలలో లేక నత్రజని ఎక్కువ పాళ్లలో వున్న ప్రాంతాల్లో, వరి పైరుకు దమ్ములో వాడేందుకు చాల అనువైనది

గ్రోమోర్ ఎన్-పి-కె 14-35-14లో పొటాషియం కూడ ఉంది.








మామూలు రసాయన ఎరువులు వాడితే ఏమి జరుగుతుందో చూడండి

వీటిలోని నత్రజనిలో కొంత భాగం మురుగు నీటిలో కొట్టుకొని పోయి వృధా అవుతుంది భాస్వరామ్లము, నీటిలో కరిగే స్వభావము తక్కువై, పైరుకు తగినంత లభించదు కనుక మీ పైర్లకు పూర్తి పోషణ అందక దిగుబడులు తగ్గుతాయి

గ్రోమోర్ ఎరువులు వేసినపుడు ఫలితం చూడండి:

గ్రోమోర్ లోని నత్రజని అమోనియా రూపంలో లభిస్తుంది కాబట్టి, భూమిలో నిల్వయుండి, పైరు పెరుగుతున్నంత కాలం లభిస్తుంది భాస్వరామ్లము పూర్తిగా నీటిలో కరుగుతుంది కాబట్టి పైరుకు కావలసిన విధంగా సకాలంలో లభిస్తుంది దీనివలన పైరుకు పూర్తి పోషణ కల్గుతుంది.



వ్యవసాయ విషయములలో ఉచిత సలహాలకు, మట్టి పరీక్ష వివరాలకు యీ క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకోండి.

చేనుకు చేవ,
రైతుకు రొక్కం —
గ్రోమోర్

కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
328 [illegible] రోడ్,
సికింద్రాబాద్ 500 003


ravikunj
BELAIR
Shafalee
బట్టలు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

శుక్రవారం : 22-2-1974
శ్రీ ప్రమాదినామ సం. మాఘమాస బ. అమావాస్య
సంపుటము : 67 సంచిక : 26
స్థాపితం 1908
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3
విడి ప్రతి వెల 55 పైసలు


విషయానుక్రమణిక

ముఖచిత్రం :
తార జయలలిత

కథలు :

సీరియల్ కథలు :

వ్యాసాలు, శీర్షికలు :


బొంబాయిలో వుంటున్న అన్ని భాషల అల్పసంఖ్యాకులు
శివసేన
అసంపూర్ణమైన ధాన్య సేకరణ!
సమాజంలోని బాధిత వర్గాలు
పశ్చిమ ఆశియా
ఇంత బాగా
మనకెప్పుడూ లేదు
అక్రమనిల్వదారు



మరో తెలుగోడి గోడు

'మరో తెలుగోడు'

అల్ప సంఖ్యాకుల నియంతృత్వమా ?

అల్ప సంఖ్యాకుల సంరక్షణ అవసరమని అంగీకరించని వారు ఎంటగా ఉండరు. అమెరికాలో నీగ్రో జాతివారు, రష్యాలో యూదులు, ఇస్రాయిల్‌లో అరబ్బులు, పాకిస్తాన్‌లో హిందువులు — వీరికి ఉండవలసిన హక్కులు ఉండటం లేదన్న సంగతి తెలియని వారు కూడా ఎందరో ఉండరు. అన్యాయాలు ఎన్నో జరుగు తున్నప్పటికీ అవి అన్యాయాలన్న చైతన్యం ఉండటమే ఒక విశేషం.

ఎన్నో భాషలు, మతాలు, జాతులు, కల భారతదేశంలో అల్ప సంఖ్యాకులని బాధ పెట్టరాదనే చైతన్యం చాలా గట్టిగా ఉందనవచ్చు పాత కాలాలలో జరిగిన అన్యాయాలకి పరిహారంగా కొందరికి ప్రత్యేక సదుపాయాలు ఏర్పరచటం కూడా జరుగుతోంది. ఇదంతా లోక సామాన్యం!

ఈ మధ్య బొంబాయిలో జరుగుతున్న సంఘటనలు కొన్ని అల్ప సంఖ్యాక వర్గాల కొన్నిటిలో భయాందోళనలు లేవదీశాం. మహారాష్ట్ర రాజధానిలో కొందరు దక్షిణాది వారికి స్థానికులతో సమానమయిన స్థానం లేదని కొందరు తీవ్రవాదులు అంటున్నారు అనటమేకాక అల్ప సంఖ్యాకుల మీద దౌర్జన్యాలు కూడ జరుపుతున్నారు. వీటిని ఖండిస్తూ దేశ నాయకులు చేసిన ప్రకటనలు వెంటనే స్ఫురణకి రావు. అంతేకాక పెద్ద పదవులలో ఉన్నవారు ప్రాంతీయ దురభిమానమే మతంగా కలవారితో చేతులు కలుపుతున్నారన్న ఆరోపణలు నలుమూలల నుంచి, వినిపిస్తున్నాయి

'అధిక సంఖ్యాకుల నియంతృత్వం' దారుణమయినదే తమకంటే భిన్నంగా ఉన్నవారిని అణచివెయ్యాలన్న సిద్ధాంతాన్ని సమర్థించటం కష్టం.

అయితే, భారతదేశంలో కొన్నిచోట్ల అల్ప సంఖ్యాకుల నియంతృత్వం కూడా కనిపిస్తూ ఉంటుంది బొంబాయి, మదరాసు, కలకత్తా — ఈ మహానగరాలలో, మరాఠీ, తమిళం, బెంగాలీ మాట్లాడేవారి సంఖ్య నిజంగా 50 శాతం కన్న అత్యధికంగా ఉండకపోవచ్చు. కాని, ఆ నగరాలలో ఆ భాషలని తమ మాతృభాషగా చెప్పుకునేవారికి హీనమయిన స్థానంలేదని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఒకవేళ ఎవరయినా అపోహలోనయి మదరాసులో తమిళాన్నికాని, బొంబాయిలో మరాఠీని కాని, కలకత్తాలో బెంగాలీని కాని తక్కువ చూపు చూడటానికి ప్రయత్నించినా అటువంటివారి ప్రయత్నాలు ఏమాత్రం నిలువవు! బెంగుళూరులో కన్నడం భాషకి అంకెల ప్రకారం మూడవ స్థానం కూడా ఉదంటారు. అంతమాత్రాన కర్ణాటక రాష్ట్రం రాజధానిలో కన్నడభాషకి ఉన్న విలువ కొంచెంకూడా తగ్గటంలేదు!

ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం...

ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే పరిస్థితులు భిన్నంగా ఉంటున్నాయి.

తెలుగువారి రాష్ట్రం అని వర్ణింపబడుతున్న ఆంధ్రప్రదేశ్ రాజధానిలో తెలుగుకి ఉన్న స్థానం ఎటువంటిదో అందరికీ తెలుసు. ఇక్కడి తెలుగువారె ఎందరో తెలుగుమీదకన్నా 'ఉర్దూ' (ఈమాట అర్థం ఏమయినాసరె) మీదనే ఎక్కువ అభిమానం చూపిస్తున్నారని అక్కడికి వెళ్లినవారికి ఎవరికయినా అనిపిస్తుంది. వ్యాపారం, వినోద ప్రదర్శనలు మొదలయిన వాటి సంగతి ఎలాగ ఉన్నప్పటికీ రాజకీయాలలోకూడా ఈ పరిస్థితి ప్రభావం కనిపించటం గమనించతగ్గది.

1969లో చెలరేగిన తెలంగాణా ఉద్యమంలో హైదరాబాదులో ఉండే తెలుగు వారుకాని కొందరు వహించిన ప్రముఖ పాత్రని గురించి ఆలోచిస్తే 'అల్ప సంఖ్యాకుల నియంతృత్వం' అన్న మాటలకి ఉండే అర్థం ఏమిటో కొంత వరకు తెలుస్తుంది. ఒక్క తెలుగువారు తప్ప ఇంకెవరూ ఇటువంటి వింత పరిస్థితిని సహించరని భావించినా తప్పు లేదు. (బంగ్లాదేశ్‌లో పంజాబీలు బీహారీలు చేసిన పనులు ఎటువంటి పరిణామాలకి దారితీశాయో తలుచుకుంటే మానసికంగా ఆందోళన కూడా కలుగుతుంది.)

'మధ్య తరగతు' లుగా పరిగణింపబడే వారిలో తెలుగు మాట్లాడేవారి శాతం ఉండవలసినంత ఉండకపోవటం చేతను, వారి రాజధానిలోనే ఇతర భాషలు మాట్లాడే వారు ఎందరో అక్రమంగా నడుము కుంటున్నారన్న వాదం లేకపోలేదు. (ఉదాహరణకి తీసుకుంటే, హైదరాబాదులో టాక్సీ తోక్కే వారిలో ఎందరో తెలుగు మాట్లాడేవారె అయినప్పటికీ ఉర్దూలో తప్ప మాట్లాడటానికి సందేహిస్తారనిపిస్తుంది. ఈ

ఉత్తరాలు

కథలు

లత ముఖచిత్రంతో వెలువడిన 1-2-74 సంచిక అత్యంతాకర్షణీయంగా ఉంది. "చెప్పరాని కథ" చెప్పి మా కంట కన్నీ రొలికించారు కోటా రాధాకృష్ణమూర్తిగారు

ఎ. ఫణిభూషణశాస్త్రి (కడప)

25-1-74 వ తేదీ ఆంధ్రపత్రికలోని "లవ్ బర్డ్స్" కథానిక చాలా బాగుంది. రచయిత కథలోని డాక్టర్ ద్వారా చెప్పించిన ప్రతీ అంశము పాటించతగ్గవి

సుసర్ల సర్వేశ్వర శాస్త్రి (బొబ్బిలి)

ఆంధ్ర సచిత్ర వార పత్రికలో కొత్త శీర్షిక దిన్నారి చిలిపిచేష్టలు అన్న శీర్షిక చాలా బాగుంది.

పి. వెంకటనారాయణ (హైదరాబాద్)

సినిమా

అసలు పత్రిక కొంచెం సినిమా -గురించే కావాలి అనేటట్టు సినిమా ఇంటర్వ్యూ ఇస్తున్న శ్రీనివాస గారికి కృతజ్ఞతలు.

ఎస్. విద్యాసాగర్ (జనగామ్)

'73 లో మన నటులు— శ్రీనివాస్ సమీక్ష బాగుంది. కాని కృష్ణ విషయంలో పొరపాటు ప్రాసారనిపిస్తుంది. తల్లీ—కొడుకులు, నిండు కుటుంబం చిత్రాలను పేర్కొనలేదు. తక్కిన ముగ్గురు హీరోలకు 'నటించారు'గారు అని గౌరవ వాచకములువాడి, కృష్ణ విషయంలో 'నటించాడు, పోషించాడు, చేశాడు' అని తక్కువ జాతి పదములను

(47 వ పేజీ చూడండి)

రవయిత అంగళ్లలో, సినిమా హాలులలో స్పష్టంగా తనకి హిందీ రాదని చెప్పిన తరువాత అంతదాకా హిందీ లేక ఉర్దూలో మాట్లాడిన వారు స్వచ్ఛమయిన తెలుగు మాట్లాడటం గమనించాడు!) కార్మిక వర్గం కొందరికి ప్రోలెటేరియట్ అనేమాట వచ్చువచ్చు – తెలుగు ఎక్కువరకు భాష అనుకున్నంత కాలం వారి మాతృభాష స్థితి బాగుపడదు.

తమిళం – ప్లవం

తమిళనాడులో తమిళ భాషకి లభిస్తున్న గౌరవం సాంఘికంగా కూడా ఒక రకం విప్లవాన్ని తీసుకువచ్చిందనవచ్చు. ప్రముఖ పెద్దలు కొందరు తమ భాష పట్ల చూపిస్తూ వచ్చిన అభిమానం తమిళ సమాజంలో అణచివెయ్యబడినవారికి ఎందరికో కొత్త ధైర్యం, ఉత్సాహం, ప్రసాదించ గలిగింది. (పరిపాలన, విద్యాభ్యాసంలో శాకర్యంకోసం ఇంగ్లీషుని వాడడం తప్పుకాదన్న చైతన్యం సరంయినదేనని శ్రీ. శ్రీ. రామస్వామినాయకర్ తమ అభిమానులకి తమ పద్ధతిలో గుర్తు చేశారు. తమిళభాషని ఆశ్రమలలో తిరిగేవారు మాట్లాడుతారని ఆయన అనటం కొంతవ్వా నవ్వుతే అధికంగా పుట్టించింది!)

తెలుగు మీద దురభిమానం పెంచు కోవటం మంచిదికాదు. ఇతరభాషల ద్వేషం అంతకన్నా మంచిదికాదు. కాని, తెలుగువారి రాజధానిలో తెలుగుకే ఉచిత స్థానం లేక పోవటం అక్కడ సాంఘిక పరిస్థితులు ఆధునిక పరిణామాలకి విరుద్ధంగా ఉన్నాయన టానికి ఒక నిదర్శనం. ఈ విషయాన్ని గురించి కొంచెం లోతుగ ఆలోచించి చూడటం అవసరం.



భూమిపై కాటకం

గ్రహ కూటమి

వలన సంభవమా?

> "సౌర కుటుంబంలోని "గ్రహ గతుల"ను జాగ్రత్తగా పరిశీలిం చితే—భూమ్మీద వాతావరణంలో రాగల మార్పులను ముందుగా కనుక్కొని జాగ్రత్తపడవచ్చునా?

గ్రహ కూటమి ప్రభావం భూ మండలం వాతావరణం మీదపడి కొన్ని ప్రాంతాలలో కరువు కాటకాలు ఏర్పడ్డానికి అవకాశమున్న దని, బ్రిటిష్ ఖగోళ శాస్త్రవేత్త డా. జాన్ గ్రిబ్బెన్ నమ్ముతున్నారు! ఇటీవల ఆఫ్రికాలోను, భారతదేశంలోను. సంభవించిన కొన్ని క్షామాలు భూమండలంపై; సౌర కుటుంబంలోగల ఇతర గ్రహాల స్థితిగతుల కారణంగానే ఏర్పడ్డాయని డా. గ్రిబ్బెన్ గారి అభిప్రాయం. ముఖ్యంగా శుక్రుడు, భూమి, అంగారకుడు, బుధుడు—ఈ గ్రహాలు ఒక దానిమీద మరొకటి చూపే ప్రభావాలు-మన వాతావరణంలో విపరీతమైన మార్పులు కొన్ని సంవత్సరాలకోసారి తీసు కొస్తున్నాయి. శాస్త్రవేత్తలు జాగ్రత్తగా పరిశీలించినట్లయితే ఎన్నేసి సం. ల కోసారి భూమిమీద ఏఏ ప్రాంతాలలో వాతావరణ సంక్షోభం ఆ కారణంగా క్షామం, రాగలదు అన్న విషయాన్ని గ్రహాల గతినిబట్టి అంచనా కట్టవచ్చునని ఆయన వాదన.

ఐతే, పంచాంగ కర్తలు, జ్యోతిష్శాస్త్ర వేత్తలు, భావించేరీతిగా ఈ గ్రహ బాధలు సంభవించవట. సౌర కుటుంబంలోని గ్రహాలు సూర్యుని మీద ఆయా సందర్భాల్లో వాటి, వాటి ప్రభావాన్ని ఉమ్మడిగాను, విడివిడిగాను చూపిస్తూ వుంటాయని, ఆ సూర్యుడే తిరిగి భూమండల వాతావరణం మీద పెత్తనం చెలాయిస్తాడని సైంటిస్టుల వాదన. భూ మండలంమీద సూర్యుని ప్రభావానికి మంచి ఉదాహరణ ఒకటి ఉంది.

సూర్యుని మీద కొన్ని "మచ్చలు"న్నాయి. ఇవి ధాతు ధార్మిక కిరణ ప్రసారాన్ని చేస్తూ వుంటాయని, తెలుసుకున్నాంగదా! ఈ "మచ్చల" ప్రభావం పదకొండు ఏళ్లకోసారి భూమి మీద పడ్డం-ఫలితంగా భూమండల వాతావరణం సగటు ఉష్ణోగ్రత దిగజారడం జరుగుతుంది. అప్పుడే భూమి మీద ఒక ప్రాంతంలో అతి వృష్టి ఏర్పడ వచ్చును.

కానీ, ఇప్పుడు శ్రీ గ్రిబ్బెన్ చెప్పే ప్రభావం, సౌర కుటుంబంలోని గ్రహాలన్నీ వరుసగా ఒకే కక్ష్య మీదికి వచ్చినప్పుడు అవన్నీ సూర్యుడికి అభిముఖంగా, ప్రయాణం చేస్తున్నట్లయితే సూర్యుని మీద వీటి గురుత్వాకర్షణశక్తి ప్రభావం, గట్టిగా పడుతుందని చెప్పుకోవచ్చు. ఐతే ఈ మాదిరి గ్రహ కూటమి 179 సం వత్సరాల కోసారి మాత్రం సంభవించవచ్చు.

అంటే 180 సంవత్సరాల కోసారి భూమి మీద ఓ ప్రాంతంలో అతి వృష్టయితే, మరో ప్రాంతంలో అనావృష్టి ఏర్పడవచ్చు గ్రహ గతులు, వాటి పరిభ్రమణ వలయాలు; కక్ష్యాంత రాలు, ఇవన్నీ లెక్కలు కట్టుకుంటే, శాస్త్ర వేత్తలకు తెలిసిన దేమంటే 200 సంవత్సరాల కోసారి "బ్రహ్మాండమైన" మార్పులు జరుగు తాయి. వాతావరణ మండలం ఉత్తరాగ్రం నుంచి, అటు ఉత్తరంగాను, ఇటు దక్షిణం గాను మార్పులు పొందుతూ వస్తాయి.

ఈ అంచనా ప్రకారం మామూలుగా అంటే 1930 లో ఇటువంటి "గ్రహ బాధ" కారణంగా ఉత్తరాది దేశాలు ఉష్ణతాపానికిల్లాడి పోయాయి. ఇప్పుడేమో, ఈ ఉష్ణమండలం దక్షిణ దిశగా ప్రయాణం చేస్తున్నది. వీటి కారణంగానే, ఆఫ్రికాలోను, ఇండియాలోను అనావృష్టి ఏర్పడి ఉండవచ్చు. ఈ సిద్ధాంతమే నిజమైతే, ఆయా ప్రాంతాల్లో వచ్చే కాట కాదులను ముందుగానే తెలుసుకుని సహాయ సంపత్తిని సమీకరించి ఉంచవచ్చును ఇంతే కాదు, ఈ సిద్ధాంతం మీద అంచనా కడితే, రాజస్థాన్ ఎడారి ప్రాంతంలోను, సహారా ఎడారి ప్రాంతంలోను కూడా ఇంకో 60 ఏళ్ల దాకా పరిస్థితిలో చెప్పుకోదగ్గ మార్పుండదు.

ఐతే డా. జాన్ గ్రిబ్బెన్ సిద్ధాంతం శాస్త్రీయంగా ఋజువయింది కాదు. దాని మీద పరిశోధనలు జరుగవలసి ఉన్నది.

(జార్జి బిక్కార్ స్టాఫ్ సౌజన్యం ఫీచర్స్)

స్నేహం-దూరం

ఆ. స్వరాజ్

వీధిగుమ్మంలో పోస్ట్‌మేన్ కేక విన్నాడు చంద్రం. చేతిలోవున్న మేగజైన్ టేబులుమీద పడేసి, ఒక్క వుదుటునవెళ్ళి వుత్తరం అందుకున్నాడు. ఎదురు చూసినందుకు ఆ రోజు పోస్టులోవచ్చిన వుత్తరం తనదే కావడంతో అతని ఆనందానికి అవధులు లేకపోయాయి.

ఇంట్లో అందరికి రోజూ ఏదో మూలనుండి వుత్తరాలు వస్తుంటాయి. కానీ, చంద్రానికి మాత్రం ఏ వారానికో, పదిరోజులకో ఒకటి వస్తుంది. అదయినా ఒక్క మధుమూర్తి నుండే!

చంద్రానికి వున్న సన్నిహితుల్లో మధుమూర్తి మొదటివాడు. వాళ్ళిద్దరు కలసిన వేళావిశేషం ఎటువంటిదోకానీ, ఒకరి ప్రాణం మరొకరిలో వుందా అన్నంత సన్నిహితంగా వుండేవారు. వారి స్నేహలత పెరిగి పెద్దదయి పూలుపూచే సమయానికి మధుమూర్తికి అమాంతం వుద్యోగం రావడం, మరో మూలనున్న హైదరాబాదు వెళ్ళిపోవడం జరగక తప్పలేదు. ఒకరికొకరు దూరమయ్యే సమయం ఆసన్నమయేసరికి శరీరం నుండి ప్రాణం వేరు చేస్తున్నంతలా విలవిలలాడిపోయారు ఇద్దరికిద్దరూ! కలకాలం కలిసి వుందామని కన్న కలలన్నీ ఆనాటితో కరిగిపోయాయి. ఎన్నో యేళ్ళనుండి దగ్గరగా మెలిగిన ఆ స్నేహితులిద్దరు ఒక్క రోజుతో దూరమయి పోయారు. కానీ, మనుషులు వేరైనా మనసులు ఒక్కటే అన్నట్లు వాళ్ళ స్నేహలతను అప్పటినుండి ఉత్తరాల రాకపోకలతో పోషించుకుంటూ వస్తున్నారు.

చేతిలో వున్న వుత్తరాన్ని చూసిన చంద్రానికి విలువైన వస్తువేదో దొరికినంత వుత్సాహంగా వుంది. ఉత్తరంలోని అక్షరాలు అతని కళ్ళముందు వేగంగా కదిలాయి.

డియర్ చంద్రా!

ఇవాళ నా మనసు ఎంత తేలికగా వుందో చెప్పలేను. ఆ విషయం విన్న దగ్గరనుండి ఆనందంతో వుక్కిరిబిక్కిరవుతున్నాను. ఆ శుభవార్త ముందుగా నీ చెవిన పడేసి, నా ఆనందంలో నీకు పాలుపంచమని నా మనసు ఒకటే ఆరాటపెడుతుంది. అందుకే వెంటనే నీకీ వుత్తరం రాస్తున్నాను. నేను చెప్పే ఆ శుభవార్తవిని సంతోషం పట్టలేక ఎగిరి గంతులేస్తావేమో! అదేదో అరవ సినిమాలో హీరోలా సీలింగుఫేను పట్టుకుని గాలిలో గిరగిరా తిరుగుతావేమో!...

బహుశా! ఇది నీకు నేను రాసే ఆఖరి వుత్తరం కావచ్చు. నీకు వుత్తరం రాసే అవసరం ఇంకెప్పుడూ ఏర్పడకపోవచ్చు. ఇదేం పాడు శుభవార్తరా బాబూ! అని గుండెలు బాదుకోగలవు. అలాంటి పిచ్చిపనులేవీ చెయ్యక, ఈ వుత్తరం చివరిదాకా చదువు. ఆ శుభవార్త సంగతి అప్పటికిగాని, నీకు పూర్తిగా అర్ధంకాదు.

నాకు ప్రమోషన్ వచ్చినట్టు ఇప్పుడే ఆర్డర్సు అందాయి. ఏదో సాధారణమైన ప్రమోషన్ అనుకుని పొరపాటు పడేవు సుమా!

విశాఖపట్టణంలో వున్న మా బ్రాంచికి నన్ను మేనేజరుగా వేస్తున్నారు. ఆరు మాసాలక్రితం నేను ఢిల్లీవెళ్ళి పరీక్ష రాశానని చెప్పాను. గుర్తుందా? ఆ పరిక్షాఫలితమే ఇది! జీతం పెరిగింది. హోదా పెరిగింది. ఏది ఎలా వున్నా నా జీవితాశయం నెఱవేరింది. అదృష్టానికి నా మీద ఒక్కసారిగా ఎంత దయ పుట్టుకొచ్చిందో చూడు! ప్రమోషన్‌తోపాటు తిరిగి నన్ను మనవూరికే ట్రాన్స్‌ఫర్ చేస్తున్నారు. నేను రిటైరయ్యే వరకు పని చెయ్యవలసింది అక్కడే! అందుచేత ఇకమీదట మనమధ్య వుత్తరాల రాకపోకలు వుండవు. మనమూలంగా పోస్టల్ డిపార్టుమెంటువారికి కొంత నష్టమూ తప్పదు.

ఈ రెండు మూడు రోజుల్లో నాకు రిలీవింగు ఆర్డర్సు ఇస్తారు. అన్ని పనులు చక్కబెట్టుకుని, అందరికి గుడ్‌బై చెప్పి సోమవారం అక్కడ స్వాగతం అందుకుంటాను. కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో నేను ఆరోజే అక్కడ ఛార్జి తీసుకోవాలి. అందుచేత వచ్చిన వెంటనే నిన్ను కలుసుకొనే అవకాశం దొరక్కపోవచ్చు. మరోలా భావించక ఆ రోజు బుద్ధిగా నువ్వే మా ఆఫీసుకి వచ్చెయ్యి. అప్పుడు తీరికగా అన్ని విషయాలు మాట్లాడుకుందాం.

నీ మధు.

ఆనందం పట్టలేక ఆ వుత్తరాన్ని మళ్ళీ మళ్ళీ చదివాడు చంద్రం. అతనిలో ఒక కొత్త వుత్సాహం చోటు చేసుకుంది. అతని అణువణువునా సంతోషం నిండుకుంది. మధుమూర్తిని వరించిన ఆ వున్నత పదవిని తలచుకుని అతని మనసంతా గర్వంతో నిండిపోయింది.

'భగవంతునికి మధుమూర్తి మీద ఇప్పటికి దయ కలిగినట్టుంది. ఇన్నాళ్ళా కష్టాలకు ఎదురీది ఓర్పుగా బ్రతికినందుకు ప్రతిఫలం దక్కింది. నిండుగా నవ్వుతూ జీవించే మంచి రోజులు మొదలయ్యాయి. మధుమూర్తి నిజంగా సామాన్యుడు కాదు. జీవితాన్ని తనకు నచ్చిన విధంగా మలచుకునే ఓర్పు, నేర్పు అతనికి వున్నాయి. అనుకున్నది సాధించడానికి తెలివితేటలతో బాటు పట్టుదల వుంది. అందుకే వుద్యోగంలో చేరిన ఆరేళ్ళకే అంతటి వున్నత స్థానాన్ని అలంకరించగలిగాడు.

మధుమూర్తి అదృష్టాన్ని తలచుకుని మరోసారి మురిసిపోయాడు చంద్రం. అటువంటి ఆదర్శమూర్తి తన స్నేహితుడు కావడం గర్వకారణంగా భావించాడు. ఏది ఎలా వున్నప్పటికి ఆరేళ్ళుగా తనకి దూరమైన స్నేహితుడు మళ్ళీ దగ్గరవుతున్నాడు.

వాళ్ళ స్నేహలత చిగుళ్ళు తొడిగే వసంత కాలం తిరిగి వస్తున్నట్లుగా వుంది చంద్రానికి!

* * *

చంద్రం నడుస్తున్నాడు. అతని ఆలోచనలు పరుగెడుతున్నాయి.

తను చూస్తుండగానే మధుమూర్తి జీవితంలో ఎన్ని మార్పులు జరిగాయి?

కష్టపడి డిగ్రీ సంపాదించాడు. కాళ్ళు అరిగేటట్టు తిరిగి వుద్యోగంలో ప్రవేశించాడు. ఆరేళ్ళు తిరగక ముందే ఆఫీసరు అయ్యాడు. తన జీవితరథాన్ని సక్రమమయిన మార్గంలో నేర్పుగా నడిపించుకుంటూ వస్తున్నాడు.

కానీ, తను? ...

'ఎక్కడున్నావే గొంగళీ అంటే వేసిన చోటే వున్నాను' అన్నట్టు మూడేళ్లు దండ యాత్ర సాగించి ఎలాగైతేం పాసయ్యాడు బోడి పి. యు. సి. ఇంట్లో కూర్చోబెట్టి పోషించేవాళ్లు వుండటంచేత బాధ్యత అనేది తనకు తెలిసి రాలేదు. తన జీవితానికి ఒక తీరు, తెన్నూ లేకుండాపోయింది. అందరి దృష్టిలో అసమర్థుడిగా మాత్రం మిగిలి పోయాడు.

వేళ మీద తినడం, విధిగా కాలేజికి వెళ్ళి రావడం, ఆ రెండూ లేనప్పుడు ఇంట్లో గోళ్లు గిల్లుకుంటూ కూర్చోవడం అదీ తన జీవితక్రమం ! క్లాసుల మీద క్లాసులు చదివి పారెయ్యి, పట్టాలు పుచ్చేసుకో అని పెద్ద వాళ్లు వుపదేశాలు ఇస్తారుతప్ప, వాటిలో వున్న లోతుపాతులు ఒక్కరూ గ్రహించి చావరు కదా ! చదువుకి తనకీ పొత్తు కుదరదు మొర్రో! అని అరిచి గీపెట్టినా ఒక్కరికీ చీమకుట్టినట్టు కూడ వుండదు. చదివినంత వరకు చాలించేసి వుద్యోగం లాంటిది ఏదైనా వెలగబెడదామని అప్పుడప్పుడు తనకు అనిపిస్తూ వుంటుంది. తను వుద్యోగం చెయ్యడం తప్పనిసరి కాకపోయినా, ఒకరిచేత పల్లెత్తుమాట పడకుండ వుండాలంటే మాత్రం తప్పదు. ఎందుకూ పనికిరాడను కున్న వెధవ ఈ విధంగానైనా ప్రయోజకుడయ్యాడు అన్న తృప్తి అయినా తన వాళ్లకి మిగులుతుంది. కనుక ఈ చదువు బాధ తప్పాలంటే అదొక్కటేమార్గం కనిపిస్తుంది. ఇంట్లో వాళ్లకి తెలియకుండ అప్పటినుండి ఉద్యోగాన్వేషణ మొదలు పెట్టాడు. ఎటొచ్చీ అవకాశం, అదృష్టం కలిసి రాలేదు.

ఆలోచిస్తూ ఆఫీసు గుమ్మంతో అడుగు పెట్టాడు చంద్రం. అటుగా వెళ్తున్న ప్యూన్‌ని ఆపి, "మధుమూర్తిగారు డ్యూటీలో చేరారా?" అని అడిగాడు

"మధుమూర్తిగారంటే హైదరాబాద్ నుండి వచ్చిన కొత్త మేనేజరుగారేనా బాబూ?" అనుమానంగా అడిగాడు అతను.


అవునన్నట్లు తల వూపాడు చంద్రం.

"ఈ వేళ పొద్దుటే జాయినయ్యారండీ!" వినయంగా సమాధాన మిచ్చాడు.

"మీ స్నేహితుడు చంద్రం వచ్చాడని అతనితో వెళ్లి చెబుతావా?"

"అలాగే సార్ !" అని చెప్పి, అంతదాకా కూర్చోమని అక్కడున్న విజిటర్సు చెయిరు చూపించి వెళ్లిపోయాడు.

ఎదురుగా కనిపిస్తున్న ఆఫీసు హాలుని ఓ మారు కలియ జూశాడు చంద్రం. విశాలంగా వున్న ఆ హాలు ఎంతో అధునాతనంగా కూడ వుంది. ఆఫీసుకి వుండవలసిన అన్ని హంగులూ ఆ హాలుకి వున్నాయి. పెద్దా, చిన్నా గుమాస్తాలు, టైపిస్టులు వగైరా సుమారుఅరవై మంది వుద్యోగులు వున్నారు. ఎవరి పనుల్లో



వారు మునిగిపోయి వున్నారు. అదరాబాదరాగా ప్యూనులు అటూ ఇటూ తిరుగుతున్నారు. ఆ వాతావరణంలో అతనికేదో ఆకర్షణ కనిపించింది.

ఆ ఆఫీసు హాలుకి కొంచెం ఎడంగా ఒక గది వుంది. ఆ గది చిన్నదయినా ప్రత్యేకంగా వుంది. ఆ గదికి మధ్యగా స్ప్రింగ్‌డోరువుంది. కుడివక్క గోడకి 'మేనేజర్' అన్న నేమ్ బోర్డు తగిలించి వుంది. ఆ బోర్డుని చూసినచంద్రం మనసు ఒక క్షణం ఆలోచనలో పడింది.

'అంత పెద్ద ఆఫీసుకి మధుమూర్తి యజమాని!' వారు విడివి అడగాలే కాని తనకి క్షణాలు మీద వుద్యోగం వస్తుంది. రోజూ ఆలోచనలతో బుర్ర బద్దలు కొట్టుకునే బాధా తప్పుతుంది. మనసులో ఆ వూహా మెదిలిందే తడవు తనకి వుద్యోగం దొరికినంత ధీమా పడిపోయాడు చంద్రం.

"సార్! అయ్యగారు మిమ్మల్ని లోనికి రమ్మన్నారు" అన్న ప్యూన్ పిలుపుకి తేరు కున్నాడు.

స్ప్రింగ్‌డోరు వెనక్కి నెట్టి లోపలికడుగు పెట్టాడు చంద్రం. ఆ గదిలో అడుగుపెట్టిన అతని కాళ్లు సన్నగా వణికాయి. ఎదురు చూడని విధంగా మధుమూర్తి అతణ్ణి కౌగిలిలో ముంచెత్తాడు.

"ఎన్నాళ్లయిందిరానిమ్మ చూసి!" అన్నాడు చంద్రం ఆనందం పట్టలేక.

"ఎన్నాళ్లో ఏమిటిరా? ఎన్నియుగాలు అయిందని అడుగు"! అన్నాడు మధుమూర్తి నవ్వుతూ !

ఇద్దరు ఎదురెదురుగా కూర్చున్నారు. సంతోషంలో ఎవరికి ఏం మాట్లాడాలో తోచకుండ వుంది. ప్యూన్‌ని పిలిచి కాఫీలు తీసుకు రమ్మని చెప్పాడు మధుమూర్తి. ఆరేళ్లతర్వాత కలిసిన మిత్రుని కన్నార్పకుండ చూస్తున్నాడు చంద్రం. మధుమూర్తిలో అప్పటికి ఇప్పటికి ఎంతో మర్పుకనిపించింది.

స్నేహం — ధర్మం

ఒకప్పుడు ఎంతో అమాయకంగా వుండే అతను ఇప్పుడు ఎంతో గంభీరంగా వున్నాడు. వెలిసిన రంగు చొక్కాల్లో ఎప్పుడూ వికారంగా వుండే అతను టెర్లిన్ సూటులో ఇప్పుడు ఎంతో నిండుగా వున్నాడు. ఏదో పోగొట్టుకున్నవాడిలా దీనంగా వుండే అతని ముఖంలో సంతోషం కొట్టవచ్చినట్టు కనిపిస్తూంది. అతని ప్రతి కదలికలో ఏదో ఠీవి, హుందాతనం కనిపిస్తున్నాయి.

"ఏమిటిరా కొత్త పెళ్ళికూతురిని చూస్తున్నట్టు చూస్తున్నావు?" రెప్ప వాల్చకుండ తనని చూస్తున్న చంద్రాన్ని అడిగాడు.

"నువ్వు చాలా మారిపోయావురా! ఆరేళ్ళ క్రితం నేను చూసిన అమాయకుడేనా ఈ మధుమూర్తి అని ఆశ్చర్యపడేంతలా మారిపోయావు."

"నేనేమీ మారలేదు కానీ, అభిమానం నీ చేత అలా అనిపిస్తుంది."

"నిజంరా మధు! నువ్వెంతలా మారిపోయావంటే నీ ఎదురుగా కూర్చుని మాట్లాడటానికే నాకు దడ కలుగుతూంది. నా కళ్ళకి ఇప్పుడు నీవు స్నేహితుడిలా కాకుండ ఆఫీసరులా కనిపిస్తున్నావు."

"స్టుపిడ్! ఈ అదంతా గది నాలుగు గోడల మధ్య వున్న మహత్యం. అంతే! నా మాటకేం గాని, నువ్వు మాత్రం మునుపటి చంద్రంలా లేవు. హైస్కూలులో చదివే రోజుల్లో నువ్వు చేసే అల్లరి, ఆకతాయి పనులు ఇప్పుడు మచ్చుకికూడ నీలో కనిపించడంలేదు. ముఖ్యంగా నీ ముఖంలో తెచ్చిపెట్టుకున్న ఆ సీరియస్‌నెస్ నాకు బొత్తిగా నచ్చలేదు. ఇదంతా ప్రేమలీల కాదు గదా!"

"అలాంటిదేమీ కాదు గాని, కాలమే నాలో ఈ మార్పు తీసుకొచ్చింది. నేను ధనవంతుల ఇంట్లో పుట్టాను. అనుభవించడానికి అన్నీ వున్నాయి నాకు. అయినా ఏదో వెలితిగానే గడుస్తుంది జీవితం. నా కాళ్ళమీద నేను నిలబడలేని అసమర్థుడిగా మిగిలిపోయాను. నీ స్నేహితుడినని చెప్పుకునే అర్హత కూడ నాకు లేదేమోనని అనిపిస్తుందిరా మధూ!" చంద్రం కంఠం కొద్దిగా వణికింది.

"నీవు పొరబడుతున్నావురా చంద్రా! ఈ వుద్యోగంతప్ప లోకంలో నాకెలాంటి ఆధారం లేదు. ఈ నాడు వున్న స్థితికి నేనెలా రాగలిగానో నీకు బాగా తెలుసు. నేను పడిన కష్టాలన్నీ నీ కళ్ళతో చూశావు. డిగ్రీ పూర్తి చెయ్యడానికి నేను పడిన పాట్లు తలచుకుంటే మనసులో ఇప్పటికీ కంపరం వేస్తుంది. ఆ తర్వాత పైకి చదవాలనే కోరిక వున్నా బాధ్యతలు అడ్డు నిలిచాయి. వెంటనే వుద్యోగాన్వేషణ తప్పనిసరి అయింది. ఉద్యోగం సంపాయించడానికి నేను ఎన్ని బాధలు పడ్డానో నీకు తెలుసు. కాళ్ళు అరిగేటట్టు సంవత్సరం పాటు తిరిగాను. ఆఖరికి ఏదో ఒక వుద్యోగం దొరికింది అనుకుంటే అది ఎక్కడో, ఎన్నడూ చూడని దూరప్రదేశంలో! చీకటిలో వెలుగుని వెదికే నావంటి నిర్భాగ్యుడికి ఆ చిన్న అవకాశం కోటి దీపాల కాంతిగా కనిపించింది. గుడ్డికంటె మెల్లనయం అనుకుని అక్కడికి వెళ్ళక తప్పలేదు. నా సంపాదనతో అక్కడ నేను బ్రతకాలి. ఇటు నన్ను నమ్ముకున్న నావాళ్ళందరిని పోషించాలి. ఈ ఆరేళ్ళు నిజంగా ఒక విధమైన నరకయాతనే అనుభవించాను. అదృష్టదేవతకు అమాంతం జాలి కలగడంతో ఈ రోజు ఆఫీసరు నయ్యాను. ప్రస్తుతం వున్నది అనుకునేందుకు నాకీ ఉద్యోగం ఒక్కటే కనిపిస్తుంది.

ఇక నీ విషయం తీసుకుందాం. ఇంట్లో ఆఖరివాడిగా పుట్టడంచేత ఎంతో గారాబంగా పెరిగావు. దర్జాగా కాలేజికి వెళ్ళి చదువుకుంటున్నావు హాయిగా తిని తిరుగుతున్నావు. ఏ బాధ్యతా లేని జీవితంరా నీది. రేపు అనే దాని గురించి నీకు ఆలోచన అక్కరలేదు. బ్రతికినంతకాలను నీకు ఏ లోటూ వుండదు. బాధ్యత తెలిసేవరకు అయినవాళ్ళమీద ఆధారపడి బ్రతకడంలో తప్పులేదు. పిచ్చిపిచ్చిగా ఆలోచించక బుద్ధిగా ఆ డిగ్రీ పూర్తిచెయ్యి. అప్పుడు నీ కాళ్ళ మీద నీవు నిలబడవచ్చు. నీకు కావలసిన స్వాతంత్ర్యం తీసుకోవచ్చు" అన్నాడు వుపన్యాస ధోరణిలో.

"చాలించరా బాబూ! నీ వుపన్యాసం. చిన్నమాటకి చాటంత వుపన్యాసం ఇవ్వడం,

నీకీ అలవాటు పోలేదురా మధు! నీతో ఒక ముఖ్యమైన విషయం మాట్లాడాలి. ఆ సంగతి తర్వాత తీరికగా చెబుతాను. హైదరాబాదు విశేషాలు ఏమైనావుంటే చెప్పు''

''మనం ఇలా మాట్లాడుతూ కూర్చుంటే అయిదు కొట్టేస్తుంది ఈ మేనేజరుగాడు మొదటిరోజే పని ఎగగొడుతున్నాడని అనుకుంటారు. అన్నీ సాయంత్రం మాట్లాడుకుందాం. ఇప్పటికి ఈ కాఫీ తీసుకుందాం'' అన్నాడు మధుమూర్తి ప్యూన్ తెచ్చిన కాఫీ అతనికి అందిస్తూ.

* * *

చీకటి పడటంతో బీచిరోడ్డులో వున్న లైట్లన్నీ ఒక్కసారి వెలిగాయి. క్వాలిటీలో అందమైన ఆ కారాలు కదులుతున్నాయి. దూరాన యారాడకొండ చీకటిలో పడుకున్న దెయ్యంలా వుంది. జనసమ్మర్దంతో బీచి అంతా సందడిగా వుంది.

మిత్రులిద్దరు బీచిలో ఒక మూల కూర్చున్నారు. మధుమూర్తి హైదరాబాదు విశేషాలు గురించి చెబుతున్న వాడల్లా ఏదో స్ఫురణకు వచ్చినట్టు ఆగి, ''చంద్రా! ఉదయం ఆఫీసులో ఏదో ముఖ్యమైన విషయం చెప్పాలన్నావు. ఆ సంగతేమిటో ముందు చెప్పు'' అన్నాడు

''అబ్బే! ఏమీలేదురా! ఏదో తోచక అలా అన్నాను'' అన్నాడు చంద్రం చెప్పడానికి సంశయిస్తూ.

''చంద్రా! ఏదో దాస్తున్నావని నీ ముఖమే చెబుతూంది నా దగ్గర కొత్తగా మొహమాటమెందుకురా? ఆ విషయం ఏమిటో నువ్వు చెప్పితీరాలి. లేకుంటే నా మీద ఒట్టే!'' మధుమూర్తి కంఠంలో ఆతృత ధ్వనించింది.

''పెద్ద విశేషమేమీ కాదుగాని, మీ ఆఫీసులో నాకేదైనా వుద్యోగం ఇవ్వాలి'' పడుతూ లేస్తున్న కెరటాలు కేసి చూస్తూ అన్నాడు.

''ఒరేయ్!'' ఇదేం పాడు జోకురా?'' అన్నాడు నమ్మలేక.

''నిజమేరా మధూ! నువ్వు నమ్మలేవు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నేను ఏదోఒక వుద్యోగం చెయ్యడం అవసరం'' బాధపడుతూ చెప్పాడు చంద్రం.

''అదేమిటిరా! నువ్వు వుద్యోగం చెయ్యాల్సినంత ఖర్మేం పట్టిందిరా?'' ఆశ్చర్యం పట్టలేక అడిగాడు

'నీకు అర్థమయ్యేలా ఎలా చెప్పనురా మధు! ఈ జన్మకి నాకు చదువు వంటబడుతుందనే నమ్మకం పోయింది. డిగ్రీ పూర్తి చెయ్యాలంటే మరోజన్మ ఎత్తవలసి వుంటుంది. ఊరికే తిని వృధాగా తిరగడం నాకిష్టం లేదు. గోళ్లు గిల్లుకుంటూ ఎంతకాలమని ఇంట్లో కూర్చోను? అందరు నన్ను కొరగానివాడిగా చూస్తుంటే నాకెంతో బాధగా వుంది. అందుకే నా కాళ్ళమీద నేను నిలబడి బ్రతకాలనుకుంటున్నాను. ఈ గుండెల్లో బరువు ఆవిధంగానైనా కొంత తగ్గుతుంది. నువ్వు కాదంటే నా బాధ చెప్పుకోవడానికి ఎవరూ వుండరు.''


''అయినా నువ్వు మా ఆఫీసులో ఏం వుద్యోగం చేస్తావు? నీ క్వాలిఫికేషన్స్ గుమస్తా వుద్యోగానికి తప్ప మరోదానికి సరితూగవు.''

''ఫర్వాలేదురా! నేను అడ్జస్టు అయిపోగలను. మన మంచితనానికి మచ్చ తీసుకురాని ఏ వుద్యోగమైనా సరే! నాకున్న అర్హతలకి గుమాస్తా పోస్టుకూడ ఎక్కువే!''

''నువ్వు తొందర పడుతున్నావేమోరా చంద్రా! మరోసారి బాగా ఆలోచించు. మనిద్దరం ప్రాణానికి ప్రాణంగా మెలిగిన స్నేహితులం. నేను ఆఫీసుకి మేనేజరుని. నా క్రింద నీవు ఒక మామూలు గుమాస్తాగా పనిచెయ్యటం నాకిష్టంలేదు. అందుకు నా మనసు మతరాము ఒప్పుకోవడంలేదు. మన స్నేహానికి మధ్య ఇలాంటి అడ్డుగోడలు వుండకూడదు. నా మాట విని నీ అభిప్రాయం మార్చుకో! నా వలన జరిగేది ఇంకేదైనా వుంటే చెప్పు నిరభ్యంతరంగా చేస్తాను'' నచ్చచెప్పడానికి ప్రయత్నించాడు మధుమూర్తి.

''పోనీరా మధు! నా కోసం నువ్వేమీ చెయ్యవద్దు. నా తలరాత ఎలావుంటే అలా జరుగుతుంది'' అన్నాడు చంద్రం కొంత సీరియస్‌గా.

ఆ మాటకు మధుమూర్తి మనసు చివుక్కుమంది. కానీ, అదేమీ బయటకు కనబరచకుండ, ''చంద్రా! నీకు వుద్యోగం ఇవ్వడానికి నాకు ఇష్టం లేకకాదు. మన స్నేహాన్ని వున్నతంగా భావించి అలా అన్నాను. చెయ్యాలని అంత పట్టుదలగావుంటే నేను మాత్రం ఎలా కాదనగలను? అలాగే నీ ఇష్టప్రకారం కానియ్! మా ఆఫీసులో ప్రస్తుతానికి ఒక గుమస్తాపోస్టు ఖాళీగా వుంది. హెడ్‌ఆఫీసునుండి ఆర్డర్సు రాగానే పేపరులో



ప్రకటించే ఏర్పాటు చేస్తాను. అప్పుడు నువ్వు కూడ అప్లైచెయ్యి. ఒకటి మాత్రం గుర్తుంచుకో! అర్హతలను బట్టే మా ఆఫీసులో వుద్యోగం ఇవ్వాలి. నామీద పూర్తి విశ్వాసంతో సెలక్షను బాధ్యత కూడ నాకే అప్పగించారు. నా బాధ్యతా నిర్వహణలో ఎలాంటి లోపమున్నా పరిణామం మాత్రం చాల తీవ్రంగా వుంటుంది. మా ఫర్మ్ రూల్సు అలాంటివి. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను. ఆ తర్వాత నీ అదృష్టం'' అన్నాడు మధుమూర్తి.

''ఆ మాట చాలురా మధు! నేను తొందర పడివుంటే క్షమించు.''

''ఈ మాత్రానికి క్షమాపణ దేనికిరా? బాగా చీకటి పడింది. ఇంటికి పోదాం పద'' అంటూ పైకి లేచాడు మధుమూర్తి.

* * *

ఆ రోజు ఆదివారం.

వాడుక ప్రకారం మిత్రులిద్దరు పుష్పయాన్నే 'అప్సర'లో కలిశారు. బేరర్‌కి కాఫీలు ఆర్డరు ఇచ్చి తాపీగా సిగరెట్టు కాలుస్తున్నాడు చంద్రం. కిటికీ గుండా బయటికి దృష్టి సారించి మౌనంగా ఆలోచిస్తున్నాడు మధుమూర్తి.

అన్యమనస్కంగా కూర్చున్న మధుమూర్తిని చూసి, ''ఏమిటిరా! అంత సీరియస్‌గా ఆలోచిస్తున్నావు? ఈ రోజు మౌనవ్రతంగాని పట్టలేదుకదా!'' అన్నాడు చంద్రం నవ్వుతూ.

మధుమూర్తి దీర్ఘంగా ఒక నిట్టూర్పు విడిచి, ''అబ్బే! అదేంకాదుగాని, మొన్న

[38 వ పేజీ చూడండి]

సీరియల్....

ఏటిలోని కెరటాలు

ఎం.బి.ఆర్. రాధాకృష్ణ

(గత సంచిక తరువాయి)

''నువ్విచ్చినా, మానినా... వాడు సిద్ధంగా కూడా లేడు! నీకిష్టమయితే అమ్మాయి నిచ్చి పెళ్ళిచేస్తావను. లేదా ఊరుకో! అంతే గాని కులాన్ని కించపరచకు! ఈ రోజుల్లో కూడా ఎక్కువ, తక్కువలేమిటి?'' సుధాకర్ కోపంగా అన్నాడు! ''ఏ రోజులైతేనేం! పుట్టినకులం ఎక్కడికిపోతుంది!'' సుధాకర్ చిరాగ్గా చూసాడు ... ''పుట్టినకులమా? నువ్వు చూసుకొనే పుట్టావా, నీ కులంలో? మనిషి ప్రధానం అత్తమ్మా... కులంకాదు! మనిషిముందు... కులం తర్వాత! మనిషికి లేని విలువ, కులానికిలేదు!''

''అద్దమయినవాడిని చేరదీసే నీకూ, నీ పెళ్ళానికీ ఆ పట్టింపులు లేకపోవచ్చురా! కాని నాకుంది. అందుకే చెప్తున్నాను. ఇకమీదట వాడిని ఇంట్లో కూర్చోపెట్టావంటే ఊరుకోను! బజార్లో స్నేహితుడైతే, నట్టింట్లో కూర్చోపెడతావా!'' సావిత్రి గట్టిగా అరిచింది!

''వారి స్నేహితులు చాలామంది వచ్చి పోతుంటారు! ఎలా కాదనగలం!'' అరుణ నెమ్మదిగా అంది.

''ఎందుకు కాదనాలి! బయట అరుగు మీద కూర్చోబెట్టమను. శుచీ, ఆచారం లేని కొంపలో నేనుండలేను!''
సావిత్రి తెగేసి చెప్పేసింది.

''అత్తమ్మా...'' సుధాకర్ చిరాగ్గా కేక వేశాడు... ''అర్థం లేకుండా మాట్లాడకు నీ కిష్టంలేకపోతే ఇటు తొంగి చూడకు. కానీ, వాళ్ళను రావద్దంటే బాగుండదు''

''ఎందుకు బాగోదు. నేను వద్దంటున్నాను అంతే! నామాట వినకపోతే...నేను పోతాను!'' సావిత్రి గట్టిగా అరిచింది

''పోతే పో...''సుధాకర్ కోపంగాఅన్నాడు.

''అదేం మాటండీ! స్నేహితుల కోసం, చుట్టాల్ని పొమ్మంటామా? ఆవిడరాక రాక వచ్చారు...'' అరుణ ఏదో చెప్పబోయింది

''చాల్లేవే పిల్లా! ఇంకా ఎందుకీ కబుర్లు! మొగుడిని నా మీద ఉసికొలిపి, ఏమీ తెలియందానిలా నాటకాలాడుతున్నావ్! వచ్చిన క్షణం నుండీ చూస్తున్నాను. నా కెలా ఉద్వాసన చెప్పేద్దామా అని చూస్తున్నావ్! నా కేం గతి లేక వచ్చాననుకున్నావా నీ యింటికి? పోతానే, పోతాను! నీ వాళ్ళకే గాని నాకు నీ యింటిలో చోటు లేదని తెలీక వచ్చాను...'' సావిత్రి రంకెలు వేసింది.

జరిగిన కథ: రాజారావు జానకమ్మల సంతానం అరుణ. వారింటి ప్రక్కనున్న రామారావు, అతని భార్య సరస్వతి— ఈ ఇద్దరితో అరుణకి స్నేహం. రామారావు చిన్ననాటి స్నేహితుడు సుధాకర్. విశాఖపట్నం నుండి ఆఫీసు పనిమీద హైదరబాద్ వచ్చిన సుధాకర్ అరుణని చూసి ఆమెని రామారావు ప్రోత్సాహంతో వివాహం చేసుకోవాలనుకుంటాడు. సుధాకర్ తండ్రి శివరావు భార్య వద్దన్నా అరుణ సుధాకర్‌ల వివాహం జరిపిస్తాడు. అరుణ సుధాకర్‌లు విశాఖపట్నం వస్తారు. అరుణ చిన్ననాటి స్నేహితుడు శ్రీహరి అరుణ ఇంటికి విశాఖపట్నం వచ్చివెళతాడు. అరుణకు ఆడపిల్ల పుట్టింది. పాపకు జ్యోతి అని పేరుపెట్టాడు సుధాకర్. సుధాకర్ అరుణలతోపాటు విజయకూడా విశాఖపట్నం వచ్చింది. సుధాకర్ తన స్నేహితుడు కాంతారావు, అరుణకు పరిచయం చేశాడు. శ్రీహరి తను నోవంజాలీ అమ్మాయిని ప్రేమించి తన తల్లిదండ్రులకు తెలియకుండా వివాహం చేసుకున్నానని అరుణకు ఉత్తరం వ్రాశాడు కాంతారాం తరచూ సుధాకర్ ఇంటికి వస్తూవుంటాడు. సుధాకర్ మేనత్త సావిత్రి వస్తుంది,

అరుణ తెల్లబోయింది.

ఐదు నిముషాల్లో సావిత్రి ప్రయాణానికి సిద్ధమై పోయింది

''పోతున్నానురా! మళ్ళీ నీ గడప తొక్కితే ఒట్టు! నేరకపోయి వచ్చినందుకు మంచి పారం చెప్పావు!'' అంటూ, బుడిబుడి రాగాలు తీస్తూ, వెళ్ళిపోయింది సావిత్రి.

''మీరు తొందర పడ్డారేమో!'' అరుణ మెల్లగా అంది

సుధాకర్ మాట్లాడలేదు ప్రశాంతంగా ఉన్న వాతావరణం క్షణంలో చిలికిచిలికి గాలి వానగా మారింది!

''ఆవిడ మాట వింటే పోయేది!'' అరుణే గొంతు పెగల్చుకొని అంది!

సుధాకర్ విస్మయంగా చూశాడు... ''నువ్వు మనస్ఫూర్తిగానే అంటున్నావా, అరుణా?''

అరుణ తలదించుకుంది!

సుధాకర్ అరుణను దగ్గరకు తీసుకున్నాడు... ''అత్తమ్మ సంగతి నీకు తెలీదు అరుణా! ఆవిడ యింకా వుంటే, మనయిద్దరి మధ్య కూడా పొర్పులు పెడుతుంది! అంత్య నిష్ఠూరంకంటే అది నిష్ఠూరమే మేలు! అందుకే వెళ్ళిపోతానంటే వద్దన లేదు'' అన్నాడు

అరుణ మాట్లాడలేదు

''కోపమా?''

''కోపం కాదు కాని, మీ వాళ్ళు నన్ను అపార్థం చేసుకుంటారు''

''చేసుకోనీ అరుణా! కాని కలిసి బ్రతకవలసింది మనమే! ఆవిడగారు ఇంకా నాలుగు రోజులుంటే, మన మధ్యకూడా తప్పకుండా తగవులు పెట్టేస్తుంది. చెక్కుచెదరని ఈ అనురాగం దెబ్బతింటే, నేను సహించలేను!'' సుధాకర్ బాధగా అన్నాడు.

అరుణ చిన్నగా నవ్వింది... ''అనురాగం, ఏటిలోని కెరటాల్లాంటివి! అవి ఏటిలోనే ఉంటాయి! నిజమైన అనురాగం, మన మనసు విడిచి ఎక్కడికీపోదు.''

''నిజం...ఈ అనురాగం శాశ్వతం. సుధాకర్ పరవశంగా అన్నాడు!

12

''అదేమిటి? విజయ ఎక్కడికివెళ్తుంది?'' ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్!

అరుణ నవ్వింది... ''ఎక్కడికేమిటిసార్!

భాగ్యనగరంలోనట! అమ్మా నాన్నల చూడాలని ఉందట!''

"చూడాలని ఉంటే...పరీక్షల మాట ?''

"పరీక్షలకేముంది లెండి! వచ్చే ఏడాది కూర్చుంటుంది! అయినా ఆడదానికి చదువెందుకు ? చదివి ఏంచేయాలి ?''

"అరుణా ... '' సుధాకర్ విస్మయంగా అడిగాడు... "ఏమిటి నువ్వంటున్నది.?''

"ఉన్నమాటే! అంత కంగారు దేనికి ?''

"కంగారు కాదు. కారణం కావాలి !''

"చెప్పానుగా!''

"కాదు నిన్న అత్తమ్మ మాటలకు, పర్యవసానం ఇది!''

"పోనీ అలానే అనుకోండి ''

"అందుకని, ఇంతకాలం చదివిన చదువూ వృధాయేనా?''

"చదువు, డిగ్రీలకోసం కానప్పుడు, చదివిన ఏ చదువూ వృధాకాదు. పరీక్షలు, విజ్ఞానానికి కొలబద్దలూ కావు !''

"అంటే?'' సుధాకర్ తీవ్రంగా అడిగాడు.

"అనవసరంగా కోపం తెచ్చుకోకండి ! ఇందులో విచిత్రమేముంది! విజయ ఎక్కడికీ వెళ్లక మన యింట్లో ఎందు కుంటుంది?''

"ఇంతకాలం ఎందుకు ఉన్నట్లు ?''

"బుద్ధి గడ్డితిని ! సరేనా !'' తాపీగా చెప్పింది అరుణ!

"నో...నో...వీల్లేదు'' ... మొండిగా అన్నాడు!

"వీలుంది! విజయ వెళ్లిపోవడం ఖాయం!''

" అదే వీల్లేదంటున్నాను! '' సుధాకర్ కస్సుమంటాడు.

అరుణ నవ్వింది... "విజయ వెళ్లిపోతానంటుంది. చేతనయితే ఆపండి !''

"అవును బావా! నేనే వెళ్లిపోదామనుకున్నాను!''

సుదాకర్ తెల్లబోయి చూశాడు... "నిన్న మా అత్తమ్మమాటలకేనా ?''

"ఆవిడ అలానే అంటుంది ! అంత మాత్రానికే...''

"ఆవిడ అందనికాదు ! ఇంతకాలం నేను తెలుసుకోనందుకే బాధ!'' విజయ నెమ్మదిగా అంది !

"మీరు మాట్లాడకండి! అన్నీ ఆలోచించే విజయ ఈ నిర్ణయానికి వచ్చింది!'' అరుణ అంది !

"విజయ కాదు, నిర్ణయానికి వచ్చింది నువ్వు !''

"పోనీ... నేనే! మీ యిష్టంవచ్చినట్లు నింపాదిగా నన్ను తిట్టండి ! ట్రైన్ టైమ్ అయిపోతుంది. ముందు దీన్ని సాగనంపి వద్దాం!'' జ్యోతిని ఎత్తుకొని, అరుణ ముందుకు నడిచింది. చేసేదిలేక, సుధాకర్ అనుసరించాడు.

13

జ్యోతి నెమ్మదిగా నడవడం నేర్చుకుంటూంది. అందుబాటులో ఉన్న ఏవస్తువైనా విసరికొట్టేయడం, పుస్తకాలు దొరికితే చించి ఆటలాడుకోవడం మొదలుపెట్టింది.

జ్యోతి అల్లరి ఎక్కువవుతున్నకొద్దీ అరుణకు పనెక్కువైంది. 'పోనీ... ఆయాను పెట్టుకుందాం... నీకు శ్రమ తగ్గుతుంది!'' అన్నాడు సుధాకర్, ఒకసారి.

"ఆయాల చేతుల్లో పెరగవలసిన కర్మ నా కూతురికిలేదు. పిల్లల్ని పెంచడం చాతకాకపోతే; కనడం మానుకోవాలి ! అంతేగాని, వారి పోషణకోసం డబ్బిచ్చి మనుషుల్ని పెడితే— పెద్దవాళ్ళయాక మనకోసంకూడా డబ్బిచ్చే మనుషుల్ని ఏర్పాటుచేస్తారు, చచ్చిన కొరివి పెట్టడానికి !''

"ఈ రోజుల్లో అందరూ పెట్టుకుంటున్నారు. అందులో తప్పేముంది ?''

"తప్పొప్పుల విషయం వదిలేయండి ! అందరూ ఏదో చేస్తున్నారని మనంకూడా గుడ్డిగా అనుసరించవలసిందేనా? ఆయాల చేతుల్లో పిల్లల్నిపెట్టి, వంటకు మనిషిని పెట్టి, చేయటానికి నౌకర్లనుపెట్టి – ఇంకేముంది చేసుకోడానికి !''

సుధాకర్ నవ్వేశాడు... "ఏమి లేకపోవటమేం ? లేడీస్ క్లబ్బులున్నాయి... మహిళా సమాజాలున్నాయి. చేయదలచుకుంటే ప్రజాసేవ పుష్కలంగా చేయొచ్చు!''

"ఇంటిని బాగుచేసుకోలేని వ్యక్తి, ఇంకేదో గొప్పపనిచేసి ఉద్ధరిస్తుందను కోవటంలో తెలివి తక్కువతనం లేదూ?'' అరుణతీవ్రంగా అడిగింది !

"ఉంది...ఉంది! ఈరోజుల్లో ప్రబలంగా కనిపించేది అదే!'' అప్పుడే వచ్చిన శాంతారాం అందుకున్నాడు.

"వచ్చారా మహాశయా ! ఇంకా ఆలస్యం దేనికి? ఇద్దరూ కలిసి నా మీద వార్ డిక్లేర్ చేయండి !'' సుధాకర్ నవ్వుతూ అన్నాడు.

"ఉడుక్కోవడంలో నీది అందెవేసిన చెయ్యి బ్రదర్ ! నీ మాట మేం కాదంటే, సరి అయిన కారణం చూపించి మమ్మల్ని ఒప్పించాలి. వాదనలో పటుత్వం లేనపుడు, ఎదుటివారిని ఏ విధంగానైనా అంగీకరించ కూడదనే



మొండి తనమే–ఉడుక్కోవటం!" శాంతారాం నవ్వాడు.

"సంభాషితం చదవ లేదా ?"

"చదివినా, నీ అంత చదవ లేదులే! నువ్వేం చెప్పదలుచుకున్నావో చెప్పెయ్! ఈ ఉపోద్ఘాతమంతా దేనికి ?"

"మూర్ఖుని మనసు రంజింపలేము అన్నారు..." భావగర్భితంగా అన్నాడు సుధాకర్.

"కరెక్ట్! నీ విషయం ఇంత నిర్భయంగా నువ్వే చెప్పుకున్నందుకు నీకు నా అభినందనలు!" శాంతారాం మెచ్చుకున్నాడు.

సుధాకర్ నవ్వేశాడు..."నీతో వాదించటం చాలా కష్టం!"

"వాదన, వాదించటం కోసమే అన్నారు. ఎవరెంత గట్టిగా వాదించగలరో తేల్చుకోవటానికి, ఇదేం కోర్టు కాదు. నిజాన్ని అంగీకరించగలిగితే, వాదనలతో ప్రసక్తే లేదు!" అన్నాడు శాంతారాం.

"ప్రతి విషయాన్ని నీలా విమర్శనా దృష్టితో చూడలేను. బహుశ అరుణ నీతో సరి సమానంగా ఆలోచించగలదేమో! అందుకే మీ ఇద్దరి భావాలు ఒకటిగానే ఉంటాయి!"

శాంతారాం నవ్వేసి ఊరుకున్నాడు.

"విశేషాలేమైనా ఉంటే చెప్పు!" అడిగాడు సుధాకర్.

"పెద్దగా చెప్పుకోదగ్గ విశేషాలేం లేవు. రేపు 'కిన్నెర' ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో 'మరో మొహెంజొదారో' నాటకం ఉంది వస్తారేమో కనుక్కుందామని..."

"వస్తాను. వచ్చినవాడివి టికెట్లు బుక్ చేసుకొని రాలేక పోయావ్ ?"

"టికెట్లు రిజర్వేషన్ ఎప్పుడో అయింది. నీతో చెప్పడమే మిగిలింది."

"చెప్పావుగా! తప్పకుండా వస్తాం!" సుధాకర్ హామీ ఇచ్చేశాడు.

14

"ఎలాఉంది నాటకం?" ఇంటికొస్తూనే అడిగాడు సుధాకర్.

"మీకెలా ఉంది!"

"నాకు బాగానేఉంది. ముఖ్యంగా నాటకీయతలో కొత్తదనం ఉంది. పాడినపాటే పాడినట్లు కాకుండా ... కొత్త పోకడలు ప్రవేశపెట్టి, రచయిత తెలుగు నాటక ప్రపంచంలో విమూర్ఛత సృష్టించాడు!"

ఏటిలోని కెరటాలు


"అది సరే... అసలు కథ ఎలా ఉందంటారు ?" అడిగింది అరుణ.

"అందులో చెప్పుకోదగ్గ కథేముంది ? జరుగుతున్న విషయాలనే అభినయంలో చూపించారు! 'ఇదిమన పరిస్థితి!' అంటూ వేలెత్తి చూపించారు. అది చాలదూ ?"

"చాలదనే అనుకుంటాను!"

"ఎందుకో ?"

"ఎందుకంటే — సమాజంలో జరుగుతున్న అవకతవకలు వేలెత్తి చూపించినంతలో సాధించేదేముంది ? రాజకీయ నాయకుల అధికార దుర్వినియోగం, అవకాశవాదుల అక్రమాలు, పేదవారి ఇక్కట్లు... ఇవేవీ



ఈ ప్రపంచంలో కొత్తకాదు ఎవరికీ తెలియనివికాదు. ఉన్న పరిస్థితిని యధాతధంగా చూపించటంలో కృతకృత్యులయ్యేరేగాని... ఆ పరిస్థితిని ఎదిర్చినిలిచే మార్గాలు చెప్పలేదు! ఇదేకాదు. రాచకొండవారి 'నిజం' నాటకం చూసిన తరువాతకూడా నాకు ఇదే భావన కలిగింది. అక్రమాలు సాగుతున్నాయి. అవి ప్రజల దృష్టిలో ఉంచవలసిందే! కాదనను. కానీ పరిష్కారాన్ని చూపించని సమస్య ప్రజల ముందుంచి పెద్దగా సాధించగలిగేది లేదు!"

"సమస్యను స్పష్టంగా ఎదుట నిలపెడితే... బహుశ, ఏంచేయాలో ప్రజలే నిర్ణయించుకుంటారేమో!"

అరుణ అంగీకరించలేదు... "ప్రజలంటే మరీ అంత తెలివి మీరిపోయిన వాళ్ళను కోకండి! చీకటిలో దీపాన్ని చూపిస్తే దీపాన్ని మెచ్చుకుంటారేగాని, ఆ వెలుగులో సరియైన మార్గం చూసుకోరు. గుడ్డివాని ముందు మంచి ముత్యంలా, ఈనాటి సమాజపరమైన రచనలు చేసిన రచయితలందరూ, సనాతన సాంప్రదాయాల పరిరక్షకులుగా చలామణీ అయ్యే ఉద్దండ పిండాలచేత విమర్శింపబడుతున్నారేగాని, గుర్తింపబడటంలేదు." అరుణ ఆవేశంగా అంది.

"అంటే,మంచేదో ..చెడేదో నిర్ణయించుకోలేని పరిస్థితిలో ప్రజలున్నారనేగా నీ అభిప్రాయం!" సుధాకర్ సూటిగా అడిగాడు.

అరుణ క్షణం మాట్లాడలేదు. తరువాత దీర్ఘంగా నిశ్వసించి, అంది..."మంచీ,చెడూ" అనేవి వేరు వేరని నేను అనుకోను. ఒక దానిలో ఇంకొకటి నిబిడీకృతమై ఉంది. 'గరీబీ హటావో' అనే ఒక నినాదాన్ని నమ్ముకొని, ఆశలు పెంచుకున్న ప్రజలు...అంతకు ముందు కూడా ఆ వ్యక్తులే తమను పరిపాలించారనే పచ్చి నిజాన్ని మర్చిపోయారు. పదవికోసం, అధికారం కోసం ఆడే నాటకమంతా 'పాలిటిక్స్'గా చలామణీ అయ్యే ఈ దేశంలో 'ఎవడైతేనేం, మా బ్రతుకులింతేగా—'అనుకునే ఈ దేశ ప్రజల మనస్తత్వంలో మార్పు రానంతకాలం, ఎవరిని నిందించి ప్రయోజనంలేదు.

"పదవుల కోసం రాజకీయవేత్తలు, ఎకాడమీ బహుమతుల కోసం కవులు, అధిక లాభాల కోసం వర్తకులు, దేశ సౌభాగ్యాన్ని కల్తీచేసే కంట్రాక్టర్లు—వీళ్లే ఈనాడు మార్గదర్శకులు మనకు. ఎన్నిసార్లు మోసపోయినా మళ్లీ, మళ్లీ మోసపోగల ఈ మనుషులను చూస్తుంటే 'పుణ్యభూమివి' కళ్లు తెరవమని బ్రతిమాలే బదులు, కళ్లు మూసుకోమనడమే సమంజసమేమో.

"ప్రజలకు అంతా తెలుసు. మోసం జరిగేది ఎక్కడో తెలుసు. తెలిసినా — తిరిగి ఆ మోసగాళ్లకే పట్టం కడతారు. 'ఏదెలాపోతే నాకేంలే!' అనుకునే మనస్తత్వం అందరిలో బాగా జీర్ణించుకు పోయింది. ప్రస్తుతానికి ఈ దేశం యింతే!"

అరుణ మాటల్ని, సుధాకర్ విస్మయంగా విన్నాడు.

"నీలో ఆవేశం పాలు కొంచెం ఎక్కువ అరుణా!" అన్నాడు నవ్వుతూ.

"ఆవేశంకాదు...ఆవేదన అనండి. ఏమీ చేయలేని అశక్తత వలన వచ్చిన ఆవేదన ...

"ఎస్ ఆర్ ఎమ్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ షర్టింగుల కోసం మీరు టోకియో వెళ్ళక్కర్లేదు."

ఎస్ ఆర్ ఎమ్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ బట్టలు ఇప్పుడు భారతదేశంలో దొరుకుతున్నాయి



ఎస్ ఆర్ ఎమ్ ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ షర్టింగులు స్ట్రయిప్స్, చెక్స్, ప్లెయిన్స్ రేఖాబద్ధమైనవి, మరియు సంప్రదాయమైనవి. పేటర్న్ లేని నేతల్లో, లేదా జాకార్డులు మరియు లెనోలు, స్వయం సిద్ధమైన షేడ్లలో మరియు అనువైన రంగుల కలయికలో. 100% పోలియస్టర్, 50-50 పోలియస్టర్-నూలు కలయక గలవీ మరియూ శుద్ధమైన నూలు నుంచీ తయారు చేయ బడినవి. ప్రపంచ శ్రేణికి చెందినవి.

స్థానికంగా మీ ఎస్ ఆర్ ఎమ్ విక్రేత వద్ద తీసుకోండి.

శ్రీ రామ్ మిల్స్ లిమిటెడ్, గన్‌పత్‌రావ్ కదమ్ మార్గ్, వర్లీ, బొంబాయి-400 013.

Creative Unit-A 1148

చేతకాని తనానికి నిదర్శనంగా ఆవేశం! ఎంత చెడ్డా ... నాది ఈ దేహమే!" అరుణ నవ్వేసింది.

15

ఇంటిలో అడుగు పెడుతూనే, అరుణ నిర్ఘాంతపోయింది. ఎదురుగా సోఫాలో కూర్చుని దుర్గమ్మ మింగేసేలా చూస్తున్నాది.

"మీరా! ఎప్పు..ఎప్పుడు వచ్చారు..." తడబడుతూ పలకరించింది

"ఎనిమిది గంటల ఎక్స్‌ప్రెస్‌లో వచ్చాను." దుర్గమ్మ ముభావంగా చెప్పింది.

"అంతా బాగున్నారా ?"

"ఊఁ..."

ఇంతలో సుధాకర్ లోపలినుండి వచ్చాడు.

"అమ్మయ్య! వచ్చేశావా? ఎలా ఉంది ఎగ్జిబిషన్?" [illegible]

ఏటిలోని కెరటాలు

"బాగానే ఉంది..." ఎగ్జిబిషన్‌లో కొన్న వస్తువులు టేబుల్‌మీద పెడుతూ అంది, అరుణ.

"శాంతారాం రాలేదా ?"

"అటునుండి అటే వెళ్ళిపోయారు"

"శాంతారాం అంటే ..." దుర్గమ్మ అనుమానంగా అడిగింది

సుధాకర్ చెప్పబోయేలోగా దుర్గమ్మే అడిగింది... "సావిత్రి చెప్పిన కుర్రాడేనా?"

"అవును!"

"అయితే ఇంకా రాకపోకలు సాగుతున్నాయన్నమాట!" అరుణవైపు అదోలా చూస్తూ అంది దుర్గమ్మ!

సుధాకర్ నవ్వేశాడు ... "ఇంకా ఆ పట్టింపు లేమిటమ్మా !"

"ఇప్పుడలానే ఉంటుంది రేపు చేతులు కాలాక తెలుస్తుంది!" దుర్గమ్మ కటువుగా అంది

అరుణ గుండెలు ఝల్లుమన్నాయి

సుధాకర్ వైపు చూసింది. అతను, దుర్గమ్మ మాటలు పట్టించుకోకుండా, అరుణ తెచ్చిన వస్తువులు చూడ్డంలో మునిగి పోయాడు!


"ఏదీ అమ్మాయిని యిలా ఇవ్వు!" అంటూ అరుణ చేతిలో ఉన్న జ్యోతిని లాక్కుంది దుర్గమ్మ.

కొత్త మనిషిని చూడగానే జ్యోతి ఏడుపు మొదలు పెట్టింది!

"రాకపోకలు బొత్తిగా లేకపోయె! పిల్లకు నాన్నమ్మను. . నేనే కొత్త అయిపోయాను!" అంది దుర్గమ్మ నిష్ఠూరంగా.

"నిన్నెవరు రావద్దన్నారు ?" సుధాకర్ నవ్వుతూ అన్నాడు.

"వచ్చిన వాళ్ళకు జరిగిన మర్యాద



చాలా లే!" అంది దుర్గమ్మ ఏదోలా.

సుధాకర్ మాట్లాడలేదు

దుర్గమ్మ వచ్చిన నాటినుండి కోడల్ని ఒక కంట కనిపెట్టసాగింది. అత్తగారి ధోరణి కనిపెట్టిన అరుణ, వీలయినంతవరకూ ఆవిడ అభిమతం ప్రకారమే నడుచుకొన సాగింది.

ఆవిడ ఏదైనా రచ్చ చేస్తుందేమోనని, శాంతారాం వచ్చినా, పలకరించటం మినహా, ఎక్కువగా మాట్లాడ్డం కూడా తగ్గించుకుంది!

"శాంతారాంతో ఈ మధ్య సరిగ్గా మాట్లాడ్డంలేదు న్వ్వు ఏమనుకుంటాడు?" అడిగాడు సుధాకర్ ఒకరోజు!

"మాట్లాడ్డానికి ఏముంటాయి." అరుణ ముక్తసరిగా అంది ...

"ఇంతకాలం సంగతి వేరు!"

"ఈనాటి ప్రత్యేకత ఏమిటో!"

"ప్రతి విషయానికి కారణాలుంటాయను కోకండి! ఎలా అనిపిస్తే అలా చేస్తుంటాం!"

"ఏమో అరుణ! ఈ మధ్య నీలో చాలా మార్పు వచ్చింది వెనుకటి ఉత్సాహమేలేదు!" చిరాగ్గా అన్నాడు సుధాకర్.

"ఎప్పుడూ వకేలా ఉండగలమా? వయసు మీద పడుతూందిగా!".అరుణ నవ్వింది.

"అబ్బో ... అప్పుడేనా?" సుధాకర్ కూడా నవ్వాడు.

"ఏం? యింకా చిన్నవాళ్లమే అనుకున్నారా? వెనుకటి రోజుల్లో పనీ పాటు లేక కబుర్లతో కాలక్షేపం అయేది. ఇప్పుడు తీరుబడి ఎక్కడుంది?

"ఏదో కారణం చెప్పి నన్ను మభ్యపెడుతున్నావ్! సరే. ఏ నాటికయినా తెలుసుకోకుండా పోను!" సుధాకర్ వెళ్లిపోయాడు.

అతను వెళ్ళినవైపే చూస్తూ చిన్నగా నిట్టూర్చింది.

16

"ఒరే అబ్బాయ్! నేనొకమాట చెప్తాను. వింటావా!" ఒకరోజు దుర్గమ్మ, కోడలు లేకుండా చూసి, సుధాకర్‌ను అడిగింది.

"ఏమిటమ్మా అది!"

"అదే... అరుణ విషయం నాకేం నచ్చలేదు!"

"ఏం చేసింది?" ఆశ్చర్యంగా అడిగాడు సుధాకర్!

"ఇప్పటికేం చేయ్యలేపోయినా, ముందు ముందు ఎలా ... దో!"

"ఏమిటమ్మా, ... ది!"

"మన జాగత్ర ... బాబూ! నీకు తో ... అందరూ ... ఎంటివాళ్ళే ... దూరంగా ఉంచు ఎందుకైనా ...!"

"అమ్మా!" సుధాకర్ ... వచ్చాడు

"ఇప్పుడంటా అలాగే ఉంటుంది ... దాన్ని .. ఎందుకు చెప్పున్నానో విను!"

"అమ్మా..." సుధాకర్ గట్టిగా అరిచాడు .. "తప్పమ్మా! అటువంటి ... వనే మంచిదికాదమ్మా!"

దుర్గమ్మ కొడుకు వైపు ... చూసింది ... "ఎవరైనా ... కోరుకుంటార్రా! కాని, గాలిలో ... పెట్టి, దేముడా నీదే భారం ... చాలదు!" ... చెప్పింది

సుధాకర్‌కు తల్లిపైన చాలా ... వచ్చింది. అయినా ... అన్నాడు "అరుణమీద ... నమ్మకం ముందమ్మా! ఒకవేళ అరుణే, ... విధంగా ప్రవర్తిస్తే ... అదుపులో ... పెట్టుకోవడమనే ప్రసక్తే ... మనిషిలో మంచి ... లేని లోపాలు కాదు!" సుధాకర్ ... అన్నాడు.

"సరే. నీ యిష్టం ... పెద్దదాన్ని చెప్పాను!" దుర్గమ్మ ... వెళ్ళిపోయింది

సుధాకర్ తల్లి వెళ్ళినవైపే చూస్తూ, అచేతనంగా నిలబడిపోయాడు.

దుర్గమ్మ చెప్పిన మాటలు ... చెవుల్లో రొదచేస్తున్నాయి

"పెద్దదయి ఉండీ కూడా, అమ్మ ... తెలివితక్కువగా మాట్లాడింది!" అనుకొని, భారంగా నిట్టూర్చాడు

ఆ విషయానికి అంతకంటే ప్రాధాన్యత ఇవ్వడం ఇష్టంలేనట్లు, గబగబ బట్టలు వేసుకొని బయటకు వెళ్ళిపోయాడు.

సుధాకర్ తిరిగి వచ్చేసరికి, ముందు గదిలో అరుణ, శాంతారాం కూర్చుని మాట్లాడుతున్నారు

జ్యోతి శాంతారాం వడిలో కూర్చుని ... చొక్కా గుండీలను ... ఉంది.



... అన్నట్లున్నాడు ...

... సాగింది.

... చూసి చిన్నగా ... దుర్గమ్మ ... లేదు.

... అది మామూలు దృశ్యమే ... తెలిసుండానే సుధాకర్‌కు ...

... కోపానికి సిగ్గుపడ్డాడు.

'ఏమిటి ... ' అనుకున్నాడు.

... అడుగు పెట్టాడు.

"... మాటల్లోనే వచ్చేశాడు. ... మీ ఆవిడ నీ గురించే చెప్తోంది. ... వచ్చావు!" శాంతారాం నవ్వుతూ ...

సుధాకర్ ... కూర్చున్నాడు.

"... ఉన్నారేం!" అరుణ కంగారుగా అడిగింది!

"కొంచెం ... గా ఉంది!"

"ఉండండి, కాఫీ తెస్తాను..." అంటూ లోపలికి వెళ్ళిపోయింది అరుణ.

"..."

"... తెలిసిన వాళ్లున్నారట! ... ఆవిడే ... " అరుణ లోపలికి వెళ్ళి ...

... శాంతారాం దగ్గర నుండి తీసుకుని "... మామయ్య!" ... ఆ పిల్లను, చిన్నగా ...

... శాంతారాం ...

[ఇంకా ఉంది]

డాక్టర్ సలహాలు!

డా॥ కె. వెంకటేశ్వరరావు

ఎం. గిరి–భువనేశ్వర్

తరచూ, సిగిరెట్లు, కిళ్ళీలు వాడటం వల్ల దంతములు గారపట్టినవి.

★ వీటిని పోగొట్టడానికి దంతవైద్యులు 'క్లీనింగ్' చేస్తారు. అయితే తిరిగి యథాప్రకారం మీ అలవాట్లు కొనసాగిస్తే మళ్ళీ ఏర్పడతాయి.

పి. సత్యవాణి–అమలాపురం

మా పాప వయస్సు ½ సం॥లు ఏడాది వచ్చే ముందు టీకాలు వేయించాము బాగా జ్వరం వచ్చింది ఒక నెల తర్వాత నుంచి కూర్చోబెడితే పడిపోవటం కాళ్ళు చేతులు బిగుసుకు పోవటం జరుగుతూవుండేది

★ టీకాల వేయించటంవల్ల వచ్చే– చాలా అరుదైన అపాయాలలో ఇది ఒకటి, ఈ టీకాలలోని 'స్మాల్ పాక్స్' వైరస్ మెదడులో వాపు కలిగించినప్పుడు ఇలా జరుగుతుంది.

మీ పాపకు క్రమేణా కొద్ది కొద్దిగా మార్పులు వస్తాయి వెంటనే పూర్తిగా తీసివేసినట్లు– మార్పుల రావు మీకు వోర్పు, ఓపిక అవసరం అనవసరంగా బాధ పడి ప్రయోజనం లేదు.

పి. భాస్కరావారి–విజయనగరం

మా ఆరు సం. ల అబ్బాయికి చిన్నప్పటినుంచి కడుపు ఎత్తుగా వుంటది. కడుపు ఎత్తు తగ్గడానికి ఏంచేయాలి ?

★ బాబుకి– మలపరీక్ష, లివర్ ఫంక్షన్ టెస్టులు చేయించండి. ఈ ఫలితాలను చిన్న పిల్లల వైద్య నిపుణులకు చూపిస్తే తగిన సలహా చెబుతారు

కడుపులో క్రిములు చేరటం వల్ల ఇలా కడుపు పెద్దదిగా రావచ్చును. లివర్ పెద్దదయినప్పుడు కూడా ఇలా జరుగుతుంది.

పి. జయ హైదరాబాదు

నా వయస్సు 15 సం. లు కనుగుడ్లు పొడుచుకు వచ్చినట్లుగా వుంటాయి. పుట్టినప్పటినుంచి అలాగే వున్నాయి, 'షార్టుసైట్' వుంటే ఇలాగే వుంటుందని అంటున్నారు.

★ మీ కళ్ళు నేత్ర వైద్యుల వద్ద పరీక్ష చేయించుకోవటం అవసరం. హ్రస్వదృష్టి వున్న వారికి, ఇలా కళ్ళు పొడుచుకు రావటం సహజం. దీనిని "ప్రాప్టోసిస్" అంటారు. దీనికి ప్రత్యేకించి వైద్యము చేయించనవసరం లేదు! దృష్టిలోపం వుంటే విధిగా కళ్ళజోడు వాడాలి.

పద్దెల కృష్ణ–ఒంగోలు

నేను ఫొటో స్టూడియోలో డార్క్ రూములో పని చేస్తున్నాను. ఇందులో చేరక మునుపు బాగా లావుగా వుండేవాడిని– రానురాను సన్నబడుతున్నాను.

★ రసాయనములతోను, ఇతర మందులతోను పనిచేసేవారు, ఎక్కువ పని చేయటం వల్ల, మందుల ప్రభావం వల్ల కొన్ని రోగాలకు గురి అవుతారు.

ఇలాంటి వారికి తరచు ఎక్స్‌రే చెస్టు, సం. కు ఒక నెల విశ్రాంతి తప్పనిసరిగా చాలా అవసరం.

కె. జానకి–నెల్లూరు

మా బాబు వయసు– 1½ నెల. పుట్టిన 15 వ రోజునుంచి గొంతులోనుంచి మూలుగు లాంటి శబ్దం వస్తున్నది.

★ పుట్టినప్పుడు గాలి పోయే మార్గంలో కొన్ని అవరోధములు ఏర్పడటం వల్ల ఇలా జరుగుతుంది ... ఇది తగ్గిపోతుంది. దీనిని "స్ట్రైడర్" అంటారు

'అక్రోమైసిన్' డ్రాప్స్ పూటకి రెండు డ్రాప్స్ చొప్పున 3 పూటలు ఒక వారం రోజులు ఇవ్వండి.

వై. ఎస్. కుమారి–మునగాల

నా వయస్సు 32 సం. లు 4 గురు పిల్లలు ఈ మధ్య తరచూ డిశ్చార్జి కనబడుతున్నది. గర్భసంచిలో గడ్డ వున్నదన్నారు

★ వారు చెప్పిన ప్రకారం మందులు వాడండి ఈ గడ్డలు పెద్దవిగా వుంటే గర్భాశయమును తీసివేయుటం మంచిది— ఎలాగూ నలుగురు పిల్లలు వున్నారు గనుక. అశ్రద్ధ చేసి వదిలి వేస్తే ఈ గడ్డలు 'కాన్సర్'కు దారి తీసే అవకాశం వున్నది.

వి. బి. వి. ఆనంద్–హైదరాబాద్.

మా బాబుకి 2 సం ల. వయస్సు చిన్నప్పటినుంచి ఫిట్సు వస్తున్నాయి. కొంచెం నీరసంతో జ్వరం ఎక్కువయితే ఫిట్సు వస్తున్నాయి గత నెలలో మాకు పాప పుట్టింది ఆ పాపకు కూడ అప్పుడే ఫిట్సు ప్రారంభమయినవి

★ రెండో సంతానమునకు కూడా ఫిట్సు వస్తుంటే ఏదో కారణం కోసం ఆలోచించాల్సివస్తుంది (ఫిట్సని నిర్ధారణ అయితే !) మామూలుగా జ్వరం ఎక్కువయినప్పుడు చిన్న పిల్లలకి ఫిట్సు రావడాన్ని "ఫిబ్రైల్ ఫిట్స్" అంటారు.

ఇలా కానప్పుడు తల్లి గర్భవతిగా వున్నప్పుడు శిశువు మెదడులో ఏర్పడగల కొన్ని మార్పుల వల్ల ఇలా రావచ్చును. అయితే అటువంటి వారికి సాధారణ గా బుద్ధిమాంద్యము మొదలగునవి వుంటాయి. మీ పిల్లలను 'న్యూరోఫిజీషియన్' కు చూపించండి ●

హేండ్సమ్ గైస్

పెద్ద కథ

(గత సంచిక తరువాయి)

రెండు మూడు రోజులు వకుళ, ఆ ప్రశ్నకు సరైన జవాబు ఆదేనా కాదా అని తీవ్రంగా ఆలోచించింది. ఎంత ఆలోచించినా క్రొత్త జవాబు దొరకలేదు దానికితోడు ఆరోజు —

వకుళ కాలేజీనుండి యింటికి వచ్చేసరికి, సుభద్రమ్మ యింట్లో లేదు ఎప్పుడూ, ఎటూ వెళ్ళని తల్లి ఎక్కడికి వెళ్ళిందో తెలీక మొహం కడుక్కుని కాఫీ చేసుకొని తాగేసింది. సత్యం ఉత్తరం రాసా డన్న విషయం విన్నతరువాత, సత్యం గదిలో వున్నా డంటే వరండాలో తచ్చాడే వకుళ, వరండాలోకి వెళ్ళడమే మానుకుంది. రోజుకు ఒక్కసారైనా కల్పించుకొని మాట్లాడాలని ప్రయత్నించే వకుళ ఇప్పుడు పూర్తిగా ఆ ప్రయత్నం మానుకుంది. కాని గంట గడిచినా తల్లి రాకపోవటంతో, తాను కాలేజీ నుండి వచ్చేసరికే సత్యం గదిలో వుండడం గుర్తుకు వచ్చి, తల్లి విషయం అడగడానికి లేచివెళ్ళింది వకుళ.

"అమ్మ ఎటు వెళ్ళిందో మీకు తెలుసాండి?" అంది

"లేదండి. తెలీదు." అన్నాడు సత్యం. గుమ్మంలో నిలబడ్డ వకుళ ప్రశ్నకు.

"మీరు వచ్చేసరికి అమ్మ ఇంట్లో లేదాండీ?"

"వున్నారండి"

"ఎక్కడికి వెళ్తుందో చెప్పలేదూ ?"

"చెప్పారండి !" అన్నాడు. సత్యం జవాబు వింటుంటే వకుళకు నవ్వు వచ్చింది బళ్ళో మాస్టారు ప్రశ్నలకు జవాబుచెప్పే కుర్రాడి ధోరణిలో అతను చెప్పే సమాధానాలకు నవ్వాలనుకుంది. కాని ఆ క్షణంలోనే అతడి చివరి జవాబు గుర్తుకువచ్చి ఏదో అనబోయింది

"నేను మర్చిపోయాను. క్షమించాలండి. ప్రక్కింటివారితో ఎక్కడికో వెడుతున్నానని చెప్పారండి మీరు రాగానే చెప్పమన్నారు" అన్నాడు ముక్తసరిగా

అతని మాటలకు వకుళకు కోపం వచ్చింది తాను వచ్చి గంట కావొస్తుంది అయినా చెప్పలేదు తాను వచ్చి అడిగేవరకు చెప్పకూడదనుకున్నాడా లేక తన రాకను గమనించలేదా ? ఆ ప్రశ్ననే అడిగింది వకుళ

"మీరు రావటం బహూశా గమనించేవుంటా నండి." అన్నాడు నెమ్మదిగా సత్యం

"అయితే పిలిచి చెప్పలేదేం ?"

"క్షమించండి ! ఆ విషయం మరిచే పోయాను." అంటున్న అతని మాటలకు వకుళలో ఏమూలో రగులుతున్న కోపం, అసహనం కూడు కొని వెలికివచ్చాయి

"మీరింత నిర్లక్ష్యంగా ప్రవర్తించడం ఎదుటివారిని చాలా బాధిస్తుంది" అంది విసురుగా.

"నిర్లక్ష్యమా ?" నిర్ఘాంతపోయాడు సత్యం.

"ఎదుటివారు పలకరించినా పలకకపోవడం..." పోట్లాడే ధోరణిలో అంటున్న వకుళ మాటలను మధ్యలోనే అందుకొని, "అవసరం అయితే తప్ప కుండా మాట్లాడతానే !" అన్నాడు

"అబద్ధం. మీకు మనిషిని, మనసును నిర్లక్ష్యం చేయడం బాగా అలవాటు. మీకు ఇంత గర్వం ఎందుకు ? మగవాడివనేకదూ మీకీ అహం. కాని ... చదువుకున్నవారు. ఆడదాని మనసును అర్థంచేసుకోకున్నా, చులకన చేయటంమాత్రం సంస్కారంకాదు" అంటూ, విసురుగా లోపలికి వెళ్ళిపోయింది వకుళ.

నిర్ఘాంతపోయాడు సత్యం. వకుళ అంతలేసి మాటలు ఎందుకు అందో సత్యాని కెంత ఆలోచించినా అర్థంకాలేదు. "మనసు, మనిషి" అంటూ మాట్లాడిన వకుళ మాటలకు కారణం ఎంత వెదికినా కన్పించలేదు. కాని చలపతి మాటలు విన్నాక కాస్త అర్థం అయింది.

"ప్రేమించింది అందనివాడు ద్వేషిస్తారు" అన్న చలపతి మాటలు గుర్తుకువచ్చి, వకుళ చేష్టలు ఒక్కొక్కటి గుర్తుకురాసాగాయి.

వకుళ చాలాసార్లు తనతో మాట్లాడాలని, కబుర్లు చెబుతూ గంటలు గడిపేయాలని, అనుకుంది. కాని తానెందుకో ఇబ్బందిగా ఫీలయ్యేవాడు. తన గదిముందు తచ్చాడుతుంటే తనకోసమని కాక మరెందుకో అనుకున్నాడు అసలు ఆలోచిస్తే వకుళ మీద ఈనాటికి తనకు ఎలాంటి అభిప్రాయం కలగ లేదు అలాంటప్పుడు, ఆవిడ చేష్టలకు మాటలకు తను అర్థం ఎలా చెప్పకోగలడు కాని ... ఎంత ఆలోచించినా తన తప్పేం లేదనిపిస్తోంది ఆడ వాళ్ళంటే తనకు జాలితోపాటు గౌరవంకూడా. చులకనభావం ఏనాడు లేదు. నిర్లక్ష్యం అంతకన్నా లేదు అలాంటప్పుడు వకుళ అలా అనడం అన్యాయం కాదూ ! అంటూ తెగ బాధపడిపోయాడు సత్యం

"ఊరుకోరా సత్యం. ఆడవాళ్ళ మనసుల సంగతి నీకేం తెలీదు అందుకే వాళ్ళను ఆడవాళ్ళు అంటారు" అంటూ చలపతి సత్యాన్ని యిక బాధపడనీయకుండా, ఉచితంగా ఓ సలహా ఇచ్చాడు

"రేయ్ సత్యం నువ్విలా వుండడం .ఇవిగాన్ పెళ్ళిచేసుకోకుండా వుండడం ... మరెన్ని ప్రమాదాలకు దారితీస్తుందోకాని పెళ్ళిచేసుకో" అంటూ.

ఒక్కసారిగా రోజీ గుర్తుకువచ్చింది సత్యానికి. రోజీ క్రిష్టియన్ అమ్మాయి తాను పనిచేస్తున్న కంపెనీలో స్టెనోగ్రాఫర్

"వాట్ హేండ్సమ్" అంటూ పలకరిస్తూ ఎంతో ధైర్యంగా, ఆడపిల్లనన్న విషయం మరిచి చక్కగా చొరవగా మాట్లాడేది. తనను చూడగానే నవ్వేది. కళ్ళలో పలకరించేది తనకు రోజీ అంటే చాలా ఇష్టం. కాని ... ఆ యిష్టాన్ని ఎలా చెప్పాలో తెలీక రోజులు గడిచిపోతుంటే రోజీకీ మరొకరితో పెళ్ళి నిర్ణయం అయిపోయింది.

"హేండ్సమ్ ! నువ్వు వొట్టి మూగివి. కాని ఆ మూగిలో ఆకర్షణ వుంది. దాంతోపాటు మనసులోని మాటను చెప్పలేని పిరికితనం పెంచుకోకు. నీ మూగితనాన్ని భరించగల అమ్మాయి లభిస్తుంది కాని . నువ్వు కావాలనుకునే అమ్మాయి ఈ పిరికి తనంవల్ల దూరం అవుతుంది. తరువాత బాధపడి ప్రయోజనం వుండదు గుడ్‌బై" అంటూ వెళ్ళి పోయింది.

స్కూల్‌కు వేసవి సెలవు లివ్వడంతోనే వసుధ వచ్చింది సుభద్రమ్మ సత్యం గురించి మరీ మరీ చెప్పడంతో వెళ్ళి మాట్లాడింది ఎంతో నెమ్మదిగా, మృదువుగా మాట్లాడే వసుధను చూస్తుంటే సత్యానికి కాస్త బెరుకులాంటిది పోయింది. వకుళలాకాక, ఎంతో అణుకువగావుండే వసుధను చూస్తుంటే వకుళ ఈవిడ చెల్లెలేనా అన్పించింది

"ఒట్టి గర్విష్టి, ఎవ్వరితో మాట్లాడడు అక్కయ్యా !" అంటూ, తల్లి సత్యం మంచితనం, బుద్ధిమంత తనం గురించి వసుధతో చెబుతుంటే మధ్యలో చెప్పి, విసుక్కుంటూ, చిరాకుపడిపోయింది వకుళ. కాని వకుళకు సత్యం తత్వం బాగా అర్థం అయింది. అవసరం అయితేకాని మాట్లాడని మన స్తత్వం తన గదేమిటో తానేమిటో అన్నట్టుగా వుండే అతడి గురించి వకుళలా చెడుగా అనుకోలేదు వసుధ

వకుళ పెళ్ళి మరో వారంరోజు లుందనగా సత్యానికి క్యాంపు ప్రోగ్రాం పడింది.

"అదేమిటి బాబూ ! నువ్వు వుండకుండా పోవడం." అంటూ బాధపడిపోయింది సుభద్రమ్మ వసుధకూడా అనడంతో — "అంతలోగా వస్తానండి" అంటూ వెళ్ళిపోయాడు సత్యం.

అతనలా వెళ్ళడం కావాలనే అనుకొని, అంతెత్తున కోపంతో ఎగిరిపడుతూ, "అతన్నంతగా బతిమాలడం ఏమిటీ ?" అంది. వకుళ అతనంటే ఎందుకలా చిరాకుపడుతుందో వసుధకు అర్థం కాలేదు.

"ఎప్పుడు యింతే ! పాపం ! ఆ అబ్బాయి అంటేనే విరుచుకుపడుతుంది" అంది సుభద్రమ్మ

"వకుళను అతడేమైనా అన్నాడా ?" అని తల్లిని మరోవిధంగా అడిగి చూసింది ఆమె జవాబు వింటుంటే, అసలు సత్యం వకుళతో సరిగ్గా

ఆలేటి నాగమణి

మాట్లాడేవాడేకాదని తెలిసినా, అనుమానం తీరక వకుళ నడిగింది

"ఒట్టి మూగిఘటం పలకరించినా పలకడు. మొద్దురాచిప్పలా మంచానికి అంటుకుపోతాడుతప్ప కళ్లెత్తి చూసిన పాపానపోలేదు ఇక మాట్లాడి ఏదైనా లనే అదృష్టమా ?" అంటూ విసుక్కుంది వకుళ

పెళ్ళి మరో రెండు రోజులుందనగా డబ్బు అవసరం కన్పించింది వసుధకు అప్పటికప్పుడు ఓ ఐదు వందలు సర్దే మనిషి కన్పించలేదు. చలపతిని పిలిపించి అడిగింది సుభద్రమ్మ

"నా దగ్గిర అంత డబ్బు లేదండి కావాలంటే అప్పుగా ఒకతనిదగ్గిర యిప్పిస్తాను" అన్నాడు

"నెలకు నూటికి పది రూపాయల వడ్డీ తీసుకుంటాడు" అంటూ చెప్పిన చలపతితో ఏం అనలేక, ఆలోచిస్తూ వుండిపోయింది వసుధ

"అంతంత వడ్డీలు కడితే యిహ నువ్వు బాగుపడ్డట్టే వసుధా! ప్రతినెల వడ్డీతప్ప అసలు కట్టలేం" అంది సుభద్రమ్మ.

"ఎలాగు మేనరికం అంటూ కట్నం తీసుకోవడంలేదు అత్తయ్య కనీసం లాంఛనాలైనా సరిగ్గా జరపకపోతే ఏమనుకుంటుందమ్మా ?" అంది వసుధ

"కాని ఎలా వసూ! యిప్పటికే చేసిన అప్పు ఎలా తీరుస్తావో ఏమిటో పైగా అంత వడ్డీ కడుతూ. . ఉహూఁ.. వద్దు వసూ! చివరికి నువ్వు మిగలకుండా పోతావ్ నాకు" అంటూ ఏడ్చింది సుభద్రమ్మ.

యిక లాభం లేదంటూ, తనమీద మిగిలిన ఒంటిపేట గొలుసు, వాచి, అమ్మడానికి నిశ్చయించుకుంది వసుధ

సరిగ్గా ఆ రాత్రే తిరిగివచ్చాడు సత్యం. మర్నాడు మామూలుగా వచ్చిన చలపతి, సత్యంతో అసలు విషయం చెప్పాడు

గొలుసు, వాచీ తీసుకొని బయలుదేరుతున్న వసుధ, ఎంతో అవసరం అయితే కాని లోపలకురాని, సత్యం లోపలికి రావడంతో, ఆగిపోయింది

"మీ అమ్మగారిని ఓసారి పిలవండి!" అన్నాడు సత్యం సుభద్రమ్మ రావడంతో, వెంట తన గదిలోకి తీసికెళ్ళి, తన జీతంలో మిగిలిన డబ్బు ఏం చేయాలో తెలీక బ్యాంకులో వేసిన బ్యాంకు చెక్‌బుకు తీసి చెక్కురాసి చేతికిచ్చాడు

సుభద్రమ్మ కళ్ళు నీళ్ళతో నిండాయి ఏదో అనబోయింది

కాని సత్యం సుభద్రమ్మకు మాట్లాడ్డానికి అవకాశం ఇవ్వలేదు

"నాకు టైమవ్వుతోంది భోజనానికి రమ్మంటారా ?" అన్నాడు బాత్‌రూమ్‌వైపు వెళ్ళిపోతూ.

"రా బాబూ! వడ్డించేస్తాను" అంటూ కళ్ళు తుడుచుకుంటూ వంటింట్లోకి వెళ్ళిపోయింది సుభద్రమ్మ వసుధ కృతజ్ఞతగా ఏదో అనబోయింది విషయం తెలిసి కాని సత్యం అవకాశం ఇవ్వలేదు.

"మాస్టారూ! ఓ మూడు రోజులపాటు

మీగది మాకివ్వాలి!" అంది ఆ సాయంత్రం వసుధ సత్యానికి ఏమనాలో తోచలేదు. టిక్కు

మొహం వేసి, సామాన్లవంక, ముఖ్యంగా టేబుల్ మీదవున్న పుస్తకాల దొంతరవంక చూసాడు. వసుధ అతని చూపులోని భావాన్ని అర్థం చేసుకుంది



"మీ పుస్తకాలు జాగ్రత్తగా చూసే బాధ్యత నాది" అంది హేమా యిస్తూ

"కాని . రాత్రిళ్ళు..."

"దళపతిగారి యింట్లో.. " అంటూన్న వసుధ మాటలకు మొహమాట పడిపోతూ తలూపాడు సత్యం.

వకుళ పెళ్లయిన మూడు రోజుల తరువాత కాని, సత్యం తిరిగి తన గదిలోకి వెళ్ళడానికి వీలు కాలేదు. నాలుగోరోజు తన గదిలో హాయిగా మంచం మీద వాలి, గాఢంగా నిద్రపోయాడు సత్యం.

సాయంత్రం ఆరవుతుండగా లేచాడు సత్యం

"హమ్మయ్య! నిద్ర కరువు తీరిపోయింది" అనుకుంటూ ఉలిక్కిపడ్డాడు సత్యం.

వనజ గట్టిగా ఏడుస్తోంది "నాకీ ముష్టి ముప్పయ్ రూపాయల చీర ఏంవద్దు. ఆయనకు మాత్రం ఈ వంద రూపాయలు ఎందుకు? కాటన్ బట్టలు కూడా రావు. నేనీ రాత్రికే వెళ్ళిపోతాను. నాకేం మీరేం పెట్టక్కర్లేదు" అంటూ గట్టిగా అంటోంది వనజ

"వనజా! అన్నీ తెలిసి నువ్విలా అనటం ఏం బావులేదు" అంటోంది వసుధ మెల్లిగా

"ఏమిటీ తెలిసేది! పుట్టింటివాళ్లు తగుదునమ్మా అని ఈ ముష్టి ముప్పయ్‌రూపాయల చీర పెట్టారని చెప్పడానికి నాకు సిగ్గుగా వుంది అసలు ఈమాత్రంకూడా పెట్టకపోతే అడిగేవారెవ్వరు అడిగినా నాకా అదృష్టంలేదని చెబుతాను నాన్నే వుంటె " అంటూ ఆఖరి అస్త్రం విసిరింది వనజ.

బాధగా తలవాల్చుకుంది వసుధ

కోపంగా అరిచింది సుభద్రమ్మ

"అవునే! మీ నాన్నే వుంటే ఈ బాధలన్నీ దానికి వుండేవికావు నీలాగే అదికూడా పెళ్లిచేసుకొని వెళ్లిపోయేది నీచేత అంతేసి మాటలు అనిపించుకోకపోయేది" అంది

"అందుకే ఓ ముద్దుముచ్చట తెలీటంలేదు" అంటూ విసురుగా బయటికి వచ్చేసింది వనజ

"ఛీ తోటి ఆడది అందులోను రక్తం పంచుకు పుట్టిన అక్కయ్య ఓ ముద్దుముచ్చట లేకుండా, మోడులా బ్రతుకుతూ, మగవాడిలా ఉద్యోగంచేసి సంపాదిస్తూ బ్రతుకంతా మీకోసం ఖర్చుపెడుతుంటే అర్థం చేసుకోకపోవడమేకాక, జాలి కూడా చూపకుండా మాటలతో పొడుస్తుంటే ."

"ఛ ఊరుకోమ్మా! నువ్వు మరీను వనజ అన్న మాటలో తప్పేం వుంది ఆ చీర ఏం బావుంది అడపడుచులతో పుట్టింటివారీ ముతకచీర యిచ్చారంటే ఆ నామోషి మనకుకాదా! దానికెలా గైనా పట్టుచీర ." వసుధ మాటలు పూర్తికాక ముందే కోపంగా అడ్డుకుంది సుభద్రమ్మ

"వీల్లేదు! ఇక్కడేం రాసులు పోసుక్కూర్చున్నామా? అది వచ్చినప్పుడల్లా అడిగినవన్నీ పెట్టడానికి! అయినా యిప్పుడు నీదగ్గర డబ్బెక్కడిది ఎంతని అప్పుచేస్తావ్? వెడితే వెళ్లనీ నష్టం ఏం రాదు." అంది కటువుగా

"అబ్బా! ఊరుకోమ్మా! డబ్బు నాదగ్గి రుందిగా" అంటూ వసుధ బయటికివచ్చి, వనజను లోపలికి తీసికెళ్లింది.

"నాకేం పట్టుచీర అక్కర్లేదు. మీ పుట్టింటి వాళ్లు నీకు పట్టుచీరపెట్టి నాకు కాటన్ బట్టలకు కూడా సరిపోకుండా డబ్బు యిచ్చారని ఆయన దెప్పడానికా?" అంది వనజ.

చివరికి మరో యాభై రూపాయలు ఎక్కువిస్తానడంతో శాంతించింది వనజ అంతా వినకూడదనుకుంటూనే విన్న సత్యం మనసు అదోలా అయిపోయింది

మరో పావుగంటకు సత్యం బట్టలు మార్చుకొని కాఫీ త్రాగడానికి హోటల్‌కు బయలుదేరాడు. సందు మలుపు తిరగ్గానే వసుధ కనిపించింది,

"ఎక్కడికి బయలుదేరారూ?" అంటూ సత్యమే పలకరించాడు,

"అలా బజారుకు వె ళు తు న్నా న ం డి మీరు . "

"కాఫీకోసమని " అంటూ ఆమె మొహంలోకి చూసాడు. ఎంతో ప్రశాంతంగా వుంది.

"ఓహ్! మీరు నిద్రలేవడం అమ్మ గమనించలేదు కాఫీ ఇవ్వడం మర్చిపోయింది" అంది

"ఫర్వాలేదులెండి!" అంటూ ఆమెవెంట నడుస్తూ రోడ్డుమీదికి వచ్చాడు సత్యం

వసుధ ఓ వాచీ షాపుముందు ఆగిపోయింది

"వాచీ రిపేరు కివ్వాలా?"

"ఆఁ ఆఁ అవును మీరు కాఫీ త్రాగలేమొ . " అంది,

"మీరు త్రాగరా!"

"నేను ఇందాకె "

"ఫర్వాలేదులెండి. కాఫీయేగా. మీ వాచీ రిపేరుకిచ్చి వెడదాం" అన్నాడు

"ఆహా ముందు కాఫీత్రాగి ." అంటూ ముందుకు కదిలింది వసుధ కాఫీ త్రాగాకైనా అతను తనను వదిలిపెడతాడేమోనని

కాఫీ త్రాగాకకూడా సత్యం తన వెనకే రావడంతో ఇబ్బందిపడిపోయింది వసుధ

వాచీని చూస్తూ ఏమిటన్నట్టుగా చూసాడు షాపతను

"ఆగిపోతోందా .లేక " అంటున్న సత్యం మాటలకు—

"వాచీ బావుందండి అమ్మాలనుకుంటున్నాను." అంది దుకాణంలోని గడియారాలవంక చూస్తున్న సత్యం వసుధ మాటలకు ఉలిక్కిపడుతూ, "వాచీ అమ్మేస్తున్నారా?" అన్నాడు తలూపింది వసుధ.

ఎందుకు అని అడగలేకపోయాడు సత్యం కారణం అతను ఊహించగలిగాడు [illegible] వెళ్లి తిరిగివచ్చాడతను. "ఎనభై రూపా[illegible] ఇవ్వచ్చు" అన్నాడు

"ధ్యాంక్స్!" అంటూ అతని [illegible] వాచీని తానందుకొని, తెల్లబోయిచూస్తున్న [illegible]వంక చూస్తూ "ఈ వాచీ కొనాలనుకుం[illegible]ండి! అమ్మితే ఎంతలో వుంటుందో కను[illegible]గని వచ్చాం సారి ఫర్ ది ట్రబుల్" అంటూ [illegible]ధ వైపు తిరిగి పదండి అంటూ బయటికి [illegible] సత్యం. వసుధ బిత్తరపోయి, బయటికి [illegible]క ఏదో అనబోయింది.

"నాతో ముందుగా చెప్పలేకపోయారా! నేనే కొనుక్కునేవాణ్నిగా" అన్నాడు.

"ఇది ఆడవాళ్ళు పెట్టుకునే వాచీ!" [illegible]ది వసుధ నవ్వుతూ

"నాకా విషయం తెలీదనుకుంటున్నారా?"

"అయితే ఈ వాచీ మీకు . '

"కారణం చెబితేకాని అమ్మరా ఏమిటీ?" అంటూ నవ్వి, అంతలోనే సీరియస్‌గా చూస్తూ రేపు పదిగంటలు దాటాకా డబ్బు యిచ్చేస్తాను" అన్నాడు, యింటివైపు దారితీస్తూ

"యింకా ఏమైనా అమ్మాలనుకుంటున్నారా?" అన్నాడు ఎందుకో అతనికి తెలీకుండానే అతని కంఠంలో కటుత్వం తొంగిచూసింది బిత్తరపోయి చూస్తూ లేదన్నట్టుగా తలూపింది వసుధ

అన్నట్టుగానే సత్యం మర్నాడు కవర్లో నూట యాభై రూపాయలు పెట్టి వసుధ కిచ్చేసి, వెళ్ళిపోయాడు. మళ్ళీ తిరిగిరావడం రాత్రి తొమ్మిది దాటాకా వచ్చాడు. గది తాళం తీసి, లైటు వేసి, మొహం కడుక్కొని వచ్చేసరికి, వసుధ గదిముందున్న వరండాలో నిలబడివుంది అతను రావడంతోనే ఏదో అనబోయింది.

"అమ్మగారు నిద్రపోయారా? నాకు ఆకలిగా వుంది వడ్డించేస్తారా!" అన్నాడు గబగబా నాలుగు ముద్దలు తిని పారిపోతున్నట్టుగా గదిలో కెళ్ళిపోయి తలుపులు వేసుకున్న సత్యం తత్వం వసుధకు అర్థం కాలేదు అంత డబ్బు అతనెందుకు యిచ్చినట్టు యిచ్చి తనతో మాట్లాడకుండా అలా పారిపోతున్నట్టుగా వెళ్ళిపోవడం ఎందుకు? అర్థం కాలేదు

నిజంగా సత్యం అదే ఆలోచించాడు "[illegible] అడగనిదే అవసరంలేని ఆ వాచీని తానెందుకు [illegible]కున్నాడు? వసుధకు అంత డబ్బు ఎందుకిచ్చాడు[illegible] తీరా ఆ విషయమే ఆమె అడగాలని వస్తే ప్రొద్దు యిప్పుడు ఎందుకు అవకాశం యివ్వకుండా తప్పించుకున్నాడు కేవలం ఆవిడంటే [illegible]? లేక తనలో ఏదో మార్పు వచ్చిందా?" ఆలోచిస్తుంటే అర్థంకాలేదు సత్యానికి జవాబు దొరకలేదు

[ఇంకా ఉంది]

ఈ మధ్య ఒక ఊరిలో ముగ్గురు ఖయిదీలు కబురులు చెప్పుకుంటున్నారు

"నేను పనికి ఆలశ్యంగా వచ్చానని జైయిల్లో పెట్టారు " అన్నాడు ఒకతను

'నేను మరీ ముందు వచ్చానని, నేను కాపిటలిస్టు ఏజంటుననీ శిక్షించారు " అని రెండోవ్యక్తి చెప్పాడు

"నేను సరిగ్గా వేళకి వచ్చాను. నా రిస్టు వాచి అమెరికన్‌దనీ నేరారోపణ చేసి నన్ను అరెస్టు చేశారు " అని మూడో ఖయిదీ చెప్పుకున్నాడు

బస్ ప్రయాణం

'శిరీష'

''అరె ఆగండిభయ్! ఎక్కడికి లోపలికి తోసుకెళ్తుండ్రు. ముందు టికెట్ తీస్కోని గాడీ ఎక్కండి'' కండెక్టర్ అరుస్తున్నాడు

కండెక్టర్ కాకీ దుస్తుల్లో ఉన్నాడు. చెవులకు దుద్దులు. చెవి సందున పెన్సిల్, చేతిలోటిక్కెట్ల ఫలక.

వాకిలిదగ్గరే కండెక్టర్ సీటులో కూర్చు న్నాడు. వాకిలికి చేతు లడ్డంపెట్టి ఎక్కే వాళ్లను నెట్టేస్తున్నాడు. ఒక్క ఊపు ఊపి తలుపు దభాలున వేసేసుకున్నాడు.

అతడు ఊపిన ఊపుకు గుంపు చెదిరి వెనక వరుసలో నిల్చున్న ఒక స్త్రీ క్రింద పడింది ఆమెచుట్టూ కొంతమంది జనం మూగారు.

''ఇదో కండెక్టర్! కండెక్టర్! నాకు అడ్వాన్సు బుకింగ్ వుంది...టికెట్ ఇదిగో... నన్ను లోపలికి రానియ్!'' హేమరాజ్ మడ మలు పైకెత్తి, తల నిక్కించి, చెయ్యి పైకెత్తి చేతిలో టిక్కెట్ చూపుతూ పెద్ద గొంతుతో అన్నాడు.

''కండెక్టర్! ప్లీజ్ హియర్‌మి!'' వెనుక నుంచి కేక. ఇన్‌షర్టు, టై కట్టుకొన్న కండ్లజోడు మనిషి ''ఇక్కడ ఒక లేడీ పడిపొయ్యింది మిష్టర్! ముందామెను బస్‌లో ఎక్కించు. కడపకు ఒక టికెట్ చించు ఆమెకు.''

''ఆహాఁ! ఆడవాళ్లమీద ఎక్కడా అభిమానం నిండిపోయిందండీ'' ఇంకొక గొంతు వ్యంగ్యంగా అంటుంది వెనుక.

''సార్! మీ అడ్వాన్సు టిక్కెట్టిట్టా గిచ్చి లోపలికివచ్చి కూకోండి.''

హేమరాజ్ టిక్కెట్ కండెక్టర్ చేతిలో పెట్టాడు. జనాన్ని తోసుకొనివెళ్లి తలుపు తెరిచాడు.

హేమరాజ్ మెడికల్ రిప్రజెంటేటివ్. చేతిలో బ్రీఫ్‌కేస్, చంకన వాటర్ బాటిల్, ఇంకా ఒక సూట్‌కేస్, రెండు పెద్ద శాంపిల్ ఉడెన్‌బాక్సెస్ అతని లగేజి. ఈ సామా నంతా లోపలికి చేరవెయ్యజూస్తున్నాడు.

''సార్! ఆగండి ... ఆగండి! ఎన్ని లగేజీలు సార్! నాలుగు లగేజీలు రాస్తున్నా. లగేజికి నాలుగురూపాయలు. ముందు డబ్బి వ్వండి. ఆ చెక్కపెట్టెలు పైకి ఎక్కిం చైండి. మీరా సూట్‌కేస్‌లు మీకాడ్నే ఉంచేస్కోండి.'' పెన్సిల్ లగేజీలకు టిక్కెట్టు గోకేసింది. ఉడెన్ బాక్సెస్ పైకి జేర్చేటప్పటికి బ్రహ్మదేవుడు కనబడ్డాడు హేమరాజ్‌కి

కండెక్టర్ కండ్లజోడు సరిజేసుకొని రిజర్వేషన్ ప్యాడ్‌లోకి ఎగాదిగా చూసి డ్రైవర్‌కేసి చూసి ''అరే ఏంటిభయ్! ఈసార్‌కి రిజర్వేషన్ ఇచ్చిండ్రు. ఇక్కడ మనకు పాడ్ అంతా ఖాళీగా ఇచ్చిండ్రు'' అని ఒక తిరకాసువేశాడు.

''అయితే ఏమిటంటావు'' హేమరాజ్ అడిగాడు.

''ఇదిగో దేనికబ్బీ అలా తోసుకుంటారు... అందరికీ ఇస్తార్లేవయ్యా సీట్లు ... ఇట్టా సర్దుకోండి'' తెల్ల గ్లాస్కో పంచెకట్టు మనిషి ... సర్పంచ్ అయ్యుంటాడు. ఎడమ చెయ్యి నడుముపై పెట్టి, కుడిచేత్తో సిగి రెట్టు లాగుతూ ''ఇదిగో చూడూ! బత్తల పల్లి కొక టికెట్ చించూ'' అన్నాడు కండె క్టర్ కేసి.

''బత్తలపల్లిలో ఈ బస్ ఆగదండీ! ఇది ఎక్స్‌ప్రెస్.'' జనంలోనుండే సమాధానం.

''ఏమయ్యా కండెక్టర్! బత్తలపల్లికి... ఏమంటావ్!'' ఎడమచేత్తో కళ్లజోడు సవరించుకున్నాడు.

''కొంచెం తట్కోండి సార్! చార్టు జూస్తాను. ఆఁ! ఏ వూరు సార్ ... ఆఁ ... బత్తలపల్లా ... ఉప్ప్...స్టాప్ లేదుసార్!'' అన్నాడు కండెక్టర్.

''మరి అలాగంటే ఎలాగయ్యా ఎలాగో సర్ది ఒకటి చించు'' మళ్లీ అన్నాడతను.

ఇక లాభంలేదని హేమరాజ్ తలుపు తీసు కొని బస్‌లో ఎక్కి ముందుసీట్లో కూర్చునే శాడు. పెద్దగా ఊపిరి పీల్చుకున్నాడు. చేతులు బాడీ వూచలమీద పెట్టి క్రింద త్రొక్కిసలాడుకుంటున్న జనంవైపు చూస్తు న్నాడు.

క్రిందపడ్డ స్త్రీ ఎక్కికూర్చుంది. బస్ తిన్నగా నిండుతూవుంది.

''అయ్యా కండెక్టర్! నా మాట ఏం జేశావు'' పంచెకట్టు మనిషి మళ్లీ గొంతెత్తి మాట్లాడాడు.

''ఏంటి చెయ్యమంటారుసార్! రూల్సు లేవు'' టిక్కెట్లు చించుతూనే అన్నాడు కండెక్టర్.

''రూల్సేమిటయ్యా రూల్సు! టిక్కెట్టు కావలిస్తే ముదిగుబ్బకు చించు. బత్తల పల్లిలో దిగిపోతాను అన్నీ రూల్సే మాట్లా డితే ఎలా'' కసురుగా అన్నాడీసారి.

''అట్లా కుదరదండీ! మీరు తప్పుకోండి సార్! ఇంకొక బండి జూసుకోండి'' కండెక్టర్ విసుక్కున్నాడు. సీటులోనుంచి కదలనేలేదు.

''ఇదో కండెక్టర్! మంచిగా చెబుతున్నా ఈ రూటులోనేగదా నీ బండి రోజూ పోవాల మా యట్లాటివాళ్లను కొంచెం చూసిపో లేకపోతే నీకే ఇబ్బంది'' అన్నాడతను.

తలుపు తెరుచుకొని లోపలికి దూరిపోబో తున్నాడు.

''గిట్లాటి మాటలు నా దగ్గరుడకవు సార్! ముందు మీరు తప్పుకోండి'' చేతితో అతన్ని నెట్టేసి తలుపు దభాలున కొట్టివేసి గొళ్లెం పెట్టేసాడు కండెక్టర్.

బస్సంతా నిండిపోయింది. స్టాండింగ్ టిక్కెట్లు త్రొక్కులాడుకుంటూ నిల్చు న్నారు. కండెక్టర్ బెల్లు నొక్కాడు. డ్రైవరు బస్సు స్టార్టు జేశాడు. బండికి పెద్ద జెర్క్ ఇచ్చింది. స్టాండింగ్ ప్యాసెంజెర్లు ముందుకు పడ్డారు. బోయ్‌నెట్‌కేజ్ మీదపడి ఒకాయ నకు ముక్కు అదిరింది. రుమాలు రక్తసిక్త మైంది.

''డ్రైవరు క్రొత్తవాడులాగున్నాడు'' వెనక సీట్లో బట్టతలాయన అంటున్నాడు.

''కొంచెం సర్వీసు తక్కువ. లారీల

కెల్తుండిండు దీనికిముందు'' అన్నాడు కండెక్టర్.

''నాలుగు రోజులు పడుతుంది అంతా సర్దుకునేటప్పటికి. డ్రైవరు క్రొత్తవాడు. బస్సురూటూ క్రొత్తదే. బస్సూ క్రొత్తదే'' సిగరెట్ ముట్టిస్తూ అన్నాడొక పెద్దమనిషి.

హేమరాజ్ బస్సంతా కలియజూచాడు. ''పొగ త్రాగరాదు'' ''చేతులు బైట పెట్టరాదు'' ''తలవంచి దిగవలెను.'' ''ప్రజా సేవయే మా పరమావధి'' కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నవి అక్షరాలు.

అనంతపురం — కడప ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్ ఎట్లాగైతేనేం అనంతపురం బస్‌స్టాండు వదిలింది. ప్రయాణీకులు గాలి పీల్చుకున్నారు.

* * *

ఎక్స్‌ప్రెస్ బస్ దానిపేరు సార్ధకం జేసుకోవడానికి కాబోలు వాయువేగంతో పరుగిడుతూంది. పి. జి. సెంటర్ ఇంకా కొంచెం దూరం ఉందనగానే కండెక్టర్ లాంగ్‌బెల్ కొట్టాడు. ముందు కూర్చున్న ప్రయాణీకులు గావుకేకలు పెట్టుతూ చప్పట్లు కొట్టడంతో డ్రైవరు బండికి బ్రేక్ వేశాడు. స్టాండింగు ప్యాసింజెర్లంతా మళ్లీ ఒకసారి ముందుకు ఊగారు. ముందు నిల్చున్న ముసలాయన చేతిలో ఇత్తడి క్యారియర్ కదిలింది. లోపలి నెయ్యి ఒలికింది. హేమరాజ్ షర్టు మీద పడింది. వెనుదిరిగి తలెత్తి చూశాడు. వెనకసీట్లో కూర్చున్నాతను నోట్లోనుండి సిగరెట్ పొగ గుప్పుమని వదిలాడు. హేమరాజ్ ముఖం చుట్టేసింది. ఉక్కిరిబిక్కిరి పోయింది. తిక్కపుట్టింది. ముందు సీట్లవాళ్లు డ్రైవర్ని కేకలేస్తున్నారు.

''ఏమిటయ్యా! తప్పదారి బట్టావు''

''బాబో ఇది కడపదారి కాదు. బెంగుళూరు రోడ్డు''

''ముందు పొయ్యే పుట్టపర్తి బస్సువెంట బడితే ఎట్లాగయ్యా''

''చంపాదురా దేవుడా! ఈ డ్రైవర్ మనల్ని కడప చేర్చడం కల్ల''

తలకొక మాటంటున్నారు. బస్సు అప్పటికే ఒక కిలోమీటరు డైవర్షన్ రోడ్డు దాటివచ్చేసింది.

కండెక్టర్ బస్సు దిగాడు. డ్రైవరు రివర్సు జేస్తున్నాడు. కండెక్టర్ రైట్ చెపుతున్నాడు. బండి డ్యాన్స్ మొదలెట్టింది. గులకరాళ్ల చెంబులో పోసి కదిలించినట్టుంది లోపలి ప్రయాణీకుల పరిస్థితి.

''హోల్డెన్! హోల్డెన్!'' బస్సుమీద దబదబా బాది అరిచాడు కండెక్టర్. బండి ఆగింది. ఇంకొక క్షణమైతే బస్సు పెద్ద గుంటలో పడిపొయ్యేదే.

వెనక చక్రాలక్రింద రాళ్లు పెట్టారు. బస్సులో జనం సగానికి పైగా క్రిందికి దిగారు. చల్లని గాలి పీల్చుకున్నారు... మళ్లీ సర్కస్ ఫీట్ మొదలైంది. సెల్ఫ్ ఎత్తడం లేదు. క్రిందికి దిగిన ప్యాసెంజర్లు ఒక పట్టుబట్టి నెట్టేశారు. బండిని కడపదారి పట్టించారు. మళ్లీ బస్సులో కలకలం ప్రారంభమైంది.

''గంటకు పైనైంది. పట్టుమని పది మైళ్లు దాటలేదు.''

''బస్సు రూట్లు గవర్నమెంటు తీసేసుకోవడంతో ఇన్ని తిప్పలొచ్చాయండీ.''

''అప్పుడే ఏమయింది. ముందు ముందున్నాయి ప్రయాణీకుల కడగండ్లు.''

''క్రొత్త కదండీ! నాలుగు రోజులైతే అన్నీ సర్దుకుంటాయి.''

''క్రొత్తేమిటండీ క్రొత్త! అలాంటప్పుడు డ్రైవర్నన్నా పాతవాణ్ణి వెయ్యాలి. ఈ లారీ డ్రైవరటండీ మనల్ని కడపకు తోలేది''

హేమరాజ్ ప్రక్కన కూర్చున్న పెద్ద



మనిషి సర్కారు జిల్లావాడు. స్వానుభవం చెపుతున్నాడు.

సంవత్సరం క్రితం మాట. ఆర్. టి. సి. బస్ పాలకొల్లు నుండి తిరుపతికి పోతుంది. తనూ దాన్లో ప్రయాణం చేస్తున్నాడు. డ్రైవరూ కండెక్టరూ ఇద్దరూ క్రొత్తవారే. నైట్ సర్వీసు. దారిలో ఒక బస్‌డిపో కాంపౌండులోనికి బస్ మళ్లించాడు డ్రైవర్. డ్రైవర్, కండెక్టర్ దిగి డిపోలోకి పొయ్యారు. మగత నిద్ర వదిలిన ప్రయాణీకులు ఒళ్ళు విరుచుకున్నారు.

"ఇదేఊరూ!" ఆవులించి అన్నాడొక ప్రయాణీకుడు.

"ఏ. పి. ఆర్. టి. సి. నరసరావుపేట" చదివా డింకొక ప్రయాణీకుడు.

"అరే! ఇదేమిటయ్యా! ఈ రూట్లో నరసరావుపేట రాదే!"

"బహుశః ఇది ఇంకొకరూటు కావచ్చు."

ప్యాసెంజర్లు కొంతమంది బండి దిగారు.

చివరికి తేలింది డ్రైవర్ బస్ రాంగ్ రూట్‌లో తెచ్చాడు. ఈ అవకతవకకు ఏడవడంకంటె నవ్వడమే ఉచితమనిపించింది తెలివిగలిగిన ప్రయాణీకులకు బస్సు వెనక్కి మళ్లింది. ఇరవై కిలోమీటర్లు వెనక్కి నడిచింది. సరైన రూటులో తిరుపతికి చేర్చేటప్పటికి సుప్రభాతం దాటిపొయ్యింది. సర్కారు జిల్లాయనకు ఆనాటి అనుభవం ఈనాటికీ గుర్తే

బస్ బత్తలపల్లి కొచ్చింది. పదిమంది ప్రయాణీకులు దారికడ్డంగా నిల్చుని బస్ ఆపేశారు. పెండ్లి కార్యం ఇంకొక బస్ లేదు. కదిరిదాకా సర్దుకోవాలి. కండెక్టర్ ససేమిరా అన్నాడు. "స్టాప్ లేదయ్యా బాబో!" మొత్తుకుంటున్నాడు.

"ఆగిన తర్వాత ఇంకా స్టాప్ లేకపోవడ మేమిటయ్యా! అంతగా అయితే కడపకు రాసుకో టిక్కెట్లు" కొన్ని గొంతులు కలిశాయి

కండెక్టర్ కూర్చున్న సీటునుండి లేవనే లేదు "వీడెవడో కండెక్టరులాలేడు. (డబ్బు) కలెక్టరులా వున్నాడు" హేమరాజ్‌తో ప్రక్కాయన అన్నమాటలు. కండెక్టర్ మాట ఎవ్వరూ ఖాతరు చేయడంలేదు. తలుపు తీసుకొని లోపలికి దూరిపొయ్యారు. విధిలేక బస్ స్టార్ట్‌చేశాడు డ్రైవర్.

ముదిగుబ్బ ఇక మూడుమైళ్లే వుంది. సిగరెట్ పొగలు బండి నిండిపొయ్యాయి.

బస్ ప్రయాణం

జనం ఒత్తిడి చాలా ఎక్కువైంది. ఊపిరి పీల్చుకోవడానికి గాలి చాలడంలేదు.

కాకీ బట్టల్లోని బంట్రోతు రోడ్డుకు కర్ర అడ్డంపెట్టి బస్ ఆపేశాడు.

రోడ్డు ప్రక్కన ఈజీచైర్ వేసుకొని కూర్చునివున్నాడు చెక్ ఇన్స్‌పెక్టర్. చెక్ ఇన్స్‌పెక్టర్ అడ్డుపడితే విధిగా ఏ బస్ అయినా బ్రేక్ పడిపోవాల్సిందే. కండెక్టర్ దిగాడు.

బండి ఓవర్‌లోడ్‌లో వుంది. చెక్ ఇన్స్‌పెక్టర్ తీక్షణంగా చూస్తున్నాడు. కండెక్టర్ మెదడు కండిషన్‌లో లేదు.

చెక్ ఇన్స్‌పెక్టర్ కండెక్టర్‌ని ఢడామడా దులిపేస్తున్నాడు మాటలతో. బస్సులో నుండి ఖద్దరు బట్టలాయ నొకతను దిగాడు.

"అరే! మీరెక్కడినుండి వస్తున్నారు." ఖద్దరుబట్ట లతనితో చెక్ ఇన్స్‌పెక్టర్ కరచాలనం చేశాడు.

"బత్తలపల్లిలో ఎక్కాం! కదిరిలో

> నాయనా! కాలేజిలో జేరపోతున్నావు! అక్కడ అందరు మంచివాళ్ళుండరు సిగరెట్లు కాల్చటం అలవాటు చేసుకుంటే చేసుకున్నావుగాని మితంగా కాల్చు" అని హితబోధ చేశాడు రామారావు కొడుక్కి.
>
> "భయపడకండి నాన్నగారూ, నేను నాలుగోఫారంలోనే సిగరెట్లు కాల్చటం మానేశాను." అని అతని కొడుకు అభయం ఇచ్చాడు.

పెండ్లి. ఓవర్‌లోడ్ తప్పిందిగాదు. కండెక్టర్ దేమీ తప్పులేదు. మీరు మమ్మల్ని ఇబ్బంది పెట్టవద్దు . . నమస్కారం." అయిపోయింది ... దానితో దాసుని తప్పులన్నీ ... సరి అయిపొయ్యాయి కండెక్టర్ బ్రతికిపొయ్యాడు.

"కండెక్టర్! ఇది గవర్నమెంటు బస్, ఓవర్‌లోడ్ చేయగూడదు ఆ మహానుభావు డుండబట్టి బ్రతికిపొయ్యావీ రోజు...ఆc! ... రూట్ పర్మిట్ ఏదీ ?" అడిగాడు

"ఉందిసార్! లోపల డ్రైవరుకాడుంది" మాటల్లో తేల్చివేయజూశాడు కండెక్టర్.

"తీసుకురా! చెక్‌చెయ్యాలి" గదమాయించాడు చెక్ ఇన్స్‌పెక్టర్.

"భయ్! ఆ పర్మిట్ గిట్టా తీసుకురా" కేకేశాడు డ్రైవర్ని కండెక్టర్.

"అరె ఏ పర్మిట్ ఓయ్...అంతా మజాకా జేస్తావ్! నాకింద ఎక్కడుంది పర్మిట్"

పర్మిట్ అనంతపురంలో తీసుకురావడం మరచివచ్చా రిద్దరూ. తల గోక్కున్నాడు కండెక్టర్ నాలుగు చివాట్లుపెట్టి వార్నింగ్ ఇచ్చి బస్సు వదలిపెట్టాడు చెక్ ఇన్స్‌పెక్టర్.

ఒళ్లు హూనమై, నడుములు పట్టుకుపొయ్యి, కాళ్లీడ్చుకుంటూ విధిలేక నడుస్తున్న ముసలమ్మ నడకతో ఎక్స్‌ప్రెస్ బస్ మూలుగుతూ ముదిగుబ్బ చేరింది. అనంతపురం నుండి ముదిగుబ్బ చేరడానికి మూడుగంటలు పట్టింది. బండిలో పెట్రోల్ అయిపోయింది.

"ఏంటిభయ్! అసలే బండి ఈరోజు మంచిగా నడవడంలేదు . అన్నీ పంచాయితీలే పెట్రోలు పోసుకోందే బస్సు ఎందుకు తీస్కున్నావ్" డ్రైవర్‌తో గొణిగాడు కండెక్టర్.

"పూరాగా పెట్టిపెట్టేనన్నాడు ఓయ్ డిపోలో, నేను చెక్‌చెయ్యలేదు" సిగరెట్ పీలుస్తూ చెప్పాడు డ్రైవర్.

"ఎట్లాభయ్ ఇప్పుడు! ముదిగుబ్బలో మన డిపో లేదే! ప్యాసెంజర్లు మక్కిలిరగ తన్నతారే." కండెక్టర్ భయం కండెక్టర్ కుంది. డ్రైవర్ ఏడవడం ఒకటే తక్కువ . మళ్లీ ఖద్దరుబట్టలాయనే ఆదుకున్నాడు పెట్రోల్ బంకులో పెట్రోలు పోయించాడు మర్నాడు రిటర్న్ ట్రిప్‌లో స్పేర్‌గా పెట్రోలు వాపస్‌చేస్తే చాలు

బస్ కదిలింది కాళసముద్రం దాటింది కదిరిలో నరసింహస్వామి దేవాలయం దగ్గర పెండ్లివాండ్లను దింపి బస్ నామా లాడ్జి ముందు ఆగింది ఎలాగూ కడప చేరేటప్పటికి ఆలస్యమౌతుంది. ప్రయాణీకులతో సహా డ్రైవర్, కండెక్టర్ కాఫీ ముగించుకున్నారు.

"ఏమయ్యా డ్రైవర్! కదిరి దాటింది మొదలు అంతా ఘాట్‌రోడ్డు. చీకటిపడింది అన్నీ మలుపులే. అన్నీ మోరీలే. మరి నీ యిష్టం. నీకా స్టీరింగ్ కంట్రోల్ ఉన్నట్లు లేదు. శుభ్రంగా ఇక్కడ బస్ నిలిపెయ్. మా తంటాలేదో మేముపడతాం." బొద్దుగా మీసాలున్న దుక్కలాంటి మనిషి సలహా ఇచ్చాడు. అతనూ డ్రైవర్ అయ్యివుండాలి

డ్రైవర్‌కి గిలి పట్టుకుంది. కడపకు

బండి చేరుస్తామనే ధైర్యం దొరకలేదు.

"ఏమిటయ్యా ఇదంతా! వాట్ నాన్సెన్స్! అడిగేవాడు లేకపోతేసరి! కండెక్టర్ బెల్ కొట్టు" గట్టిగా అనేశాడు హేమరాజ్.

"పోనీ భయ్ పోనీ! మొదటి రోజే గిట్టాగైతే గెట్టా" కండెక్టర్ బెల్ నొక్కాడు. బస్ కదిలింది.

"ఇదంతా దేశానికి బట్టిన దౌర్భాగ్యం కాకపోతే ఏమిటండీ! బస్సులు జాతీయం చేయడంలో తప్పులేదు. దాన్ని నైపుణ్యంగా నడపడం ముఖ్యం. ఇదంతా ఏమిటి చెప్పండి. అనుభవం ఉన్న సిబ్బందినైనా వేయకపోతే ఎలా చావను. అన్నీ పకడ్బందీగా చేసుకొని రూట్లు స్వాధీనం చేసుకొనుంటే సరి పొయ్యేది." సర్కారు జిల్లా ఆయన అన్నాడు హేమరాజ్ తో.

"గవర్నమెంటు పనంతా ఇంతేనండీ! ప్రజలు ఇంకా ఎన్ని ఇక్కట్లు పడాలో ఏమో! కనీసం కర్టసీగూడా లేదు సిబ్బందిలో" వెనుక సీటులో బట్టతలాయన అంటున్నాడు.

"ఏదైనా ప్రారంభంలో కొంచెం అవకతవక లుంటాయి. అవే సర్దుకుంటాయి" హేమరాజ్ మనస్సులో అనుకున్నాడు.

ఎక్స్ప్రెస్ బస్ ప్యాసెంజర్లను కుదుపు కుంటు ఘాట్ రోడ్ మీద ఈడ్చుకుంటూ పోతుంది. డౌనులో మంచి స్పీడు పుంజు కుంది. డౌనులోనే పెద్ద మలుపు. డ్రైవర్ స్పీడ్ కంట్రోల్ చేసుకోలేకపోయాడు. టర్నింగ్ తిరుగుతూనే బ్రేక్ పడింది. మోరీ గోడకు గుద్దుకొని బస్ ఆగిపోయింది. మళ్లీ ప్యాసెంజర్లంతా దిగారు.

కారుచీకటి బస్ లైట్లు వేశారు పెద్ద ప్రమాదం తప్పింది. ఇంకొంచెం అయితే బండి పెద్ద వ్యాలీలో పడిపోవాల్సింది అంతా వేళావిశేషం డ్రైవర్ది గొప్ప జాతకం.

టైర్ పంక్చరైంది. ఎండి జాకీమీద కెక్కేసింది కడవ నుండి కదిరివైపు ఒక బస్ వస్తూంది. జనమంతా కలిసి బస్ ఆపేశారు. ఆర్. టి. సి. బస్సు కడప నుండి అనంతపురం పోతూంది. ఆ బస్లోవాళ్లు గూడా అంతా దిగేశారు. గుంపు గందరగోళంగా ఉంది. పరిస్థితి అయోమయంగా ఉంది. స్టెప్నీ వేసేసారు.

రెండు బస్సుల డ్రైవర్లూ కండెక్టర్లూ దూరంగా పోయి మాట్లాడుకుంటున్నారు. తర్జన భర్జనల తర్వాత రెండు బస్సుల డ్రైవర్లూ, కండెక్టర్లూ ఒక ఒప్పందానికి వచ్చారు


కడప – అనంతపురం బండి డ్రైవరుకు మంచి అనుభవం ఉంది ఆ రూటులో. దారి తెలియని ఆ ఘాట్లో అనంతపురం బండి కడప చేరేకంటె కడప బండి వెనక్కి తిరిగి కడపకు పొయ్యే ప్యాసెంజర్లను తీసుకపోవడం మంచిదని తీర్మానించారు. ఎలాగైనా అక్కడి నుండి తిరిగీ అనంతపురం చేర్చడానికి అనంతపురం బండి డ్రైవర్ ఒప్పుకున్నాడు.

అనంతపురం బండిలో వాండ్లందరినీ దిగి కడప బస్ ఎక్కమన్నారు. బిలబిలా త్రోసుకొని బస్ ఎక్కేశారు. మహా రద్దీగా ఉంది. కడప బస్లోవాళ్లు దిగి అనంతపురం బండిలో ఎక్కడానికి కొంచెం మొండిజేశారు. చివరికి తప్పిందిగాదు. హేమరాజ్లాంటి ప్రయాణీకులకు పోయిన ధైర్యం వచ్చింది

జనం కోలాహలంగా బస్సులు మారుతున్నారు. లగేజీలు మారుస్తున్నారు. త్రొక్కిడి ఎక్కువైంది

హేమరాజ్ది కొంత లగేజి బస్మీద ఉంది. దింపేందుకు మనిషి లేడు. తనకా అలవాటు లేదు. సహాయం కోరడానికి వ్యవధి లేదు. హడావుడిగా ఎవరి సామాను వాళ్లు మార్చుకోవడంలో నిమగ్నులై ఉన్నారు. శ్వాస

(31 వ పేజీ చూడండి)



ఉపదేశం

బులుసు వేంకటరమణయ్య

ఎవరయినా ఏదయినా మంత్రాన్ని నేర్చుకున్నారంటే ఉపదేశం పొందినట్లు చెప్పడం పరిపాటి. ఉపదేశం పొందడానికి ఇతరుల సాయం కావాలి.. ఆ వ్యక్తి గురువు. మంత్రం నేర్చుకున్నవారు తాము గురూపదేశం పొందామని చెప్పకుంటారు.

ఈ విధంగా ఉపదేశమనే మాట మంత్రోపదేశాన్ని పొందడంలోనే ప్రసిద్ధమయి ఉన్నది

కాని, యధార్ధమయిన విషయం ఇది కాదు. పరమైన బ్రహ్మజ్ఞానాన్ని పొందడానికి మనస్సును తగినమార్గంలో గురువు ఉంచడమే ఉపదేశానికి సరియైన అర్ధం.

మానవుల మనస్సు సర్వసామాన్యంగా అధోముఖమయి ఉంటుంది అప్పుడు అది లౌకిక విషయాలపయినే వ్యాపిస్తుంది. ఆ యా ఇంద్రియ విషయాలపయి పడి, వ్యక్తికి ఆ యా ఇంద్రియాల సుఖాలను అనుభవించడానికి అభిలాషను — అంటే కోరికను కలుగజేస్తుంది. దర్శనీయమైనదాన్ని చూడాలనే అభిలాష, కర్ణపేయమైనవాటిని వినాలనే ఇచ్ఛ, మధురపదార్థాలను ఆరగించాలనే కోరిక, కమ్మని వాటిని వాసన చూడాలనే ఆసక్తి, మెత్తని పరుపులు మొదలైన వాటిమీద పండుకొని విశ్రాంతి తీసుకోవాలనే వాంఛ అట్టిస్థితిలోనే కలుగుతుంది. మనస్సు స్థిరంగా నిలిచి ఉండక చలిస్తూ ఉండడానికి అది అధోముఖంగా ఉండడమే కారణమని అంటారు.

చాంచల్యం లేకుండా మనస్సును స్థిరంగా నిలపాలంటే — దాని పరిస్థితిలో మార్పు రావాలి అది అధోముఖంగా కాక ఊర్ధ్వముఖంగా ఉండాలి అది సులభసాధ్యం కాదు. గురువు శిష్యునియెడల వాత్సల్యంతో మనస్సును ఊర్ధ్వముఖంగా ఉండేటట్లు చేయడానికి పూనుకొని, తగిన మార్గాన్ని తెలియజేస్తాడు. అలా చెయ్యడమే 'ఉపదే'శానికి సరియైన అర్థమని తత్త్వజ్ఞుల ఆశయం.

ఎడతెగని అభ్యాసంవల్లనేగాని మరొక విధంగా మనస్సు ఆ స్థితికి రాదు.

మనస్సు ఊర్ధ్వముఖంగా ఉన్నట్లయితే అది విషయాలజోలికి పోదు నిర్విషయంగా ఉంటుంది.

నిర్విషయమైన మనస్సే బ్రహ్మానందాన్ని పొందగలదు

ఆ రీతిగా ఉపదేశం పొందజెయ్యడమే దీక్షను ఇవ్వడం.

ఆ పద్ధతి దృగ్దీక్ష, వాగ్దీక్ష, స్పర్శాదీక్ష అనే భేదాలనుబట్టి మూడు విధాలుగా ఉంటుంది.



''దొరబాబు''లో విజయశ్రీ, రమాప్రభ

స్కేటింగ్ మాష్టరుగా శోభన్

జగపతి పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో తలపెట్టిన ''మంచి మనుషులు'' చిత్రం షూటింగు ఫిబ్రవరి యిరవైన ప్రారంభ మవుతుంది. ఈ చిత్రంలో స్కేటింగ్ ఛాంపియన్‌గా శోభన్‌బాబు కొత్త తరహా పాత్రను పోషిస్తున్నారు. చిత్రం ఆద్యంతం స్కేటింగు దృశ్యాలకు ప్రాధాన్యత వుంటుంది. అతడు గాఢంగా ప్రేమించిన యువతి పాత్రను మంజుల పోషిస్తున్నది. వీళ్లిద్దరూ లైలా—మజ్ను లాంటి ప్రేమికులు

''ప్రేమకు అంతస్థులు అడ్డుగోడలు కావు'' అన్న సందేశాన్ని యిచ్చే కథ 'మంచి మనుషులు' ఈ కథకు ఆచార్య ఆత్రేయ కలం బలాన్ని, మహదేవన్ సంగీత సామర్థ్యాన్ని, వెంకటరత్నం ఛాయాగ్రహణ చాతుర్యాన్ని, కృష్ణారావు కళాకోవిదాన్ని, బాక్సాఫీస్ సూత్రాలను బాగా ఆకళింపు చేసుకొన్న వి. బి. రాజేంద్రప్రసాద్ తమకు తోడుగా తీసుకొన్నారు.

స్కేటింగును నేర్పడానికి ప్రతిరోజూ ఆలందూరు నుండి ఒక ప్రవీణుడు వచ్చి, నాయికా నాయకులకు పాఠాలు నేర్పుతున్నాడు.


అక్కినేని నేపాల్ ప్రయాణం

ఆంధ్రుల నెంబరు వన్ కథానాయకుడు మార్చి నెలంతా నేపాల్‌లో మకాం పెట్టబోతున్నారు ఎందుకో తెలుసా ?

ఫణి మాధవీ కంబైన్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''దొరబాబు'' చిత్రంలో కొంత భాగం నేపాల్‌లో షూటింగు జరపడానికి నిర్మాతలు రాజేంద్రప్రసాద్, సుబ్బారావులు నిర్ణయించారు. అక్కడ నాగేశ్వరరావు, మంజుల పాల్గొనే శృంగార దృశ్యాలను చిత్రీకరిస్తారట.

చంద్రకళ, మంజుల

''దొరబాబు''ను మంజుల తన చిలిపి చేష్టలతో, వలపుతలపులతో ఆకట్టుకుంటే, చంద్రకళ తన మమతానురాగాలతో బంధించివేసింది. ఒకరిది ప్రేయురాలి ప్రేమ, మరొకరిది రక్త సంబంధం. ఒకవైపు ప్రేయసితో ప్రేమకలాపాలను సాగిస్తూ, మరొకవైపు చెల్లెలి కాపురాన్ని సుఖమయం చేసిన వుదాత్త నాయకుని వేషం అక్కినేనిది. ఈ చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. చంద్రకళను నమ్మించి, వంచించిన మనిషిగా గిరిబాబు నటిస్తున్నాడు. ముఖ్య భూమికలను రాజబాబు, విజయశ్రీ, జగ్గయ్య, గుమ్మడి, రమాప్రభ ధరిస్తున్నారు. ఈ చిత్రంలో 75 దృశ్యాలు వుంటే, హీరో లేని సీను ఒకటికూడా లేదంటే నమ్మండి. ఈ చిత్రాన్ని మ్యూజికల్ హిట్ చెయ్యడానికి రాఘవులు చేస్తున్న కృషి ప్రశంసనీయం.



బంగారు కలలు

అన్నపూర్ణా పిక్చర్స్ ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మిస్తున్న ''బంగారు కలలు'' చిత్రం షూటింగు దాదాపు పూర్తయింది. ఇటీవల గోవాలో మూడు పాటలను చిత్రీకరించారు (నాగేశ్వరరావు, లక్ష్మిలపై) ఈ చిత్రంలో ప్రతి పాట ప్రజలనోట పదేపదే పలికితీరాలి అన్న భావంతో రాజేశ్వరరావు కసికొద్దీ మంచి బాణీలను సమకూర్చారు. 'విచిత్ర బంధం' తరువాత చిరంజీవి రామకృష్ణ వాయిస్‌కి ప్రజాదరణ లభించే చిత్రం 'బంగారు కలలు' ప్రసిద్ధ నవలా రచయిత్రి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన మరొక అపూర్వమైన కధ యిది. అముద్రితమైన యీ కధకు బహుముఖ ప్రజ్ఞావంతుడు దుక్కిపాటి మధుసూదనరావు యిచ్చిన సినిమా ట్రీట్‌మెంటు అమోఘంగా వుంది. ఈ చిత్రంలో ఎస్వీ రంగారావు తండ్రిగా, నాగేశ్వరరావు కుమారుడిగా నటిస్తున్నారు. అక్కినేని అర్ధాంగిగా లక్ష్మి నటిస్తున్న యీ చిత్రంలో వహీదా, సూర్యాకాంతం, మమత, కాంతారావు, రాజబాబు, సత్యనారాయణ, గిరిబాబు ముఖ్య పాత్రధారులు. అగ్రదర్శకుడు ఆదుర్తికి ఘనకీర్తిని తెచ్చిపెట్టే చిత్రం యిది. హీరో నాగేశ్వరరావుకు తన అభిమానులను ఆమందానంద భరితులను చేసే అద్భుతమైన పాత్ర ''బంగారు కలలు'' చిత్రంలో లభించింది. ఈ చిత్రంపై ప్రేక్షకులు ఎన్ని ఆశలైనా పెట్టుకోవచ్చు.

రాజా రాణి

ఇది చిత్రంపేరు కాదు. పద్మజామూవీస్ ప్రారంభించిన ''దీక్ష'' చిత్రంలో హీరో, హీరోయిన్లు ధరిస్తున్న పాత్రల పేర్లు. రాజాగా రామారావు, రాణిగా జమున నటిస్తున్నారు.

స్వయంకృషితో ఏదైనా సాధించవచ్చు అని నిరూపించిన కధానాయకుడిగా నటరత్న పాత్రను లిఖించారు కధకుడు ధర్మరాజు. ఈ కధకు ప్రత్యగాత్మ సంభాషణలు సమకూర్చారు. ఆయన రచించిన కొన్ని మాటలను పద్మజా ఆఫీసులో నిర్మాత కుటుంబరావు వినిపించారు. మాటలలో లాలిత్యం, ప్రతివాడికి అర్ధమయ్యే భాషాప్రభావం ప్రత్యగాత్మ కలంలోని ప్రత్యేకత అనిపించింది.

''దీక్ష'' నిర్మాత కుటుంబరావుకు దేశభక్తి మెండుగా వున్నదేమో. అందుకేనేమో ఆయన తన చిత్రాన్ని రిపబ్లిక్‌డేనాడు ఆరంభించారు. ఆగస్టు 15 న, స్వాతంత్ర్యం

''అందరూ దొంగలే''లో శోభన్‌బాబు, లక్ష్మి



సినిమా



''ధర్మా''లో రేఖ

వచ్చినరోజున తన చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.

''జగమేమాయ'' చిత్రంలో పనిమనిషి పాత్రను పోషించిన కె. విజయకు, దీక్ష చిత్రంలో రామారావు చెల్లెలి వేషం దొరికింది. ముఖ్యభూమికలను అంజలీదేవి, పుష్పకుమారి, రాజబాబు, ప్రభాకరరెడ్డి ధరిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రకాష్ ఛాయను, పెండ్యాల సంగీతాన్ని, కళాధర్ కళను నిర్వహిస్తున్నారు.

సీతారాముల వైభవం

శ్రీ లక్ష్మి కళామందిర్‌వారి రంగుల చిత్రం ''భద్రాచల సీతారామచంద్ర వైభవం'' తాలూకు పాటల రికార్డింగు ప్రారంభోత్సవం జెమినీ స్టూడియోలో జనవరి 16 న జరిగింది. సుప్రసిద్ధ దర్శకులు బి ఎన్. రెడ్డి, పి. పుల్లయ్యగారలు విచ్చేసి దర్శక — నిర్మాత తోట రామమోహనరావును ఆశీర్వదించారు.

మాస్టర్‌వేణు సంగీత దర్శకత్వంలో — ఘంటసాల పాడగా, జెమినీ కోటేశ్వరరావు ధ్వనిముద్రణ చేశారు. రఘువర సుప్రభాత శ్లోకములు మధురాతి మధురంగా ఎంతగా గానం చేశారో— ''ఇక్ష్వాకుల తిలక యికనైనా పలుకవా రామచంద్రా,'' అంత విషాదంగా, హృదయవిదారకంగా ఘంటసాల గానంచేశారు.

ఆంధ్రుల అభిమాన అగ్రశేణి నటీ — నటులు పాల్గొనే ఈ రంగులచిత్రం ఏప్రిల్‌లో విడుదల కానున్నది.

సుభాషిణి ఆర్ట్ పిక్చర్స్ !

జనవరి 19 న కె. హేమాంబరధరరావు తమ కొత్తచిత్రం షూటింగును ప్రసాద్ స్టుడియోలో ప్రారంబించారు. పూర్ణా కామరాజు షూటింగుకు అంకురార్పణ చేశారు. కథానాయికగా జమున నటిస్తున్న ఈ చిత్రానికి, మాదిరెడ్డి సులోచన విరచితమైన 'అంతం చూసిన అసూయ' నవల మూలం. ఈ నవలకు భమిడిపాటి మాటలను వ్రాశారు.

ఈ చిత్రంలో నాలుగుజంటలు ఉన్నాయి. కథానాయికతో జోడీగా నటించే వ్యక్తి ? మిగతా మూడుజంటలు కుదిరాయి కృష్ణంరాజు—భారతి, లక్ష్మి—చంద్రమోహన్; రాజబాబు — రమాప్రభ వీళ్లతోబాటు రాధాకుమారి, శ్రీరంజని, ప్రభాకరరెడ్డి, కాకరాల ముఖ్యపాత్రలను పోషిస్తున్నారు. ఈ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, శేఖర్—సింగ్ ఛాయను, బి. జి. కూర్పును, బి. ఎన్. కృష్ణ కళను, మహేంద్ర ప్రొడక్షన్ను చేపట్టారు. ''జనవరిలో ఆరంభమైన యీ చిత్రం షూటింగు జూన్‌కు పూర్తవుతుంది జులైనుండి ప్రారంభమయ్యే కొత్తచిత్రానికి కూడా కథ రెడీగావుంది'' అన్నారు దర్శక, నిర్మాత హేమాంబరధరరావు

జమునకు జోడీగా నటించే వ్యక్తి ? 'ముగ్గురు అమ్మాయిలు, ఛైర్‌మెన్ చలమయ్య చిత్రాల ద్వారా పరిచయం అవుతున్న సుధాకర్ అని పేరు మార్చుకొన్న రంగారావు అని నిర్మాత చెప్పారు.

నిర్మాతగా పంపిణీదారుడు !

నైజాంలో అలైడ్ ఫిలింస్ అనే పంపిణీ సంస్థ ఒకటుంది. ఆ సంస్థకు వై. క్రిష్టఫర్ అధినేత. ఆయన కిరణ్ ప్రొడక్షన్స్ పేరిట నిర్మాణ సంస్థను స్థాపించారు. ఆయనకు పార్టనర్‌గా హనుమంతరావు చేరారు 'మీనా' నిర్మాత పి వి రమణయ్య మద్దతు వీళ్లకు వున్నది.

'కిరణ్' అంటే తన పెద్దకుమార్తె పేరని, ఆమె హస్తవాసి చాలా మంచిదని, లందుకే తన సంస్థకు ఆ పేరు పెట్టానని, క్రిష్టఫర్ చెప్పారు ఈ సంస్థ తలపెట్టిన తొలి చిత్రంలో కథానాయకుడిగా కృష్ణ నటిస్తున్నారు. సంగీతాన్ని మహదేవన్, దర్శకత్వాన్ని పి చంద్రశేఖరరెడ్డి చేపట్టారు ప్రస్తుతం నవలల పఠనం జరుగుతూవుంది. మాకు నచ్చిన నవల దొరికిన తరువాతగాని యితర వివరాలను వెల్లడించలేము'' అన్నారు కిరణ్ సంస్థకు సలహాదారుడిగా వుంటున్న పి. వి. రమణయ్య.

''ఖైదీబాబాయ్ చిత్ర నిర్మాత బాబుల్‌నాథ్‌తో కలిసి చిత్రాన్ని ప్రారంభించాలనుకొన్న మేము, కారణాంతరాలవల్ల చెయ్యలేక

పోయాము. ఇప్పుడు రమణయ్య సహకారంతో ప్రారంభించాము'' అన్నారు క్రిష్టఫర్.



భరతనాట్యం

కలకత్తా ఖిద్దర్‌పూర్ ఆంధ్రసమితి ఆధ్వర్యాన సమితి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రామకృష్ణగారి కుమార్తె కుమారి సత్యవాణి అరంగేట్రం డిశంబరు 28న రవీంద్ర సరోవర్ స్టేడియం హాలులో జరిగినది. రసిక రంజని సభ అధ్యక్షులు శ్రీ కె కె అయ్యంగారు అధ్యక్షత వహించారు.

''తోడిరాగంలో రూపక తాళంలో అభినయించిన 'వర్ణం' అత్యద్భుతంగా వయసుకు మించిన ప్రతిభతో సత్యవాణి ప్రదర్శించిన'' దని అందరూ ప్రశంసించారు.

గోపాలకృష్ణా ప్రొడక్షన్స్!

కథానాయకుడు చిత్రం తరువాత నిర్మాత కె. గోపాలకృష్ణ మరొక వెరైటీ కథను ఎన్నుకొన్నారు.

కృష్ణ, జమున దంపతులుగా నటిస్తున్న ఈ చిత్రం షూటింగు ఫిబ్రవరి 17న ప్రారంభం. ఈ చిత్రానికి చక్రవర్తి సంగీతాన్ని, బి. ఎస్. కృష్ణ కళను, శ్రీహరి కూర్పును, వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను చేపట్టారు. 'కథానాయకుడు' దర్శకుడే (హేమాంబరధరరావు) దీనికి బాధ్యత స్వీకరించారు. భర్తను కంటికిరెప్పలా చూచుకునే భార్యగా జమున; భార్యను ముద్దుగా, మురిపెంగా చూచుకునే భర్తగా కృష్ణ నటిస్తున్నారు. వీళ్ల కుమారులుగా చంద్రమోహన్, ప్రేమకుమార్, కుమార్తెగా కె. విజయ నటిస్తున్నది. ముఖ్యపాత్రలను రేలంగి, రాజబాబు, ప్రభాకరరెడ్డి, మాడా, బాబురావు, రమాప్రభ, రాధాకుమారి, జయసుధ పోషిస్తున్నారు.

ఈ చిత్రం పూర్తికాగానే, నాగేశ్వరరావుతో ''మా ఇద్దరి కథ'' ప్రారంభమవుతుంది.

విశ్వామిత్రుడిగా రాజబాబు!

లావణ్య పిక్చర్స్ నిర్మిస్తున్న ''అనగనగా ఒక తండ్రి'' చిత్రంలో రాజబాబు విశ్వామిత్రుడి వేషంకూడా వెయ్యవలసివచ్చింది, కథ ప్రకారం. మేనకగా రమాప్రభ నటించింది. ఈ చిత్రాన్ని కథకుడు మహేష్ నిర్మిస్తున్నారు. అనగనగా ఒక తండ్రిగా గుమ్మడి నటిస్తున్న ఈ చిత్రానికి పి. ఎస్. రావు దర్శకుడు. గుమ్మడికి సావిత్రి, కృష్ణంరాజుకు భారతి, గిరిబాబుకు విజయలలిత జోడీగా నటిస్తున్నారు.

కొత్తవాళ్లు – పాతవాళ్లు

ఇది సినిమా పేరుకాదు. ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత ఏ. వి. సుబ్బారావు నిర్మించబోయే పదునాలుగవ చిత్రంలో కొత్త నటీనటులతోబాటు పాతవాళ్లుకూడా వుంటారని ఆయన చెప్పారు. ఆదివిష్ణు వ్రాసిన ''నీలాంటి ఒకరు'' కథకు సినిమాయోగం పట్టింది. ఈ చిత్రానికి ప్రత్యగాత్మ దర్శకుడు.

పి. ఏ. పి. అధినేతవలె, మరికొందరు కొత్తవాళ్లను యిరికించడానికి ప్రయత్నిస్తే, వీరవీగే కొందరి మనసులు మారవచ్చు.

రాజ ప్రభ రొమాన్సు

నందినీ ఫిలింస్‌వారి 'పండంటి సంసారం' చిత్రంలో రాజబాబు, రమాప్రభ విచిత్ర దంపతులుగా నటిస్తున్నారు. వారినడుమ



''ముగ్గురు అమ్మాయిలు''లో ఒక దృశ్యం >

సాగిన రొమాన్సుపై అప్పలాచార్య ఒక గమ్మత్తయిన పాట వ్రాశారు.

''కలవక కలవక కలిశాము
ప్రేమకడలిలో తడిశాము
వదలక వదలక యిద్దరమూ
కలిసీమెలిసీ వుందామూ''

అంటూ జానకి, బాలు పాడారు. ఈ చిత్రానికి కె. వి. మహదేవన్ సంగీతసారధి.

''పండంటి సంసారం'' చిత్రంలో బహుముఖ ప్రజ్ఞావంతురాలు భానుమతి తన నటనా వైదుష్యంతో ధనలక్ష్మి పాత్రకు పరిపూర్ణతను చేకూరుస్తున్నారు. కె. సుబ్బిరెడ్డి సమర్పించే ఈ చిత్రానికి పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు. ప్రధాన పాత్రలను గుమ్మడి, శ్రీధర్, అల్లురామలింగయ్య, సత్యనారాయణ, భారతి, మణిమాల పోషిస్తున్నారు. ఈ చిత్రానికి జె. ఏ. రామసుబ్బయ్య, నారాయణసుబ్బరాయుడు నిర్మాతలు.

పేకేటి నిర్ణయం !

మనం మరచిపోలేని హాస్యాన్ని చవిచూపించారు ఒకప్పుడు, యిప్పటి దర్శకుడు పేకేటి. శాంతి, దేవదాసు, వద్దంటే డబ్బు, చిరంజీవులు చిత్రాలలో పేకేటి చూపించిన వెరైటీ నటనకు నవ్వనివారున్నారా ? అలాంటి పేకేటి ఒక నటికి బంగారు భవిష్యత్తును సృష్టించడంకోసం, తనకున్న మార్కెట్టును మామ



''కోడె నాగు''లో రాజబాబు

సినిమా

కొనడం జరిగింది. అతడనుకొన్న విధంగా ఆమె ప్రజల అభిమాన నటి అయింది.

తను చేపట్టిన పనిలో విజయాన్ని పొందిన పేకేటికి మళ్ళీ నటుడవుదామన్న కోరిక పుదయించింది. తన కోరికను హీరో కృష్ణతో చెప్పడం, ఆయన సీతారామరాజు చిత్రంలో బ్రేకవ్‌దొర వేషం యివ్వడంకూడా జరిగింది. మున్ముందు మరిన్ని చిత్రాలలో నటించడానికి సిద్దంగా వున్నట్టు, పేకేటి ద్వారా తెలుసుకొన్నాను. నిర్ణయం ప్రకారం ఆచరించగలిగితే, పేకేటికి నటలోకంలో డ్యూటీ అధికమవుతుంది.

గారాల బుల్లోడు

నిర్మాత బొసంశెట్టి జగన్మోహనరావు రచించిన హాస్యరస ప్రధానమైన సాంఘిక కథను వెండితెర మీద కెక్కించాలనే సంకల్పంతో సర్వ సన్నాహాలతో సిద్దమైంది ప్రమీలా ఆర్ట్స పిక్చర్స్ అనే చిత్ర నిర్మాణ సంస్థ. ఈ చిత్రానికి ''గారాల బుల్లోడు'' అని పేరు పెట్టడం జరిగింది.

''కన్నె వయసు'' దర్శకుడు ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. బి. రామచంద్రరావు సమర్పణలో తయారు కానున్న ఈ చిత్రం అతిత్వరలో ప్రముఖ తారాగణంతో సెట్సు మీదకు వెళ్లనుంది.

ఝాన్సీలక్ష్మీబాయిగా జమున !

వీరనారి ఝాన్సీలక్ష్మీబాయిగా జమున నటించిన సన్నివేశాలను 'గౌరి'' చిత్రంలో చూచినప్పుడు నా ఒళ్ళు జలదరించింది. తన భర్తను పొట్టనబెట్టుకొన్న దుష్టత్రయాన్ని హతమార్చిన సన్నివేశాలలో జమున రుద్రకాళిగా సాక్షాత్కరించింది. శ్రీ వాణీ ఆర్ట్



''భక్త'' చిత్రం రికార్డింగ్ సమయంలో తీసిన ఫోటో చిత్రం



ఆమె సున్నితమైంది...ఆమె అర్థంకానిది...
ఆమె మృదువైంది, దృఢమైంది, సౌందర్యం
సంతరించుకున్నది...అందుకే ఆమె పరిపూర్ణ స్త్రీ...
పట్టువంటి టాల్క్...అనురాగ పూరితమైనది. మిమ్మల్ని అలరించేది. సరికొత్త సువాసనతో మిమ్మల్ని రంజింపచేసేది. అదే మీ వీయిల్ ఆఫ్ లౌ. హేలో వారు మాత్రమే సమర్పించగల్గేది. గాలిలో తేలియాడే సుఖానుభూతిని మీకు కల్గించేది. హేలో కోసమే ప్రత్యేకించిన సువాసనల శృంగారానుభూతిని అనుభవించండి. ప్రతి క్షణం మరువలేని మధురానుభూతిని కల్గించేందుకే. వీయిల్ ఆఫ్ లౌతో అలంకరించుకోండి. హేలో మాత్రమే వెదజల్లు సువాసన గల పన్నీటిజల్లు.
హేలో వీయిల్ ఆఫ్ లౌ టాల్క్
హేలో మాత్రమే వెదజల్లు
సువాసనలు...అనురాగ
వల్లరులు
ఆమెకోసమే
హేలో
వీయిల్ ఆఫ్ లౌ
టాల్క్
NEW
Halo
VEIL OF LOVE
TALC

HT.G.I.TL (R)



"పండంటి సంపారం"లో ఒక సన్నివేశం

కంబైన్స్ నిర్మించిన "గౌరి" చిత్రంలో జమున అల్లరి చేసే పల్లెపడుచుగాను, సినిమా నటి శోభాదేవిగాను ద్విపాత్రాభినయం చేసింది. కృష్ణ నాయకుడు. ఎన్. వి. సుబ్బరాజు నిర్మించిన యీ చిత్రానికి పి. సి. రెడ్డి దర్శకుడు.

పద్మనాభం కొత్త చిత్రం

ఆంధ్రుల అభిమాన హాస్యనటుడు పద్మనాభం దర్శకత్వంలో "సంఘం మారాలి" అనే సంచలన చిత్రం నిర్మితమౌతూంది. ఈ చిత్రానికి అతని కుమారుడు మురళి నిర్మాత. మద్రాసులో ప్రదర్శింపబడుతున్న జెమినీ సర్కస్ లోపల షూటింగు ఆరంభమైంది. సర్కస్‌లో ప్రారంభమైన షూటింగులో పద్మనాభం, విజయలలిత పాల్గొని నటించారు.

సినిమా

పద్మనాభం దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లేను పాలగుమ్మి పద్మరాజు, మాటలను మోదుకూరి జాన్సన్ వ్రాశారు. కోదండపాణి సంగీత సారధి.

పద్మనాభం, విజయలలిత ప్రధాన పాత్రలను పోషిస్తున్న ఈ చిత్రంలో ప్రభాకరరెడ్డి, ధూళిపాళ, త్యాగరాజు, రావి కొండలరావు, మాడా వెంకటేశ్వరరావు ముస్నగువారు నటిస్తున్నారు.

గాలిపటాలు

అనిల్ ఆర్ట్స్ నిర్మించిన "గాలిపటాలు" చిత్రం తాతినేని ప్రకాశరావుకు మరొక కిరీటాన్ని ఆర్జించి పెడుతుంది. ఉదాత్తమైన కథ, వున్నతమైన నటన, వుత్కృష్టమైన సంభాషణలు వుంటే వుత్తమోత్తము అయిన ఫలితం వుత్పన్నం గాకుండా వుంటుందా ?


"గాలిపటాలు" చిత్రంలో కృష్ణ ధరించిన పాత్ర ప్రేక్షకుల ఆదరణని పొందుతుంది. మంచితనం, మమకారం నిండిన మంచి మనిషి. తనేమో, తన పనేమో చూసుకునే వుత్తముడు. పాత్ర పేరు సత్యం. పేరుకు దగ్గ సుగుణాలు వున్న వున్నతమైన వ్యక్తి ఈ పాత్రను కృష్ణ ప్రతిభావంతంగా పోషించారు. ఈ చిత్రంలో రంగారావు, జగ్గయ్య, గుమ్మడి, అల్లు రామలింగయ్య, రాజనాల, పద్మనాభం, విజయనిర్మల, సావిత్రి, శ్రీవిద్య, మంజుభార్గవి, మిక్కిలినేని ముఖ్య పాత్రలను పోషించారు. కథను, సినిమా అనుకరణను, దర్శకత్వాన్ని తాతినేని ప్రకాశరావు నిర్వహించారు. సంగీతాన్ని చలపతిరావు, సంభాషణలను భమిడిపాటి సమకూర్చారు.

ఆడపిల్లల తండ్రి

పెళ్లిళ్ల పేరయ్యగా రావికొండలరావు నటిస్తున్న చిత్రానికి వాసు కథను, దర్శకత్వాన్ని చేపట్టి "ఆడపిల్లల తండ్రి" చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో నాగభూషణం టైటిల్ రోల్‌ను పోషిస్తున్నారు. నలుగురు ఆడపిల్లలను కన్న తండ్రిగా, వాళ్ల శ్రేయస్సును, సంతోషాన్ని కాంక్షించే బరువు మనిషిగా నాగభూషణం సింపతీ పాత్రను ధరించడం ఈ చిత్రంలోని ప్రత్యేకత.

—శ్రీనివాస్

తిరుపతి శ్రీ వెంకటేశ్వరా నాటక కళా పరిషత్తులో ప్రదర్శింప బడిన "ఈ జనానికో దణ్ణం" నాటకంలో ఉత్తమ నటుడిగా ప్రథమ బహుమతి పొందిన శ్రీ ఎ. సి. రాజా



బస్ ప్రయాణం

(23 వ పేజీ తరువాయి)

పోసుకుంటూ బస్ పైకెక్కి ఉడెన్ బాక్సెస్ క్రిందికి దించాడు. సర్కారుజిల్లా ఆయన సాయంజేశాడు. కడప బండి పైన జేర్చాడు. కడప బండి డ్రైవర్ బండిని స్టార్టింగులో పెట్టాడు. జనమంతా సర్దుకున్నారు.

బట్టతలాయన "రండి సార్! మీకు సీటు దొరకదు. స్టాండింగు అయిపోతారు" అన్నాడు హేమరాజ్‌తో.

"నా లగేజి ఇంకా కొంచెం ఆ బస్‌లో ఉండిపోయిందండీ! వెంటనే తీసుకొస్తాను" కండక్టర్‌తో చెప్పి అనంతపురం బస్‌వైపు పరుగెత్తాడు హేమరాజ్.

అనంతపురం బస్సులోకి దూరేటప్పటికి ఒక ప్రళయమైంది. ప్యాసెంజెర్లు కిక్కిరిసిపొయ్యారు. బ్రీఫ్‌కేస్, సూట్‌కేస్ జనాన్ని తప్పించి బయటికి లాగాడు. కడప పొయ్యే బస్ కదిలింది. సూట్‌కేస్ బస్‌లోనుండి లాక్కోడానికి తన్నుకలాడుతున్నాడు. కడప బస్ బయలుదేరిపోయింది డౌన్‌లో.

"డ్రైవర్! డ్రైవర్!" కేకలేస్తూ పరుగెత్తాడు హేమరాజ్. ఒక చేతిలో బ్రీఫ్‌కేస్, ఇంకో చేతిలో సూట్‌కేస్. బస్సు రెండు మలుపులు తిరిగిపొయ్యిందప్పటికే.

రొప్పుకుంటూ వెనుదిరిగి అనంతపురం బస్ దగ్గరికి వచ్చాడు మళ్లీ. ఆ బస్‌గూడా స్టార్టయింది. బస్‌కు అడ్డంగా నిల్చుని చేతుల్లోని సామానుతోనే పైకెత్తి కేకేసి నిలిపేశాడు బస్సుని.

"ఏంకావాలిసార్ మీకు!" కండెక్టర్ లందుకున్నాడు. "నేనీ బస్సులోనే కదటయ్యా వస్తున్నాను. కడప బస్‌లోకి నా లగేజి కొంత మార్చాను ఈ కేస్‌లు ఇక్కడినుండి తీసుకొని పొయ్యేటప్పటికి వాడు బస్ స్టార్ట్‌చేసి వెళ్లిపొయ్యాడు. నే నెలా పోవాలి మరి. ఆ బస్‌లో పోయిన నా లగేజి ఏంకాను?" అరిచేశాడు హేమరాజ్. గొంతు బొంగురు పొయ్యింది.

"మరిప్పుడేం జేస్తారు సార్? మా కడప డిపో మేనేజర్‌కి రిపోర్టు ఇవ్వండి సార్!" బెల్ నొక్కాడు కండెక్టర్. డ్రైవర్ బస్ స్టార్టుచేశాడు. మళ్లీ బస్‌కు అడ్డంవెళ్లాడు హేమరాజ్.

"రిపోర్టుమాట దేవుడెరుగు. నన్నీ బస్‌లో అనంతపురం చేర్పండి మళ్లీ" అడిగాడు హేమరాజ్.

"మీరు పోవలసింది కడపకుకదు సార్" డ్రైవర్ అన్నాడు. అది వ్యంగ్యం అనుకుంటే ఒళ్లు మండిపోతుంది ఎవరికైనా. అమాయకత్వం అనుకుంటే నవ్వడంకంటె చెయ్యగలిగిందేమీ వుండదు.

చిరాకు ముంచుకొచ్చింది హేమరాజ్‌కి. "జోక్ చేస్తున్నావా!" కళ్లెర్రజేసి అన్నాడు డ్రైవర్‌తో.

"ఏంటిభయ్ సార్‌తో మాటలు...యిప్పటికే లేటయిపోయింది ... రండి సార్! కూర్చోండి సర్దుకొనిపోదాం." కండెక్టర్ జాలిజూపాడు. అప్పటికదే పెద్ద మెహర్బానీ.

హేమరాజ్‌కు స్టాండింగే మిగిలింది. బస్సు ఎక్కడెక్కడ ఆగిందో, ఎప్పుడు చేరిందో హేమరాజ్‌కి గమనించడానికికూడా అవకాశంలేదు. గుంపులో నక్కిపోయాడు.

అనంతపురం కడప ఎక్స్‌ప్రెస్ బస్ మధ్యాహ్నం మూడుగంటలకు అనంతపురం బస్టాండు వదలి, కదిరి ఘాట్‌రోడ్‌లో ప్యాసెంజర్లను ఎక్స్‌చేంజిచేసి, వెనక్కుతిరిగి మళ్లీ రాత్రి మూడుగంటలకు అనంతపురం చేరింది

మరునాడు ఉదయం హేమరాజ్ అనంతపురం ఆర్. టి. సి. బస్ డిపోకి వెళ్లాడు. డిపో మేనేజర్‌కి లగేజి రికవరీకి కంప్లైంట్ వ్రాసియిచ్చాడు.

అన్నిటికంటె ఆశ్చర్యం బస్సులు ఎక్స్‌ఛేంజి అయిన విషయం డిపో మేనేజర్‌కు తెలియనే తెలియదు.

"ఆల్‌రైట్‌సార్! మీ కంప్లైంటు కడప డిపో మేనేజర్‌కు పంపుతాను. ఎంక్వయిరీకి మిమ్మల్ని పిలుస్తారు." అనంతపురం డిపో మేనేజరిచ్చిన సమాధానం.

నెలరోజుల తర్వాతమాట. కడప డిపో మేనేజర్‌నుండి ఉత్తరం వచ్చింది. హేమరాజ్ ఎంక్వయిరీకి వెళ్లాడు.


ఎంక్వయిరీలో తేలిన విషయం. రెండు బస్సుల డ్రైవర్లూ, కండెక్టర్లూ, ఉమ్మడిగా విడివిడిగా యిచ్చిన స్టేట్‌మెంట్లు "అసలీ హేమరాజ్ ఎవరో మాకు తెలియనే తెలియదు. ఆరోజు బస్సులో ఆయన్ను మేము చూడనేలేదు. ఉడెన్‌బాక్సెస్ ఏవీ బస్సుపైన లేవు" కేసు తేలిపోయింది.

హేమరాజ్‌కి సాక్ష్యంలేదు సర్కారుజిల్లా ఆయన పేరు తనకు తెలియదు సిగరెట్‌పొగ మనిషి ఊరు తను అడగలేదు బట్టతలాయన అడ్రసు తను కనుక్కోలేదు అడ్వాన్సు బుకింగ్‌లో తన పేరు వ్రాయలేదు

కడప డిపో మేనేజర్ సలహా యిచ్చాడు "ఇలాంటి విషయాల్లో ఎవరికివారే జాగ్రత్తగా వుండాలిసార్! ఇప్పుడేమైందో చూడండి ... ఎవ్వరూ ఏమీ చేయలేకపొయ్యాం."

హేమరాజ్‌కి నీరసం వచ్చేసింది. కాళ్లీడ్చుకుంటూ వచ్చి హైదరాబాద్ ఆర్. టి. సి. డీలక్స్ ఎక్స్‌ప్రెస్ ఎక్కాడు.

ఎదురుగా విన్డ్ స్క్రీన్‌కు పైభాగంలో, డ్రైవర్ సీటుకు ఎదురుగా వ్రాసిన మాటలు వెక్కిరిస్తూ కన్పించాయి "ప్రయాణీకుల సామానులకు బస్సువారు బాధ్యులుకారు."



ఆచారమూ – ఫ్యాషన్

ఎల్. మాలకొండయ్య

నాటివారిని అనుకరించడం ఆచారం!
నేటివారిని అనుసరించడం ఫ్యాషన్!
ఆచారానికీ ఫ్యాషన్‌కీ తేడా నాడూ—నేడే!
ఒకనాడు పొడుగాటి జుట్టులు!
తరువాత పొట్టి కత్తిరింపులు!!
అటుపైని తలలు బోడిగుండ్లు!!
తిరిగీ పొట్టి, మళ్లీ పొడుగు ఆపైని బోడి!
అలాగే ఒంటికి బట్టలు



నేలపై చెత్త ఊడ్చే చీరలు ఎక్కాయి కాళ్ల
నిచ్చెనమెట్లు
గిలకలు దాటి మోకాళ్లపైకి
ముంజేతుల క్రిందకున్న రవికెలు
నింగిని తిలకిస్తూ భుజాల పైకెక్కాయి
ఎవరెష్టును గెలిచినంత గర్వంతో
బొడ్డుపైనున్న చీరకట్టులు
పతనమై పోతున్నాయి!
అజంతా సుందరులతో పోటీచేస్తూ
అడుగు ముందుకు వేయలేనంత
క్రిందకు వెళ్లి ఆగాయి!
మగవారి దుస్తులు మగువల మించాయి
రంగు రంగుల చొక్కాలు
రవికలో, చీరలో తెలియని 'గురూ' షర్టులు
అవసరానికి విప్పుకోవడానికి వీలుగాని



గొట్టాం పాంట్లు అబ్బాయిలకు
విప్పుకోవడాని కేమీ మిగలని
మినీడ్రెస్సులు అమ్మాయిలకు
తిండిలో, నడకలో ప్రేమలో, ప్రణయంలో
తిన్నగా అన్నిట్లో ఫ్యాషన్‌లే!
అవి నేర్వనివాళ్లు
ఎందుకూ కొరగాని ఆచారపరులు!
అవన్నీ నేర్చినవాళ్లు
నవనాగరిక శిఖామణులు!
నేటి ఆచారమే నిన్నటి ఫ్యాషన్!
నేటి ఫ్యాషనే రేపటి ఆచారం! ★

యువతరం

ప్రస్తుతం కాకినాడలో అయిదవ సంవత్సరం 'మెడిసిన్' చదూకుంటున్న సైన్సు గ్రాడ్యుయేట్ వై. దివాకరరావుకి సాహిత్య సంగీత రంగస్థలాది లలిత కళాప్రక్రియలలో ప్రవేశం వుంది. ఈ అభినివేశాన్ని రుజూ చేస్తూ అనేక బహూమతులు, ప్రశంసలు చూరగొన్నాడు కూడా... కాని తన అసలు 'హాబీ' పాటలు 'పాడటం' అంటాడు. నాటకాల పరిషత్‌లలో 'కప్' లు, పెద్దమనుషుల ముందు లలితగాన కచేరీలు చేసి మెప్పు పొందిన యీ యువకుడు — చురుకుగా, చలాకీగా వుంటూ ఆరోగ్యకరమైన అలవాట్లు చాలా చేసుకుంటూనే ఒకసారి మహాబలిపురంలో నిజం హిప్పీలను చూశాడు. కొంచెం ఫ్రెండ్‌షిప్ చేసి కాస్త 'ఎల్. ఎస్. డి' ని "చవి" చూశాడు! 'బాగుంది' ట — అయితే నాకేమీ వ్యసనాల్లేవు... నో... నాట్ యీవిన్ స్మోకింగ్" అన్నాడు!

పత్రికలకు రాశాడు. సినిమా తారల యింటర్వ్యూలు చేశాడు — కాని రాజకీయాలు ముఖ్యంగా విద్యార్థుల 'పవిత్రత' ను కలుషితం చేసే రాజకీయాలు అంటే మాత్రం అతనికి "అసహ్యం."

'బాపూ' వల్ల బొమ్మలు గీయటం అబ్బింది. ఆ 'బాపూ' బొమ్మల ప్రదర్శనలు



చాలా ఏర్పాటు చేశాడు. మాటకారి కూడా. 'రఫీ, లత'లను అభిమానిస్తాడు. బాలసుబ్రహ్మణ్యం పాటలంటే తను చెవి కోసుకుంటాడన్న సంగతి — బాలసుబ్రహ్మణ్యానికి కూడా తెల్సుట! [సాహిత్య సంగీతకారులు చాలమందితో చెలిమి గల కుర్రాడు.]


లలితకళలమీద అపారమైన మక్కువగల ఈ యువకుని కథలు '66 లోనే "మల్లెలు" అనే పేరిట పుస్తకంగా వెలువడ్డాయి— "ది మంజులా ఆర్ట్సు అకాడమీ" స్థాపించాడు — చదూకుంటూనే లలితకళా యాత్రలు చేశాడు—కాని '67 లో దురదృష్ట వశాత్తు 'సింగర్స్‌నాడ్యూల్' అనే స్వర పేటికవ్యాధి వచ్చి 'పాటలు' కొన్ని సంవత్సరాలపాటు పాడలేకుండా వినాడు. అయితేనేం భవిష్యత్‌మీద 'బంగారుకలలు'న్న గట్టివాడు. డాక్టర్ అవటమేకాదు — భార్యాభర్తలిద్దరూ డాక్టర్ లయితే — ఆ వృత్తిలో పరస్పర దోహదం వుంటుందన్న అభిప్రాయం గలవాడు. ప్రేమ వ్యవహారం? అంటే యిలా అన్నాడు "మనం ప్రేమించిన అమ్మాయికన్నా మనల్ని ప్రేమించిన అమ్మాయికే ఎక్కువ విలువనిస్తాను. అలాంటి అమ్మాయి దొరికే వరకూ [అంటే అన్వేషిస్తున్నాడన్న మాటేగా] హృదయాన్ని అద్దెకు యివ్వనన్నాడు. "మూగమనసులు," "లవ్ స్టోరీ," "ఆనంద్" అన్న సినిమాలు ఒకటికన్నా ఎక్కువసార్లు చూసిన ఈ వర్ధమాన రచయిత, నటుడు గాయకుడు మరియు భవిష్యత్ వైద్యునికి పారిస్‌కీ డిస్నిలాండ్‌కి ఎలాగైనా, వెళ్లి తీరాలన్న పట్టుదలవుందని చెప్పాడు. అవి తీరాలనే ఆశీర్వదించాలికాని మరో కోరిక వుందిట. సత్యజిత్‌రాయ్ "బ్రెయిన్" [అంటే మస్తిష్కమేనా?] డిసెక్ట్‌చేసి దాని స్పెషాలిటీ తెలుసుకోవాలనుందిట! [దీని సంగతి మర్చిపోమంటే ఎలా వుంటుంది?]

రంగురంగుల కలాలతో చక్కని అక్షరాలు రాసే వై. దివాకర్ డాక్టరైతే ఒక సౌలభ్యం వుంది... పేషంట్స్ ప్రిస్క్రిప్షన్ చదివించడానికి మెడికల్ షాపుల "గుమ్మాలు" ఎక్కి దిగీ చేయనక్కరలేదు. "జీవితరంగంమీద చాలా బిజీ ఆర్టిస్ట్" కాగల యితను "బాంగోస్" వాయించగలనన్నాడు. "మే గాడ్ బ్లెస్ హిమ్ విత్ హిస్ 'స్వీట్ వాయిస్' బ్యాక్."

[వీరాజీ]

ప్రత్యేక కాఫీ వైభవం విస్తరిస్తోంది

దక్షిణ దేశంలో కాఫీ త్రాగే
వారందరూ రికరి ప్రత్యేక రుచిని
ఆస్వాదించడం మొదలుపెట్టారు,
సమృద్ధిగా సంతృప్తినిచ్చే రికరి. ఈ
రోజే విశిష్టమైన కాఫీ రుచిని చూడండి.
మీరూ ఎంతో ఇష్టపడతారు.



రికరి.
ఇన్‌స్టెంట్


ACIL-RIC-73-4 Tel.

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

ఆ రోజు విశ్వనాధంగారి యిల్లంతా హడావిడిగా వుంది. విశ్వనాధం గారింటిలాంటి యిళ్ళన్నీ అలాటి రోజున హడా విడిగానే వుంటవి! ఆ రోజు తెల్లవారిన దగ్గిరనుంచి పంపులు "రానా? పోనా?" అన్నట్లుగా వున్నాయి!

ఆశయాలు

టి. విజయలక్ష్మి



పదిమందికుటుంబంగల వారింట్లో ఆ పరిస్థితులలో ఆ యిల్లు చూడాలి. చిన్న పిల్లలు, ఆడ్ద రూ స్నానాలకని, నీళ్ళదొడ్లోకి వచ్చి గొడవ చేస్తున్నారు.

విశ్వనాధంగారు పనీ పాటాలేకుండా కూర్చుంటున్నా, లైట్రుకు అన్ని పనులూ తెమిలిపోవాలి ఆయన మరీ చికాకు పడిపోతున్నారు "వెధవ పంపు నాల్గు కుటుంబాలకూ ఒకటేను. యిబ్బందిగా వుంటుంది కనుక కాస్త మంచి సపరేటు పోర్షను చూడమని నెత్తీనోరు కొట్టుకు చెప్పాను. విన్నాడా? తీసుకొచ్చి ఈ నరక కూపంలో పడేశాడు" అని కొడుకుమీద విసుక్కుంటూన్నారు.

మామగారి సాధింపులు వినలేని శాంతమ్మ, త్రాగటానికని వుంచుకున్న నీళ్లు తెచ్చి మామగారి స్నానాలకు యిచ్చింది ఇంటి యజమాని విశ్వనాధం గారన్న పేరేకాని, కుటుంబాన్నంతా పోషించేది ఆయన కొడుకు నరహరే

ఆయన చేసేది ఒక చిన్న ఉద్యోగం. దాని మీద వచ్చేది తక్కువ ఇంట్లో తినేవాళ్ళెక్కువ. పైన సంపాదనకు అనువయిన ఉద్యోగమే అయినా, సంపాదించుకునేధైర్యం లేకపోవటంవల్ల ఆ విషయానికి దూరంగానే వుంటాడు. లంచం తీసుకూడదనే ఆశయం లేకపోయినా, ఖర్మచాలక పట్టుబడితే, తన కుటుంబం వీధిపాలవుతుందేమో నన్న భయంతో ఆశయాలనే బురఖా వేసుకుని లెక్చర్లు దంచుతూంటాడు.

విశ్వనాధంగారు మాత్రం అందినంత వరకు జుర్రుకునే రకం. ఆయన కొడుక్కి ఎన్నోరకాల బోధలు చేసి చూచారు కాని, ఏ మాత్రం ప్రయోజనం లేకపోయింది. ఆయన ఒకప్పుడు జమిందారు గవర్నమెంటు వారి పుణ్యమా అని 'జమీ'లు అన్నీ పోయాయి. మిగిలింది కాస్త విందులు వినోదాలకు హారతి కర్పూరంలా హరించుకు పోయింది. యిప్పుడు ఆయనకు మిగిలిన ఆస్తి తన భార్యా, ముగ్గురు కూతుళ్ళూ. వాళ్లంతా కూడా పెద్దవాడైన కొడుకుమీద ఆధారపడి జీవించే వాళ్లే!

ఇంట్లో అంత హడావిడిగావున్నా, నరహరి బయటకు రాకపోవటానికి కారణం తండ్రే. తండ్రన్నా, ఆయన లెక్చరులన్నా భయం! అందువల్ల సాధ్యమైనంతవరకూ తండ్రిని తప్పుకు తిరుగుతూ వుంటాడు విశ్వనాధం గారు తాను బాగా బతికిన రోజుల్లో నరహరిని జమీందారు బిడ్డలాగానే చూచారు. కోరిందల్లా కొని పెడుతూ చాలా అల్లారు ముద్దుగా పెంచారు తరువాత పెద్ద కూతురు పేరు లలిత పేరు లలితంగానే వుంటుంది కాని ఆ అమ్మాయికి కోపం వచ్చిందీ అంటే ముందూ వెనకా చూడదు పెద్దా చిన్నా భేదం లేకుండా వాళ్ళ మొహం పగిలేటట్లు సమాధానాలు చెపుతుంది అందుకనే విశ్వనాధంగారిక్కి ఆపిల్లంటే భయం ఆయన బాగా బతికినరోజుల్లో ఆ పిల్లకు మంచిసంబంధమే చూచి పెళ్లి చేసాడు. విధి వక్రించటం వల్ల ఆమె భర్త పోయి పుట్టింటికి చేరుకుంది. తరువాత అమ్మాయి ప్రవీణ. ప్రతి సంవత్సరం ఫస్టు క్లాసులో పాసవుతూ, ఆడ దానికి చదువెందుకే అనే తండ్రి సాధింపులకు తల ఒంచుతూ, స్కాలర్ షిప్పులు సంపాదిం

చుతూ, బి యస్‌సి లోకి వచ్చింది తరువాత పిల్ల వనజాక్షి రేపో మాపో పమి[illegible] వేసే ట్లుంది తండ్రంటే బయమే కాని యింకా ఎవరన్నా లెక్క చేయదు ఆపిల్లకు చదువక్కర లేదు తల్లీ వదినా, ఆరునెలల నుంచీ ఎమి టలు వేయించాలని చూస్తున్నారు కాని వింటేనా? బ్రైముకి భోజనం, డిటెక్టివ్ సాహిత్యం వుంటే చాలు

ఇక విశ్వనాధంగారి భార్య తులశమ్మగారికి యీ ప్రాపంచిక విషయాలు ఏమీ అక్కర లేదు తనూ తన పూజలూ పునస్కారాలూ యిది ఉన్నదనిగానీ, అది లేదని కానీ ఆవిడకు ఏమీ పట్టవు టైముకి భోజనం వుంటే చాలు, మహాయిల్లాలు యిక కోడలు శాంతమ్మ అచ్చం శాంత స్వరూపమే తెల్లవారు ఝామున నాలుగు గంటలకు లేస్తే, రాత్రి పదిగంటల వరకూ వంచిన నడుం ఎత్తకుండా పని చేస్తున్నా, ఏ నాడూ విసుక్కుంటం కానీ, పన్నెత్తి మాట అంటం కానీ ఏమీ వుండదు ఆ యిల్లు అలా వుందంటే, అంతా ఆవిడ వలనే

ఆదివారం ప్రతిసారీ అందరూ బద్ధకంతో ఆలస్యంగా లేస్తారు నీళ్లతో యిబ్బంది అని అందర్కీ తెలిసినా, అంతా ఇంతే అంత ఎంత హడావిడిగా వున్నా, తులశమ్మగారి పూజలు మాత్రం బాగానే అయిపోతున్నాయి శాంతమ్మగారి వంటకూడా అయిపోయింది వుంది శాంతమ్మగారు మాత్రం యింట్లో వున్న అన్ని పాత్రలలోకీ నీరుపట్టి వుంచింది ఏం లాభం ఇంతమంది వున్న ఇంట్లో, ఆ నీళ్లు ఎంత సేపని వుంటాయి మామూలుగ త్రాగటానికని వుంచిన నీళ్లుకూడా అయిపోవ టంతో బిందె తీసుకుని పంపు దగ్గరకు వెళ్ళింది నీళ్ళు పట్టటానికని పంపు దగ్గర రద్దీ ఎక్కువగా వుంది పంపులోంచి నీళ్ళు చుక్కలు చుక్కలుగా వస్తున్నాయి [illegible] వున్నవి శాంతమ్మ పంపు దగ్గర కొచ్చేసరికి పరిస్థితి అది ఇంక చేసేదిలేక ప్రక్కయింటి వారివద్ద ఒక బిందెడు నీళ్ళు తీసుకుని పని జరుపుకుంది

అంతకు ముందురోజే తనకు అరియర్స్ తాలూకు డబ్బు నాలుగైదు వందలు వచ్చే టట్లున్నాయని, నరహరి తండ్రితో చెప్పే టప్పటికి, యింకో నాలుగైదు వందలు అప్పు చేసి తనకొక గుర్రపు బండీ కొనమని కొడుక్కు చెప్పాడు పిల్లలను స్కూళ్లకు తీసుకవెళటానికీ, తను ఎక్కడకన్నా వెళ్లాలంటే వీలుగా వుంటుందనీ ఆయన వుద్దేశ్యం భార్యని అడిగితే అందరికీ బట్టలు తెమ్మంది తల్లిని అడిగితే తనను యాత్రలకు పంప మంది పెద్దచెల్లెలి నడిగితే, కుట్టుమిషను కొనమంది ఎందుకంటే ప్రస్తుతము ఆవిడ కుట్టే బట్టలు ప్రక్క యింటివారి మిషను మీద కుడుతూవుంది వారు మిషను యిచ్చి నందుకుగాను వార్కి ఊరికే వారి బట్టలు కుట్టిపెట్టాలి ఒకళ్ల మిషనుమీద ఎంత కాలం ఆధారపడాలన్నది ఆవిడ ఉద్దేశ్యం చిన్న చెల్లెలుకూడ అందరికీ బట్టలే కొన మంది ఆఖరి చెల్లెలు రేడియో కొనమంది తన పిల్లలిద్దరినీ అడిగితే బిస్కట్లు, చాక్లెట్లు కొనిపెట్టమని అడిగారు ఆ రోజు భోజనాల దగ్గ ఈ విషయమే చర్చకు వచ్చింది విశ్వనాధంగారి కోర్కెను అందరూ ఏక గ్రీవంగా తిరస్కరించారు తల్లి కోర్కెకూడ అంతే అయింది అసలే యిబ్బందులలో వుంటే యాత్రలేమిటని విశ్వనాధం గారన్నారు విశ్వనాధంగారి కోర్కె తిరస్కరించబడిందని ఆయనకు కోపంవచ్చి భోజనంకూడ పూర్తిగా చెయకుండా లేచి వెళ్ళిపోయారు

ఇంక ఆఖరి చెల్లెలి రేడియో కూడా కాన్సిలు అయిపోయింది కుటుంబ పరిస్థితిని బట్టి పెద్ద చెల్లెలుకు కుట్టుమిషను వాయిదాల పద్ధతిపై తీసుకుంటానని చెప్పాడు అనుకున్న అరియర్సు నెల తిరిగిపోయినా రాలేదు అనుకున్న మిషను మాత్రం వచ్చే సింది ఒక యాభై రూపాయలు అప్పుచేసి కట్టేసి నెలకింత చొప్పున తీరుస్తానని చెప్పి మిషను తీసుకవచ్చాడు [illegible] విధంగా మూడు నెలలు గిర్రున తిరిగిపోయాయి అరియర్సు మాత్రం రాలేదు మరునెల వస్తాయని తెలిసింది ఎవరికి చెప్పకూడదు [illegible] వచ్చాకనే అందర్కి తీసుకునే బట్టలు కొనా లని అనుకున్నాడు నరహరి [illegible] విధంగ మరునాడే అరియర్సు వచ్చాయి [illegible] మిషను కొన్నప్పుడు చేసిన అప్పు, [illegible] రెండు నెలల నుంచి కట్టాల్సిన వాయిదాల డబ్బు చిల్లర మల్లర బాకీలు తీర్చిపోను, అనుకున్న దానికన్నా [illegible] ఎక్కువగానే అంటే షుమారు రూ 200 లు చేతిలోకి వచ్చింది షుమారుగా రెండు వందల రూపాయలు ఖర్చుపెట్టి పిల్లలకు [illegible] బిస్కట్లు తెచ్చాడు

ఇంటికి వచ్చేసరికి, ఇంటి వాతావరణం చూసేసర్కి నరహరికి చెమటలు పోశాయి ఇంట్లో అందరూ పండగలాగా వున్నారు డాక్టరుగారు అప్పుడే వచ్చి వున్నారు నరహరి [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] నిు వున్నవి [illegible] [illegible], [illegible] మైన ఆహారం యివ్వాల [illegible] వయింలేదు

కా ల నా ళి క

— కొడిమెల శ్రీరామమూర్తి

ఇదే మీకు మా ఆహ్వానం!
ఆదివారం అర్ధరాత్రి
[illegible] గంటలు
[illegible]
[illegible]
[illegible]
ఎర్రకోట వద్దకు!
అక్కడే [illegible] చేస్తున్నాం,
[illegible] ఉదే, [illegible]
మన చరిత్ర సర్వస్వం
ఎంచక్కా పూస గుచ్చినట్లు వ్రాయించాం!
భావితరాల వారు చదువుకుని
బాగుపడడం కోసం!
అవినీతి చేసే
దిగంబర నృత్యాన్ని
కళ్లకు కట్టేలా చిత్రించావా?
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] వ్రాయించావా?
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible]
[illegible] వ్రాయించావా?
అని అడక్కండి!
అందులో చరిత్ర
[illegible]
[illegible]
[illegible]
[illegible]

అరియర్స్

అని చెప్తూ తన ఫీజు ఐదురూపాయలు ఒక రూపాయి రిక్షాకు వసూలుచేసుకుని వెళ్ళిపోయాడు

కాలచక్రం గంతులు వేస్తూ ముందుకు పోతూంది ఆ రోజుకి అరియర్సు వచ్చి నెల అయినా తను యింట్లో ఎవ్వరికీ యీ సంగతి చెప్పనేలేదు వచ్చిన కొద్ది సొమ్ము తండ్రి మందులకూ, డాక్టరు ఫీజులకూ సరిపోయింది కాని తండ్రి ఆరోగ్యమే సరిలేదు తండ్రికి పక్షవాతం కాలుకీ, చేతికీ వచ్చింది తులశమ్మగారు, విశ్వనాథంగారూ రిక్షాలో హాస్పిటలుకి వెళ్ళారు భర్తకు జబ్బు చేసినప్పటినుండీ, మాధవ సేవ కాస్తా భర్త సేవగా మారింది ఎటయే ప్రత్యక్ష దైవం అనుకుని, ఆయనకు సేవలు చేస్తూవుంది. హాస్పిటలులో ఆలస్యమవటం వలన రిక్షావాడు తనకు వేరే బేరం తగిలిందని తనడబ్బు తను వసూలు చేసుకుని వెళ్ళిపోయాడు తిరిగి యింటికి రావటానికి రిక్షా దొరకటం ఆలస్యమయింది అందువలన విశ్వనాథంగారికి కోపం వచ్చింది తనమాట ఎవ్వరూ వినలేదనీ, తనకు జట్కా ఉంటే ఈ యిబ్బంది లేకపోను కదా అని విసుక్కుంటున్నారు తులశమ్మగారు కూడా చూస్తూ ఊరుకుంది ఒక ప్రక్కన ఆకలితో నీరసంగా వుంది టైము ఒంటిగంట అవుతూ వుంది భర్త ఎఱుగుడు వినేసరికి ఆమెకి కూడా ఒళ్ళు మండింది 'చాల్లెండి. ఊరుకోండి 'తినటానికి లేదుకాని, మెడకు డోలు అన్నట్టు' మనం సంపాదించేది లేదు వాడి సంపాదనమీద ఆధారపడి వున్నాము. వాడు తెచ్చేది మనం తింటానికే చాలటం లేదు మన 'గుఱ్ఱమూట దానికో బండీ, ఒక మనిషి యింకా ఎందుకొచ్చిన శాస్త్రతయము కృష్ణా రామా అంటూ ఉండక'' అని అంది

రచయితలు పంపే రచనలతో అది తమ స్వీయ రచన అనే హామీపత్రం కూడా పంపాలని గమనించ కోరుచున్నాము

—సం

ఆ మాటతో విశ్వనాథంగారికి మతిపోయింది తమ పెళ్లయిన 30 సంవత్సరాలలోనూ తులశమ్మగారు ఆ విధంగా ఎప్పుడూ మాట్లాడి ఎరుగరు అందుకని విశ్వనాథం గారికి కోపం మరీ వచ్చింది "ఆ మహా చెప్పావులే పతివ్రతవు నీవు పూజలూ వ్రతాలూ చేస్తున్నావు కదా! యింకా నే నెందుకు' అని సణగటం ప్రారంభించారు యీ లోగనే రిక్షా వచ్చింది ఆ రిక్షాలోనే భార్యాభర్త లిద్దరూ యింటికి బయలుదేరారు ఇల్లు చేరే దాకా, తనకు ఎదురుచెప్పిన భార్యని, అల స్యంగా వచ్చిన రిక్షావాడినీ, జమీ ఊడ లాక్కున్న గవర్నమెంటునీ, తన కొడుకునీ, గవర్నమెంటు ఊడ లాక్కోగా మిగిలినఆస్తిని కాజేసిన వేశ్యల్నీ అందర్నీ విశ్వనాథంగారు తిడుతూనే వున్నారు తులశమ్మగారు మాత్రం ఏమాత్రం మాట్లాడకుండా రిక్షాలో కూలబడి పోయారు

స్నేహం — ధర్మం

(9వ పేజీ తరువాయి)

ఒరిగిన సెలక్షను విషయమై ఆలోచిస్తున్నాను" అన్నాడు మధుమూర్తి

"శుభవార్త చెప్పడానికి కూడ అంత సంశయం దేనికిరా? నన్ను సస్పెన్సులో ముంచి చంపక త్వరగా చెప్పు ఈ రోజు 'బెస్టో'లో నీకు మంచి డిన్నర్ పార్టీ రేపటి నుండి నాకు ఇంట్లో స్వతంత్రపార్టీ!" ఎంతో వుత్సాహంగా అన్నాడు చంద్రం

"సారీ, చంద్రా! ఆ జాబు నీకు దక్కే సూచన కనిపించడం లేదు ఇలా జరుగుతుందని తెలిసి వుంటే ఈ ప్రయత్నం విరమించుకోమని నీతో ముందుగా చెప్పేవాడిని కానీ, నా వూహ తారుమారయింది ఉన్న నిజం ఇప్పుడయినా నీతో చెప్పక తప్పదు" బాధపడుతూ అన్నాడు మధుమూర్తి

చంద్రం ముఖంలో వెంటనే రంగులు మారాయి అతనిలో వున్న వుత్సాహం చల్లబడిపోయింది బేరర్ తెచ్చిన కాఫీ సిప్ చేస్తూ మౌనంగా వుండిపోయాడు

'చంద్రా! నిజాన్ని నీవు అర్దం చేసుకునేలా ఎలా చెప్పాలో నాకు అర్థం కాకుండా వుంది ఒక్క ఉద్యోగం కోసం దాదాపు ఎనభై అప్లికేషన్లు వచ్చాయంటే దేశంలో నిరుద్యోగ సమస్య ఎంతగా ప్రబలిపోయిందో తెలుస్తుంది ఆరోజు నీతోబాటు ఇంటర్వ్యూకి వచ్చిన అంతమందిలో ఒకరిద్దరు పోస్టు గ్రాడ్యుయేట్లు కూడా వున్నారంటే నమ్మలేవు అంతమందికి ఉద్యోగం ఇవ్వాలని మనస్సైతే వుంది కానీ, ప్రస్తుతానికి మాకు కావలసింది ఒకరే! మా ఫర్మ్ నిబంధనలు అనుసరించి పరీక్ష పెట్టాను ఒకరిద్దరుతప్ప అంతా సంతృప్తికరంగానే రాశారు కానీ, మెరిట్ ప్రకారం నేను ఒకరినే సెలక్టు చెయ్యాల్సి వచ్చింది అతను ఫస్ట్ క్లాసు గ్రాడ్యుయేటు పైపు, షార్టుహాండు కూడ పాసయాడు అతని రికార్డు చాల బాగుంది ఎటు ఆలోచించినా ఆ వుద్యోగం అతనికే ఇచ్చితీరాలి ఇన్స్‌పెక్షను కోసం ఈ అప్లికేషన్లన్నీ తర్వాత హైదరాబాదు వెళ్తాయి ఒకవేళ ధైర్యంచేసి ఆ వుద్యోగం నీకే ఇచ్చాననుకో! ఆ తర్వాత ఎదురయ్యే పరిణామాలు ఎలాంటివైనా భరించడంతప్ప మనం చెయ్యగలిగేది ఏమీవుండదు ఈ ఇబ్బందులన్నీ ముందు ఆలోచించకుండా నేనే తొందరపడ్డాను అనవసరంగా నిన్ను డిసప్పాయింటు చేశాను" అన్నాడు మధుమూర్తి నొచ్చుకుంటూ

అతను పడుతున్న మూగవేదన చంద్రానికి అర్థం కాలేదు అతని మాటల్లో పూర్తిగా నిజం లేదనిపించింది ఆరేళ్ల క్రితం తన ప్రాణంలో ప్రాణంగా మెలిగిన స్నేహితుడు ఇప్పుడు చాల మారిపోయాడు అన్నఅనుమానం చంద్రంలో కొత్తగా మొలకెత్తింది లేకుంటే ఆఫీసు సర్వాధికారాలు చేతిలో వుంచుకుని తనకు వుద్యోగం ఇవ్వడానికి అంతగా సంశయించ వలసిన అవసరం ఏముంది? నిజంగా అన్ని ఇబ్బందులు వున్నప్పుడు తనతో ముందే చెప్పవచ్చుగా? అర్ధంలేని అనుమానాలు అతని మనసుని చికాకు పెట్టాయి

"నా మాట నమ్మ చంద్రా! నాకున్న పలుకుబడి నంతా వుపయోగించి త్వరలో నీకు ఏదైనా వుద్యోగం వచ్చేలా చూస్తాను అంత వరకు కొంచెం ఓపికపట్టు" సర్ది చెప్పాలని ప్రయత్నించాడు మధుమూర్తి

"ఇక నువ్వేమీ చెప్పొద్దు నా కోసం నువ్వంత శ్రమ పడనవసరం లేదు నా గురించి నువ్వు ఆలోచించే రోజులు ఆరేళ్ల క్రితమే వెళ్లిపోయాయి ఇప్పుడు నువ్వు చాల పెద్దవాడివయ్యావు నీ కోసం నీవు ఏమైనా చేసే స్థితిలో వున్నావు" అన్నాడు చంద్రం నిష్టూరంగా

"చంద్రా!" వూహించని విధంగా దెబ్బ తిన్నట్టు అదిరిపడ్డాడు మధుమూర్తి

"అవునురా! నేను ఎంతైనా నీ స్నేహితుణ్నిగా! అందులో ప్రాణ స్నేహితుణ్ణి అందుచేత నాతో నువ్వు బేరం చెయ్యలేవు నన్ను నోరు విడిచి అడగడానికి మన స్నేహం అడ్డు వస్తుంది అదే మరొకరయితే అంత మొహమాట పడనక్కర్లేదు ఏం చేస్తాం? రోజులు అలా మారిపోయాయి ఇచ్చేవాళ్లు క్యూలో ఎంతమందైనా వున్నప్పుడు తీసుకునే వాడికి ఆశ ఎందుకు వుండదు? అనుబంధాలను తెంచుకుని మనిషి డబ్బుకి ఎలా అమ్ముడుపోతాడో అర్థమయింది నువ్వు మొదటినుండి స్నేహం, అభిమానం అంటూ ఎందుకంతలా సంశయించావో ఇప్పుడు తెలిసింది పైగా ఏవో రూల్సు, ఇన్స్‌పెక్షన్సు అని సాకులు చెప్పడ మెందుకు? ఉన్నది వున్నట్టు నాతో చెప్పొచ్చుగా!" చంద్రం ఆవేశంతో ఏం అంటున్నాడో అతనికే అర్థం కాలేదు

అతను వాడిన ఒక్కొక్కమాట వాడిగా

వున్న శూలాల మాదిరి మధుమూర్తి మనసులో గుచ్చుకున్నాయి ప్రాణానికి ప్రాణంగా మెలగిన స్నేహితుడు అంత పెద్ద నింద నెత్తిన వేస్తాడా? అంతకన్నా నిలువునా ప్రాణం తీసినా అంత బాధ కలిగేది కాదేమో!

కనుకొలకుల్లో సుళ్లు తిరిగే కన్నీరు ఆపుకుంటూ, "చంద్రా! నన్ను అర్థం చేసుకున్నది ఇంతేనా?" అన్నాడు మ్రాన్పడిపోతూ

చంద్రం చిన్నప్పటి నుండి ఆవేశపరుడని మధుమూర్తికి తెలుసు కానీ, ఆ ఆవేశం తన విషయంలో ఏ నాడు హద్దులు దాట లేదు అలాంటి చంద్రం ఈరోజున ఎందుకలా మారిపోయాడో మధుమూర్తికి అంతు బట్టకుండ వుంది.

తనలో ఎలాంటి నీచమైన కోరికలు లేవని చంద్రానికి ఏ విధంగా నచ్చచెప్పాలో అతనికి అర్థంకాలేదు. చెప్పినా అర్థం చేసుకునే స్థితిలో లేడు చంద్రం

* * *

ఆ సంఘటన జరిగిన కొన్నాళ్లకే చంద్రం పేరున పోస్టులో ఒక కవరు వచ్చింది లోపలున్న కాగితం తీసి చూశాక అతను ఎగిరి గంతేసినంత పని చేశాడు. అది మధుమూర్తి సంతకంతోవున్న అపాయింటుమెంట్ ఆర్డరు చంద్రం ఇంటర్వ్యూలో సెలక్టు అయినట్టు, వెంటనే వచ్చి డ్యూటీలో చేరమన్నట్టు వుంది అందులో!

అది చూసిన చంద్రానికి నెత్తి నుండి కొండంత బరువు దించినట్టయింది. ఎక్కడ లేని ఉత్సాహం అతని మనసులో చోటు చేసుకుంది అతని ఆనందానికి పట్టపగ్గాలనేవి లేకుండ పోయాయి.

ఆ ఆనందాని కంతటికీ మూలకారకుడైన మధుమూర్తి వెంటనే అతని స్మృతిపథంలో మెదిలాడు. తప్పు చేసిన కారణంగా అతని మనసంతా సిగ్గుతో ముడుచుకుపోయింది. అవ్యక్తమైన బాధ అతణ్ణి నిలువునా దహించివేసింది ఆ రోజు మధుమూర్తి బహుశా హాస్యానికి తనతో అలా అని వుంటాడు. అంత మాత్రానికే తను ఆవేశపడి పోయాడు. నోటికొచ్చినట్టల్లా మాట్లాడి అతని నిజాయితీని శంకించాడు అతని వ్యక్తిత్వానికి లేని కళంకాన్ని ఆపాదించి అతని సున్నితమైన హృదయాన్ని గాయపరిచాడు

అంతా తన తొందరపాటు మూలంగానే జరిగింది!

మధుమూర్తిని వెంటనే కలిసి తన పొరపాటుకి క్షమాపణ చెప్పుకోవాలి. అతని మనసు ఎంతో నిర్మలమైనది తప్పు చేసిన మనిషిని మన్నించగల ఔదార్యం అతనికుంది ఊహ తెలిసిన దగ్గరనుండి తనతో ఒకటిగా కలిసి తిరుగుతున్న మధుమూర్తికి తన బలహీనతలు బాగా తెలుసు. అందుచేత తనను తప్పకుండ క్షమిస్తాడనే నమ్మకం వుంది చంద్రానికి తన కన్నీళ్లతో పాదాభిషేకం చేసి అయినా అతని క్షమాభిక్ష పొందాలి అప్పటి వరకు తన మనసుకి శాంతి అనేది వుండదు ఒక స్థిర నిశ్చయానికి వచ్చాక గుమ్మం కదిలాడు.

ఆఫీసు చేరాక, అలవాటు ప్రకారం స్ప్రింగ్‌డోర్ తెరిచి మధుమూర్తి గదిలో అడుగు పెట్టాడు ఎదురుగా కుర్చీలో కూర్చున్న వ్యక్తిని చూసి ఒక్కడుగు వెనక్కి

పన్నులు (సుంకాలు) కూడా గిరాకీ, సరఫరా సిద్ధాంతాలని అనుసరిస్తాయట.

గిరాకీ ప్రభుత్వానిది, సరఫరా ప్రజలదీ...

వేశాడు రోజూ మధుమూర్తి కూర్చునే ఆ సీటులో మరెవరో కొత్త వ్యక్తి వుండటం చూసి నిర్ఘాంతపోయాడు చేష్టలుడిగిన వాడిలా క్షణకాలం, ద్వారం దగ్గరే నిలబడి పోయాడు

ఉలుకు, పలుకు లేకుండ స్థాణువులా నిలబడిన చంద్రాన్నిచూసి, "ఏం కావాలి మీకు?" అని అడిగాడు అతను.

ఆలోచనలనుండి తేరుకుని అతనికి విష్ చేశాడు చంద్రం. కానీ, ఏమని బదులు చెప్పడానికి అతని బుర్ర వెంటనే పనిచెయ్యలేదు. ఏదో ఒకటి చెప్పకపోతే బావుండదు. మౌనంగా వెనక్కి వెళ్ళిపోతే మర్యాదగా వుండదు ఆలోచిస్తుండగా జేబులోవున్న అపాయింటుమెంట్ ఆర్డరు గుర్తుకొచ్చింది. ఆలస్యం చెయ్యకుండ ఆ ఆర్డరు తీసి అతనికి చూపించాడు

"సో, మొన్న జరిగిన ఇంటర్వ్యూలో సెలక్టు అయింది-మీరేనన్నమాట! గుడ్! ఇవాళే చేరతారా డ్యూటీలో?" అని అడిగాడు ఆర్డరు చూసి.

"లేదండీ! ఇవాళ కొన్ని ముఖ్యమైన పనులున్నాయి. రేపటివరకు గడువు వుంటుందో, లేదోనని కనుక్కుందామని వచ్చాను" అన్నాడు చంద్ర అప్పటికి వదిలేస్తే చాలనట్టు.

"ఓ యస్! ఈ వారం రోజుల్లోగా మీరు ఎప్పుడయినా జాయిన్ కావచ్చు" అని చెప్పాడు అపాయింటుమెంట్ ఆర్డరు తిరిగి ఇచ్చేస్తూ.

అతనివద్ద సెలవు తీసుకుని బయట పడ్డాడు చంద్రం. అతని అడుగులు బరువుగా ముందుకు పడుతున్నాయి అతని గుండెలు వేగంగా కొట్టుకుంటున్నాయి అతని మస్తిష్కంలో అనేకమైన ఆలోచనలు చోటు చేసుకున్నాయి

'మేనేజరు సీటులోవున్న ఆ కొత్త వ్యక్తి ఎవరు? రోజూ ఆ స్థానంలో కూర్చునే మధుమూర్తి ఏమయినట్టు? కొన్నాళ్ళు ఆఫీసుకి శలవు పెట్టాడా? మరో చోటుకి ట్రాన్స్‌ఫర్ చెయ్యబడ్డాడా?' ... ఎటూ నిర్ణయించుకో లేక పోయాడు చంద్ర.

ఆఫీసు గుమ్మం దాటుతుండగా ఆర్డర్లీ వెంకయ్య కనిపించి, "చంద్రం బాబూ! మీరు ఆఫీసుకి వస్తే ఈ కవరు మీకిమ్మని మధుబాబుగారు ఇచ్చారు" అని ఒక కవరు అతని చేతిలోపెట్టాడు.

మధుమూర్తికోసం తరచు ఆఫీసుకి వస్తూ పోతుండటం వలన చంద్రానికి బాగా తెలుసు. అందుచేత తన మనసులో వున్న సందేహాన్ని అతనిముందు పెట్టాడు.

"అదేటి బాబూ! ఈ విషయం తమరికి ఇంకా తెలీదా? ఆ బాబూ వుద్యోగానికి రాజీనామాచేసి వెళ్ళిపోయారు. ఏం ఇబ్బందులోగాని, పాపం! బంగారంలాంటి వుద్యోగం వదిలేశారు. ఇప్పుడు మీరు మాట్లాడి వచ్చారే! ఆయనే కొత్త మేనేజరు. మొన్ననే హైదరాబాదు నుండి వచ్చారు" అని చెప్పి వెళ్ళిపోయాడు.

చంద్రానికి అంతా అయోమయంగా వుంది మధుమూర్తి ఎందుకలా చేశాడో అతనికి అర్థం కాకుండ వుంది. తనలా తొందరపడే స్వభావం అతనికి ఎప్పుడూలేదు. ఏ పని చేసినా ఎంతో నిశితంగా ఆలోచించి చేస్తాడు. అలాంటిది అంత అకస్మాత్తుగా రాజీనామా చేశాడంటే ఏదో బలమైన కారణం వుండే తీరుతుంది!... ఆలోచిస్తూ చేతిలోవున్న కవరు చించాడు చంద్రం. లోపలున్న వుత్తరం పైకితీసి మడత విప్పుతుండగా అతని చేతులు సన్నగా వణికాయి.

చంద్రా!

నేను వుద్యోగానికి రాజీనామా ఇచ్చిన సంగతి ఈ సరికి నీకు తెలిసే వుంటుంది. కానీ, నేను ఆనిర్ణయాన్ని ఎందుకు తీసుకోవలసి వచ్చిందో

స్నేహం — ధర్మం

నీకు తెలీదు. నా మీద నీవు మోపిన కళంకాన్ని తుడిచి వెయ్యడానికి మరో మార్గం కవిపించ లేదు. నా వ్యక్తిత్వాన్ని నువ్వు అంత హీనంగా అంచనా వెయ్యడం సహించలేక ఈ సాహసానికి పూనుకున్నాను

చంద్రా! నా దృష్టిలో 'స్నేహం' మాటలకు అందని ఒక పవిత్రమైన బంధం. ఆమాటను స్వార్థంతో పొరపాటున కూడ ముడి పెట్ట కూడదు. మన అవసరం కోసం స్నేహాన్ని ఒక ఆయుధంగా ఎప్పుడూ వాడుకోగూడదు అలాంటి స్నేహం మధ్యలోనే తెగిపోతుంది తప్ప శాశ్వతంగా నిల్వదు. అది అక్షరాలా నిజమేనని ఈరోజు మన విషయంలో రుజువయింది.

నీ వుద్యోగం కోసం మన స్నేహాన్ని ఒక సాధనంగా వినియోగించావు. అందుకోసం నా వుద్యోగ ధర్మాన్ని విస్మరించమన్నావు. నా బాధ్యతా నిర్వహణలో తప్పటడుగు వేయమన్నావు. నా మనస్సాక్షిని ముసుగులో దాచేయమన్నావు. కానీ, నా వ్యక్తిత్వం అందుకు ప్రతిఘటించింది. స్నేహం కోసం నా వుద్యోగ ధర్మాన్ని విస్మరించలేకపోయాను. బాధ్యతా రహితంగా ప్రవర్తించలేక నీకు వుద్యోగం యివ్వడానికి వెనుకాడాను. నువ్వు నిజాన్ని నమ్మలేక నన్ను నిందించావు. నా నిజాయితీని శంకించావు. నా వ్యక్తిత్వానికి లేని కళంకాన్ని ఆపాదించి, మన స్నేహాన్ని తెంచుకుని వెళ్లిపోయావు.

స్నేహం కోసం వుద్యోగధర్మాన్ని విస్మరించాలా? ఉద్యోగ ధర్మం కోసం స్నేహాన్ని వదిలి పెట్టాలా? ఎటు నిర్ణయించుకోవాలో తెలియని సమస్యలో పడిపోయాను. ఎంతగానో ఆలోచించిన మీదట ఆ సమస్యకు ఒక పరిష్కార మార్గం కనిపెట్టగలిగాను అందుకు అడ్డు నిలిచిన నా మనస్సాక్షిని ఘోరంగా హత్య చేశాను. నా వుద్యోగ ధర్మాన్ని విస్మరించి నీకు వుద్యోగం ఇవ్వడానికే సిద్ధపడ్డాను. బాధ్యతారహితంగా ప్రవర్తించి ఆఫీసు కాగితాలను మలినం చేశాను. ఇంటర్వ్యూలో నువ్వే సెలక్టు అయినట్టు ఆధారాలు సృష్టించాను. నా మనస్సాక్షిని అంత ఘోరంగా ఎందుకు చంపుకున్నానో తెలుసా? సమయం వస్తే స్నేహం కోసం ఎలాంటి త్యాగమైనా వెయ్యడానికి సిద్ధంగా వుండాలని!

నీ అపాయింటుమెంట్ ఆర్డరు మీద సంతకం పెట్టిన మరుక్షణమే నా వుద్యోగానికి రాజీనామా ఇచ్చాను. నేను చేసిన అక్రమం బయటపడుతుందనే భయంతో కాదు. అందుకు తగిన కట్టుదిట్టాలన్నీ నేను ఆలోచించే చేశాను. నేను తొక్కిన అక్రమమార్గం ఎంత తెలివైన ఆఫీసరుకైనా తెలియనంత జాగ్రత్తపడ్డాను. నా నేరాన్ని ఎవరూ వెలికి తీయలేనంత 'నీట్'గా సమాధి చేసేశాను.

"నోముల పంట"

[illegible] పిలుచుకొచ్చాను. మా పాప కళకూడా తన స్నేహితుల్ని పిలుచుకొని వచ్చింది. బిలబిలామంటూ చాలామంది వచ్చారు. నేను మా పాపను హెచ్చరించాను. "పాపా నేను నోము అప్పాలు ఇస్తానుగాని నువ్వు తిను నీ స్నేహితులకు పెట్టు అయితే ఒక్క పిసరంత కూడా మిగల్చకుండా అందరూ ఇక్కడే తినెయ్యాలి ఎవరూ ఇళ్ళకు తీసికెళ్ళకూడదు. పారవేయకూడదు." అని బోధపరిచాను.

నాలుగేళ్ల మా పాప "ఓ! అలాగేనమ్మా అంటూ తలూపింది" సాయంకాలానికి చాలా అప్పాలు ఖర్చయాయి. నోము అప్పాలు తిన్న ఆకులు బయట పారేస్తే కుక్కలు ముట్టుకుంటాయని అట్లా ముట్టుకుంటే నోము పాడైపోతుందని అంటారు అందుకని ఆ ఆకులు మా పెరట్లోనే ఒకమూల వేయడానికి వెళ్లాను. అక్కడ మా కళ మరో అరడజను మంది పిల్లలూ వీధికుక్కపిల్ల ఒకదాన్ని పట్టుకుని తంటాలు పడుతున్నారు. కరవటంరాని కుక్కపిల్ల "కుయ్యో కుయ్యో" అంటున్నది "అదేమిట్రా" అంటూ అరిచాను.

"ఈ కుక్కపిల్ల మా ఫ్రెండు మా మాట వినటంలేదు." అన్నారు. "కుక్కపిల్ల మీ మాట ఎలా వింటుంది. దానితో మీకేం మాటలు ?" నవ్వుతూ అడిగాను

"పారిపోతున్నది యిలావచ్చి నువ్వు చూడమ్మా" కళ కుక్కతోక గట్టిగా పట్టుకుని అంది.

కుక్కతోక గట్టిగా పట్టుకుని కళ, కుక్క కాళ్లు చెవులూ పట్టుకుని యింకోపాప దాని నోరు తెరుస్తూ మరోబాబూ పిల్లలంతా నానా బాధ పడుతున్నారు. కుక్కపిల్ల ముఖం తిప్పుకుని పారిపోవడానికి ప్రయత్నిస్తూ కుయ్యో



కుయ్యో అంటున్నది


"ఏమిటే ? కళా ! గోలా !" అన్నాను గదమాయింపుగా ...

"మా ఫ్రెండ్సుకి అప్పాలు పెట్టమన్నావు కదా మూడు అప్పాలు వేశాను దీనికి తింది. నాలుగోదివేస్తే సగంతిని సగం వదిలిపెట్టింది. సొంతం తినాలి విడిచిపెట్ట కూడదని నువ్వు చెప్పావుకదా ! సొంతం తిను లేకపోతే నోముకు పనికిరాదంటే వినటంలేదు. అందుకని గట్టిగా పట్టుకుని బలవంతాన నోట్లో పెడుతుంటే తినక అరుస్తున్నది" అన్నాది కళ.

దాంతో నా కాళ్ళు చల్లబడ్డంతయింది. ఎంగిలి ఆకులే కుక్క ముట్టరాదంటే యిలా చేసింది మాపాప.

మీరేచెప్పండి ? నేను ఏడవాలో నవ్వాలో?

—ఎస్. కమలాదేవి, గుంటూరు.



నేను తీసుకున్న జాగ్రత్తలన్నీ నా వుద్యోగాన్ని నిలబెడతా యనడానికి సందేహం లేదు కానీ, నా మనస్సాక్షి ముందు ధైర్యంగా నిలబడి నా నేరాన్ని సమర్థించలేను. అందుకే నా వుద్యోగానికి రాజీనామా చేసి వెళ్లిపోతున్నాను.

నాగురించి నువ్వేమీ ఆందోళన చెందకు! కష్టాలకు, కన్నీళ్లకు చేరువగా బ్రతకడం నాకు అలవాటే! నాకోసం కాకపోయినా, నన్ను నమ్ముకుని బ్రతుకుతున్న నా వాళ్లకోసమైనా ఒక బ్రతుకుతెరువు వెదకాలి. ఆ ప్రయత్నంలో నా కాళ్లు ఎటు తీసుకు వెళతాయో నాకు తెలీదు ఎక్కడున్నా నువ్వు సుఖంగా వుండాలని కోరుకుంటాను.

సీ

మధు.

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఎమ్. ఎస్. మద్రాసు.

వివాహ విషయంలో స్వయ నిర్ణయం తీసుకోవడం మంచిదా ఎందుచేత ?

స్వయం నిర్ణయం— స్వీయ బాధ్యత నిస్తుంది అప్పుడు దానివల్ల వచ్చే— కష్ట సుఖాలు మనవే అవుతాయి.

జి. కె. వి. తెనాలి.

నాకు ఆస్తి చిన్నమెత్తు లేదని సంబంధం తప్పిపోయింది . . .

ఆస్తిపాస్తులెందుకు తలనొప్పికి. ఆరోగ్యం, శక్తి, మంచి మనసు ఉండాలి ముందు ఈ సత్యం గ్రహించకపోతే— నష్టపోయేది వాళ్లేగాని మీరు కాదు. బెంగపడకండి.

జగదీష్. బెంగుళూరు.

బెంగుళూరు, మద్రాసులాంటి పట్టణాల్లో చాలామంది విద్యార్థులు— తిరుపతి వెళ్లి గుండు కొట్టించుకుంటున్నారు. కారణమేమిటి ?

భక్తైనా కావచ్చు, ఫాషనైనా కావచ్చు. పిల్లి తోకేం రెండూ నాకిష్టమే. జుట్టు పెంచుకొందుకు ఎంత ధైర్యం కావాలో గుండు చేయించుకొందుకూ అంత ధైర్యమూ కావాలి

ఎస్. బి. నెల్లూరు.

భార్యాభర్తల్లో మనస్పర్థలు ఏ కారణాలువల్ల వస్తాయి. భర్తమీద భార్యకు కల హక్కేమిటి?

భార్యభర్తల తగవులకి కారణాలు ... దండుగ. అసలు కారణం లేకుండా కూడా రావచ్చు! అయినా ఎక్కువ తగవులు "డబ్బు"తో ముడిపడి ఉంటాయి 'సంపాదించే' మగవాడికి 'ఆడది ఖర్చు చేయడం' అంటే దండుగ చేయడంగానే తోస్తుంది. డబ్బు విషయంలో ఒప్పందాలు కుదిర్చుకుంటే— భార్యభర్తలు— ఇంక దేనికి దెబ్బలాడుకున్నా— రాజీ పడవచ్చు. కొందరు 'భర్తలు' డబ్బు విషయం వచ్చేసరికి చాలా నీచంగా తయారవుతారు. పది పైసలకీ,ఇరవై పైసలకీ భార్యలను చితకకొట్టడానికి సిద్ధపడే మగవాళ్లు కూడా ఉన్నారు— ఏమి మధ్య ! ఆశ్చర్యంగా ఉందా !!

బి ఎస్.వి.ఎస్. అంబత్తూరు. (మద్రాసు)

జీవించడం ఎందుకు అనే ఒక పాఠకుని ప్రశ్నకు 'చావలేక' అని మీరు జవాబివ్వటం ఏమంత బాగా లేదని నా అభిప్రాయం.

మరేం చెప్పమంటారు. ఈ ప్రపంచం ఇంత సుఖప్రదంగా ఉంది— హాయిగా బ్రతకడానికని కల్లబొల్లి కబుర్లు చెప్పనా ? రూపాయి విలువ ...ప్పయ్యలు పైసలంటూ ఉంటే ఆహా డబ్బు ...ప్పుడేం వద్దు గాంధిగారి ఆదర్శాలని నెమరు ...సుకుంటూ, ఇందిరమ్మ గుమ్మరిస్తున్న సోష ...జమ్ స్లోగనులు రెండూ, విజ్ఞానం పరేసరి ఉద్యో...ం కూడా యివ్వని చదువులు చదువుకుంటూ హాయిగా బ్రతకొచ్చు— అందుకే జీవించడం అని చెప్పమంటారా ?

ఎం. వి. ఆర్. ఏలూరు

మీ లాంటి వారందరూ పంటింటి పురాణాలు రాస్తే సహజంగా ఉండదనే నా అభిప్రాయం.

అందుకేకదూ అవి రచించే ఛాన్సు మీకు వదిలేస్తూంట !!

బి. వి. సిహెచ్. ధర్మవరం.

డబ్బుచ్చుకుని ముసలితనంలో చూసే సంస్థ లేమైనా ఉన్నాయా ?

మీరాడిగేవి డెస్టిట్యూట్ హోమ్‌లా ! అటువంటి సేవాసంస్థలున్నాయిగాని, అక్కడ మీరు కోరే సర్వ సౌఖ్యాలూ ఉంటాయా అని నా అనుమానం.

పి. ఎల్. ఎమ్. శ్రీముఖం.

ప్రతి మనిషికీ ఒక ఆశయం అంటూ ఉండడం సహజం కదా ? ఆశయం నెరవేరకపోతే మనిషి ఏమవుతాడు ?

మీరు 'ఆశ'నే ఆశయం అనుకుంటున్నారు స్వామీ, ఆశలు అనేకం తలెత్తుతూనే ఉంటాయి. — మనిషికి.

ఎస్. కె. ఆర్. పర్లాకిమిడి.

నేటి సమాజంలో లంచగొండితనం నిర్మూలించాలంటే ఏంచేయాలి ?

లంచాలు చట్టసమ్మతం చేసేయడమే !

కె. ఎస్. ఆర్. బరంపురం.

ఆడజాతి మీకు ఋణపడి ఉంటుంది.

ఎలా ? మీ జాతికి మేం ఋణపడి ఉన్నట్టా?!

పెద్ద చదువులు చదివి, ఉద్యోగాలు సంపాదించుకోలేక తిండి లేక బాధపడుతున్న నేటి మధ్య తరగతి కుటుంబాలకు మీరిచ్చే సలహాఏమిటి ?

ఆదే తెలిస్తే నేనీ తరగతిలో ఉండనే ఉండను సార్, మధ్య తరగతి— బేషజాలకు, లేని గొప్పలకు స్వస్తి చెప్పి— బ్రతకడం అలవాటు చేసుకోవాలి ముందు. .

పి. జె. ఆర్. కాకినాడ.

మనస్సులో ఆందోళన. రాత్రి నిద్ర పట్టదు ఎలా ?

ఆందోళితమయిన ... వదలు— మంచి ... ఎలా అవుతుందండీ ?!

గృహిణులకు చిట్కాలు

★ బెల్లంపొడినీ, మిరియాలపొడినీ వేడి చేసిన ఆవుపాలల్లో వేసుకుని త్రాగితే గొంతులోని కఫము తగ్గుతుంది.

★ నువ్వుల నూనెలో నల్ల జీడిగింజలు వేసి మరిగించిన నూనెను రోజూ తలకు రాసుకుంటుంటే తలవెంట్రుకలు నల్లబడతాయి.

★ నిమ్మపండ్ల రసంతో మోదుగ విత్తనాలను మెత్తగా నూరి ఓ నెలరోజులు పూస్తుంటే తామర పోతుంది.

★ ప్రతిరోజూ తాజా ఆవుపాలను ముఖానికి మర్దనచేస్తుంటే కాంతి వస్తుంది.

★ నిమ్మకాయ రసంతో ఉసిరిక పలుపును మర్దించి తలవెంట్రుకలకు రాస్తూంటే జుట్టు నల్లగా పొడుగ్గా పెరుగుతుంది.

★ పచ్చి ఆవుపాలల్లో పటికబెల్లంపొడి కలిపి త్రాగుతూంటే యోని మంట తగ్గుతుంది.

★ టీకాలు వేయించుకుంటే పొక్కితే— జామపిందె నీటితో అరగదీసి రాస్తే త్వరగా మానుతాయి. పసుపు, నూనె, వేపచిగుళ్లు కలిపి నూరి రాసినా తొందరగా మానుతాయి


★ నిమ్మకాయ రసాన్ని ముఖానికి పూసుకుని కాసేపు ఆగి, వేడినీటిలో శుభ్రంగా కడుక్కుంటే ముఖానికి క్రొత్త అందం వస్తుంది.

★ కలబందవేరు, పసుపు నూరి పట్టిస్తుంటే చనుకుదురు తగ్గుతుంది.

★ పరిశుభ్రమైన ఒక ఔన్సు నీళ్లల్లో పావుతులం మంచి ఇంగువను కలిపి పూటకు మూడు చుక్కల చొప్పున రెండుపూటలా కొన్నిరోజులు తీస్తుంటే కోరింతదగ్గు నయమౌతుంది. (శ్రీ రామ లక్ష్మీనారాయణమూర్తి)

కడుపు సరిగ్గా లేదా?

వాయువు? కడుపులో ఆమ్లము? గుండెల్లో మంట? అజీర్ణము?



2 రెన్నీ నమలండి, సత్వరం కడుపులో హాయిగా వుంటుంది

కడుపు సరిగా లేక మీరు బాధ పడుతున్నారా?	అవును	కాదు
1. భోజనం చేసిన తరువాత ఒకప్పుడు, కడుపు నిండుగా ఉన్నట్లు, అసౌఖ్యంగా మీకు అనిపిస్తుందా?		
2. భోజనం తరువాత మీకు సాధారణంగా నొప్పి వస్తుందా?		
3. కొన్ని పదార్థాలు మీకు అసౌఖ్యం లేక బాధ కలిగిస్తున్నట్లు గమనించారా?		
4. మీకు మానసిక బాధ లేక ఆందోళనగా ఉన్నప్పుడు, మీకు కడుపులో నొప్పి వస్తుందా?		
5. గుండెమంట మీకు రాత్రి నిద్ర లేకుండా చేస్తుందా?		
6. అధికంగా పొగ త్రాగిన లేక పుగాకు నమిలిన తరువాత మీకు 'అజీర్ణం' బాధ కలుగుతుందా?		
7. మీకు ఆకలి నొప్పులు కలుగుతాయా?		
8. అకాల భోజనాలు మీకు నొప్పి కలిగిస్తాయా?		
9. మత్తు పానీయాలు త్రాగిన తరువాత మీకు మంట వస్తుందా?		

మీరు 3 సంఖ్యలకు పైగా 'అవును' అని టిక్కిస్తే, బహుశా మీ సమస్య అధికమైన కడుపులో అమ్లము అయివుండ వచ్చును.

కడుపులో అమ్లము ఏది కలుగ చేస్తుంది?

జీర్ణానికి అవసరమగు అమ్లమును కడుపు తయారు చేస్తుంది. కాని కొన్ని కడుపులు అవసరమైన దాని కన్నా ఎక్కువ ఆమ్లాన్ని తయారు చేస్తాయి. ఈ అధిక అమ్లము వలనే అమ్లము కడుపు, 'అజీర్ణ బాధ' నరాల అజీర్ణ రోగం, గుండెల్లో మంట వంటి బాధలు కలుగుతాయి. ఈ అధికమైన దాన్ని వెంటనే సరి చేయాలి. ఈ సురక్షితమైన సత్వర చర్య కోసం మీకు రెన్నీ అవసరం.

కడుపులో అమ్లమును నివారించుట ఎట్లా?

కడుపులో అమ్లానికి అత్యుత్తమమైన నివారిణి సత్వరమై, సౌమ్యమైన చర్య గల అమ్ల వ్యతిరేకం—రెన్నీ. రెన్నీ బాధను నిర్మూలించేందుకు అవసరమైనంత అమ్లాన్ని మాత్రమే తగ్గిస్తుంది. అంతేకాని జీర్ణమునకు అడ్డు తగిలేటంత మాత్రము కాదు. కడుపు బాధ నుంచి సత్వర నివారణ కోసం 2 రెన్నీ నమలండి. రెన్నీ ప్రపంచమంతటా చాలా మందిచే వాడబడుతోంది.

రెన్నీ కడుపులో బాధను పోగొట్టుటకు మంచిది ఎందువలనంటే అమ్ల వ్యతిరేక మందు చేయవలసిన ఆరు పనుల నన్నింటినీ అది చేస్తుంది:

1. రెన్నీ శీఘ్రంగా, నిశ్చయంగా నిమిషాలలో ఉపశమనము నిచ్చును.
2. రెన్నీ వాయువు కలుగుటను ఆపును.
3. రెన్నీ సరియైన ఆమ్లతను నిలబెట్టును.
4. రెన్నీ మామూలు జీర్ణ పద్ధతికి ఆటంకముగా వుండదు.
5. రెన్నీ కడుపు పొర మీద సురక్షితమైన పూత నిచ్చును.
6. రెన్నీ తరచు తీసుకొన్నప్పటికీ, విరేచనముగాని, మలబద్ధకముగాని కలుగచే...

2 రెన్నీ టేబ్లెట్లు మీ కడుపును హాయిగా వుంచును

పిప్పరమెంటు రుచిగల రెన్నీ దగ్గర వుంచుకోండి.

ఒక నికోలస్ (N) ఉత్పాదన

mcm/ni/4 tel

హైదరాబాద్ నోట్ బుక్

శ్రీ కరీన్‌కు పద్మవిభూషణ్ :

ఆంధ్రప్రదేశ్ అఖండత్వాన్ని పరిరక్షించిన శ్రీ హరిశ్చంద్ర హరీన్‌ను భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదముతో రిపబ్లిక్ దినోత్సవాడు సత్కరించడం జంటనగరాల వారికి చాలా సంతోషం కలిగించింది. శ్రీ హరీన్ 10 నెలలు చైతన్యానికి, కార్యదీక్షకు మారు మాటగా వ్యవహరించడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సువిదితమే. నగరంలోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ డైరెక్టరు, ప్రముఖ శాస్త్రజ్ఞుడు డాక్టర్ ఎ.నారాయణన్‌ను, రాష్ట్రంలో ఎన్నో బ్యాంకులను స్థాపించి అభివృద్ధిపరచిన శ్రీ కె గోపాల్‌రావును, హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్‌లో రేడియో రాడర్ సాంకేతిక నిపుణుడు శ్రీ సి. కణ్ణన్‌ను పద్మశ్రీతో గౌరవించడమూ నగరవాసులను ఆనందపరచింది.

సెబాస్ కాజామియాం !

వాంఛిపిన సాహసీరుడు, కర్తవ్యనిష్ఠుడు ప్రయిద్ కజామియాం. కాజామియా రిక్షా లాగుతూ 22 తెల్లవారు జామున ఘోషామహల్ ప్రాంతంలో ఒక సవారితో వెడుతున్నాడు. దొంగ కత్తి దూసి రిక్షాపై పడ్డాడు కర్తవ్యనిష్ఠుడైన రిక్షావాలా ఆ దుర్మార్గునితో దెబ్బలు తిన్నా పోరాడి పట్టుకున్నాడు. ఆ దుర్మార్గుని పట్టుకోడంతో పోలీసులకు ఒక దుండగుల ముఠా ఆచూకీ దొరికింది. పోలీసు కమీషనరు శ్రీ వ్యాళి గోపాలకృష్ణమాచార్యులు కాజామియాంకు ఒక కొత్త సైకిల్ రిక్షా బహూకరించడం ఎంతో బాగుంది.

కనులవిందైన కళా ప్రదర్శన :

ఆంధ్రప్రదేశ్ లలితకళా అకాడమీ జనవరి 29న కళాభవన్‌లో 12వ అఖిలభారత చిత్ర శిల్ప ప్రదర్శనం ఏర్పాటుచేసి కళాప్రియుల హృదయాలను కన్నులను అలరింపజేశారు. 69 వివిధరీతి చిత్రాలు, శిల్పాలు ఉన్న ఈ ప్రదర్శన ఫిబ్రవరి 6 వరకు తండోపతండాలుగా జనాన్ని ఆకర్షించింది. దీనిని విద్యా సాంస్కృతిక శాఖామాత్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రారంభిస్తూ లలిత కళ ఎకాడమీకి ఇతోధికమైన ధన సహాయం చేస్తామని హామీ యిస్తూ, తన "విజయాశ్వం విజయకేతనం" అనే ఇనుప రేకుల శిల్పానికి బంగారు పతకం పొందిన శ్రీ ఎ. యాదగిరి రావును 500 రూపాయల బహుమతి పొందిన శ్రీయుతులు గి. దేవరాజు, డి. దొరైస్వామి, పి. గౌరీ శంకర్, పి. ఎ. కట్టి, వి. మధుసూదనరావు, డి. మధుసూదనరెడ్డి, రాజుల్ ధారివాల్, హెచ్. వి. రామగోపాల్, శ్రీ హరిభోశేకర్‌లను, యోగ్యతాపత్ర గ్రహీతలను అభినందించారు. ఉత్సవానికి శ్రీ నూకల నరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కొండపల్లి శేషగిరిరావు బహుమతి గ్రహీతల ప్రశంసలు పఠించారు.

శ్రీ ఎక్కా యాదగిరిరావు :

తన విజయాశ్వం— విజయ పతాక అం శిల్పానికి స్వర్ణపతకం పొందిన శ్రీ ఎక్కా యాదగిరి రావు 34 సంవత్సరాల యువకుడు. ఉత్సాహం తొణికిసలాడే వాక్చతురుడు. గండశిలలో కండలు తిరిగిన శిల్పాచార్యుడు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పట్టభద్రుడయిన పిదప, లలితకళల కళాశాలలో శిల్పంలో డిప్లొమా పొంది: 1968లో తొలిసారిగా కళాభవన్‌లో తన లోహ శిల్పాలు ప్రదర్శించారు. తర్వాత వివిధ నగరాలలో బృంద ప్రదర్శనలలో పాల్గొన్నారు. 1971, 72 లలో లలితకళా ఎకాడమీ ప్రదర్శనాలలో బహుమతులు పొందారు. దేశ విదేశాలలో ఎక్కు చిత్రశాలలో ఈయన చిత్రాలున్నాయి. 1967లో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కోసం నెహ్రూ కాంస్య శిల్పం (బస్ట్), 1969లో రాష్ట్రప్రభుత్వం కోరికపై గాంధి శతజయంతి కోసం తొమ్మిదడుగుల గాంధి శిల్పం (బస్ట్) 1973లో రంగు రాతితో శాలంగాణా వీరశిలను గండరించారు. నిరంతరం నవ్వుల చిలకరిస్తూ, ఆ నవ్వులతో మిత్రుల హృదయాలలో ఆనందస్వరూపం గండరించే శ్రీ యాదగిరి రావు తన కళాఖండాలతో ఇంకా ఎన్నో బంగారం పతకాలు పొందుతాడు. సన్మానాలు అందుకుంటాడు.

ఉపశ్రుతి :

"ఏందయ్యా, తెలుగు తెలుగు అంటుమ్, ముఖ్యమంత్రి మరి తెలుగు యాండది. ఆంగ్లేనే వాయి" అన్నాడు ఒక సభలో ఒక పెద్ద మనిషి. "పేరి బీరకాయలో నేయిలేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఆంధ్ర లేదు" అన్నాడు మరొక శ్రోత.

—తిరుమల రామచంద్ర ●



ఆదరము మరియు అభిమానము చూపే కళకళలాడే ముఖములు.

మీరు ఎన్నో చోట్లకు విమాన ప్రయాణము చేస్తారు. కాని విమాన ప్రయాణములో ఎన్నో హంగులు ఉండాలి. దర్జాగా, సౌఖ్యముగా మరియు కళకళలాడే ముఖములు గల వారితో ప్రయాణము ఎంత బాగుంటుంది!

మీరు ఎదురుచూసే ఆ ఆదర అభిమానములు చూపే కళకళలాడే ముఖము మీకు ఎయిర్-ఇండియాలో కనపడు తుంది. మీ భాషను మాట్లాడే, మీకు అలవాటైన ఆహారము పెట్టే, మీవలె మీ సంస్కృతిని ప్రతిబింబించే ముఖము. మిమ్మల్ని పూర్తిగా అర్థము చేసుకొనే ముఖము. అదే మా ఎయిర్ హోస్టెస్ ముఖము.

ఆమెను గురించి యిలా అని వివరించి చెప్పలేము. అవును, మీకు అర్థము అవదు కాని మీరు అనుభవిస్తారు; మీరు ముఖాముఖి పొగడలేరు కాని మీ మనస్సులో కృతజ్ఞత తెలుపుతారు; ఉదాహరణకు, ఆమె మీకు నచ్చిన భోజనము పెట్టినపుడు, లేక మీ అవసరమును గ్రహించి యింకో తలగడా యిచ్చినపుడు, లేక మీ మనస్సును కనిపెట్టి యింకో కప్పు టీ యిచ్చినపుడు, సువాసనవేసే తువ్వాలును యిచ్చినపుడు, లేక పిల్లలను ఆడించినపుడు, యింతెందుకు, మీ సిగరెట్టును వెలిగించినపుడు మీలో కలిగే అనుభవము! మా ఎయిర్ హోస్టెస్ మిమ్మల్ని ఏ యితర ఎయిర్‌లైను చూడలేనంత ఆదరాభిమానములతో చూస్తుంది.

మీరు వచ్చేసారి విమాన ప్రయాణము చేస్తే, ఎయిర్-ఇండియాలో ప్రయాణము చేయండి—మీ దేశపు ఎయిర్‌లైన్. ఎయిర్-ఇండియాకు భారతీయుల గొప్పదనము తెలియును. భారతీయుల పద్ధతులు, వారు కోరే సౌకర్యముల తీరు తెన్నులు బాగా తెలియును. ముఖములు ఎల్లప్పుడూ చిరునవ్వులతో ఉండుటకు ఏమేమి చేయాలో ఎయిర్-ఇండియాకు తెలియును.

ఎయిర్-ఇండియాలో

AI 6179

వారఫలం

మహేష్

22 2 1974 శుక్రవారం మొదలు
28-2-1974 గురువారం వరకు

మేషం :— రావలసినడబ్బు సమయానికి అందుతుంది. వృత్తిలో ఆదాయం బాగుంటుంది. వారం మధ్యలో ప్రయాసకు గురి కాగలరు. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలూ అనుకూలంగా ఉంటాయి. స్త్రీలకు- ఆరోగ్యం బాగుండదు. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

వృషభం .— ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి నూతన విషయాలను తెల్సుకొంటారు వారం ఆఖరులో లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రాగలదు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

మిథునం :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. మిత్రులకు సహాయం చేస్తారు అధికారుల వలన జరుగవలసిన వ్యవహారలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. సాహసములో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. స్త్రీలకు - ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కర్కాటకం — ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది అనవసరమైన వ్యయం చేస్తారు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. మీ కంటే పెద్దవారుకూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారల్లో చికాకులు యేర్పడతాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

సింహం :— ఇతరులతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. వారం మధ్యలో వ్యతిరేక పరిస్థితి యేర్పడు తుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం రాగలదు. వారం ఆఖరులో మీ కార్యక్రమాలు విజయవంతంగా నెరవేరతాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది.

కన్య -- వ్యాపారంలో శ్రమ మించి ఫలితాలు లభిస్తుంది. పోటీవారితో వాద ప్రతివాదాలు తగవు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో ప్రయాసవిరాది, ప్రయోజనం మంగాకరిది కాగల పరిస్థితి యేర్పడుతుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారలు బాగుంటాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

తుల .— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగు తుంది. అనవసర వ్యాప్తి సందేహాలు కలుగుతాయి. భాగస్వాములతో కలసిచేసే వ్యాపారాలు లాభిస్తాయి. పోటీవారిలో గౌరవం బాగుంటుంది స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది

వృశ్చికం :— మీరు ముగవనాటాలకులోంగి పోవడం వలన యిబ్బంది కలుగు తుంది. పుణ్యకార్యాలు చేస్తారు. ప్రయాణాలు ఫలిస్తాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో యితరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :-- మీ కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారలు అనుకూలంగా ఉంటాయి. భవిష్యత్తులో మీకు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధి సాధించగలరు స్త్రీలకు - ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

మకరం :— మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. నూతన వ్యవహారాలు బాగుంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కుంభం :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కోర్టు వ్యవహారాలు బాగుంటాయి. ఎక్కువ సాంగత్యం లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. అనుకూల వార్తలను వింటారు

మీనం — మీ శాలనాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది, వారం మధ్యలో పెట్టి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. మీరు ఊహించని ఏదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. స్త్రీలకు— కుటుంబ వ్యవహారలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.

నూరేళ్లకు పైనాటి మాట !

అబ్రహాం లింకన్ అమెరికా అధ్యక్షుడుగా ఎన్నికైనాడు. తన మంత్రివర్గాన్ని (అమెరికా రాజ్యాంగంలో మంత్రులని సెక్రటరీలు అంటారు) నియమించుకోవలసిన సమయం వచ్చింది

ప్రజాస్వామికంగదా ! ఎన్నో రాష్ట్రాలలో ఎంతో మంది నాయకుల సహకారంతో ఎన్నికైనాడు అన్ని రాష్ట్రాలలోనూ అతనికి అభినందన సభలు జరుగుతున్నయ్! ఆ సభా నిర్వాహకుల అందరి మొఖాల్లోనూ మంత్రి పదవుల మీద ఆశలు కన్పిస్తున్నయ్ ! అందరూ తన పార్టీవారే ! తనను మనస్ఫూర్తిగా బలపరచి గెలిపించినవారే ! కాని మంత్రి పదవులు ఎంత మందికి యివ్వగలడు ? ఎవరికి కాదనగలడు ?

పెద్ద సందిగ్ధంలో పడ్డాడు ! ఒక దశలో విసుగుకూడా పుట్టింది !

ఒక అభినందన సభలో ప్రసంగిస్తూ ఒక కథ చెప్పాడు.

''అనగా అనగా ఒక రాజు ! రాజుకి ఒక మంత్రి ఉండాలి కదా ! ఉన్నాడు ! ఆ రాజుకి వేట అంటే మహా ఇష్టం ! వేటకు ముహూర్తాలు పెట్టడం, తగిన ఏర్పాట్లు చేయించడం మంత్రి పని ! అందులో ఆ మంత్రి మహా మేధావి ! త్రికాలజ్ఞుడు ! ముహూర్తాలు పెట్టడంలో దిట్ట !

ఒక రోజు వేటకి మంచి ముహూర్తం నిర్ణయించి —కావలసిన ఏర్పాట్లన్నీ చేశాడు ?

రాజుగారు మంచి మార్బలంతో వేటకి బయలుదేరి వెళుతున్నాడు

రాజు పల్లకీలో కూర్చున్నాడు ! ప్రక్కన మంత్రిగారు గుర్రంమీద వెళుతున్నారు !

ఊరి బయటికి వెళ్ళేటంతకి— సాయం

మంత్రి పదవులు-వారసత్వపు హక్కు !!

డి. వి. నరసరాజు

కాలం అయింది !

పుతికిన బట్టలు గాడిద మీద వేసుకొని ఒక చాకలి వూళ్ళోకి వస్తున్నాడు !

రాజుగారికి నమస్కరించి ''ఎక్కడికి స్వామీ ! ప్రయాణం'' అని అడిగాడు !

'వేటకి' అన్నాడు మంత్రి !

''అదేమిటిస్వామీ ! ఇప్పుడు పోతున్నారు? రాత్రికి వాన వస్తుంది'' అన్నాడు చాకలి !

''ఛ ! ఛ'' అని నవ్వేశాడు మంత్రి ! ''తిథి, వార, నక్షత్రాలు చూసే ముహూర్తం పెట్టాను ! అయినా ఈ ఎండలలో వర్షమేమిటి, నీ మొఖం ?'' అన్నాడు !

రాజుగారు వేటకి వెళ్ళారు ! చాకలి ఇంటికి వెళ్ళాడు !

సిబ్బందితో రాజుగారు అడవిలోని తమ గుడారాలకు చేరే సరికి — వురుములు మెరుపులతో కుండపోతగా వర్షం ప్రారంభమైంది !

వేట సాగలేదు. వర్షంలో తడిసి అందరూ తిరిగి ఆ రాత్రే రాజధానికి చేరుకున్నారు !

మరునాడు రాజుగారికి చాకలి చెప్పింది జ్ఞాపకం వచ్చింది. త్రికాలజ్ఞుడైన మంత్రికే తెలియనిది — చాకలికి ఎలా తెలిసింది — వర్షం వస్తుందని ?

చాకలిని పిలిపించాడు ! వాణ్ణే మంత్రిని చేయాలని దాదాపు నిర్ణయించుకొన్నాడు ! అడిగాడు !

''రాత్రి వర్షం వస్తుందని ముందే నీకెలా తెలిసింది'' అని

''అబ్బే ! నాకేం తెలుసు బాబూ ! నాకా జ్ఞానం తెలివా ?'' అన్నాడు చాకలి చిరునవ్వుతో !

'మరి ఎవరు చెప్పారు ?''

''నా గాడిద ! వర్షం వస్తుందని దానికి ఒక పూట ముందే తెలుస్తుంది ! అప్పుడు అది చెవులు ఒక మాదిరిగా నిక్కబొడుతది ! అదే నాకు గుర్తు'' అన్నాడు చాకలి

వెంటనే రాజుగారు ఆ గాడిదను రప్పించి, సకల మర్యాదలతో సత్కరించి, తన మంత్రిగా



నియమించుకొన్నారు ''

అని యీ కథ చెప్పి —

''మంత్రి పదవులపై గాడిదలకు వారసత్వపు హక్కు ఆనాటి నుంచి ప్రారంభమైంది'' అని తన వుపన్యాసం ముగించాడు లింకన్ !



• మన పదవులపై వారసత్వపు హక్కు లేకుండా తెలుసా?

ఉత్తరాలు

(4వ పేజీ తరువాయి)

ప్రయోగాలలో శ్రీనివాస్ ఉద్దేశ్యమేమిటి ? కృష్ణకు అంద్ర అంటూ వందల కొలది అభిమాన సంఘాలున్నవి. ఆయన నటిస్తున్న చిత్రాల సంఖ్య పెరుగుతూ ఆయన చిత్రాలకు వస్తున్న కలెక్షన్లు ఎవరి చిత్రాలకు వస్తున్నవి ? ఆయన ఈనాడు ఒకగొప్ప నిర్మాత. శ్రీనివాస్ ఈ విషయాన్ని గమనించాలని కోర్తాను

జవాజి కోటేశ్వరరావు (శీతనపల్లి)

కోతికి యావజ్జీవ కారాగారం !

అంటోఫాగస్టా (చిలీ) అనే చోట ఓ పెంపుడు కోతి "ఏపెటో" ఓ గంతేసి, తన పక్కింటి అతను తినబోతున్న శాండ్‌విచ్‌ని పూర్తిగా లాక్కుని పరపర తినేసిందట. ఆ శాండ్‌విచ్‌లోని మిరియం ఘాటు కొంచెం ఎక్కువై, దాంతో బుర్రతిరిగినట్లయి ఎదురొచ్చిన ఓ ముగ్గుర్ని ఘోరంగా కరిచి చేతికందిన ప్రతివస్తువూ నాశనంచేయ నారంభించిందట. ఈ విషయంలో పోలీసులు కలుగ జేసుకుని ఆ కోతిని అరెస్టుచేసి, జడ్జిగారి ఎదుట హాజరు పెట్టారట, జడ్జిగారా కోతిగారు చేసిన దుండగాలన్నిటినీ విచారించి ఓ జంతు ప్రదర్శనశాలలో యావజ్జీవం గొలుసుతో కట్టేసి ఆ కోతిని వుంచా లని శిక్ష వేశారట.

ఒక వారం విపరీతం

ప్రియురాలు భార్య ఔతుందా !

తమిళనాడుకు చెందిన పోరూరు గ్రామంలో చిత్తయ్య అనే అతనిభార్య అరవై ఏళ్ళ నారందమ్మ ఓ 23 ఏళ్ళ కరియన్ అనే అతనితో అక్రమ సంబంధం పెట్టుకుందట. వారిద్దరికీ ఆ సంబంధం ఆరంభమయిన ఆర్నెల్లకు కరియన్‌కు పెళ్ళయ్యిందట. అనక కరియన్ నెమ్మదిగా నారందమ్మతో సంబంధం దూరం చేసుకో నారంభించాడట. నారందమ్మ కరియన్ భార్యతో స్నేహంచేసి, ఆమెకు వ్యభిచారం మీద ట్యూషన్లు చెప్పి, ఓ కుర్రాడిని సూచించిందట. ఈ విషయం కరియన్ భార్య తన భర్తతో చెప్పిందట. తన భార్యను తప్పుదారికి తీయ ప్రయత్నిస్తున్న నారందమ్మ మీద అతను పగ పట్టాడట. ఓ రోజు నారందమ్మ తన పొలంలోని పాకలోకి కరియన్ని ఆహ్వానించిందట. అవకాశం కోసం కాచుకున్న కరియన్ పాకలో ఒళ్ళు మరచి పరవశించిపోతున్న నారందమ్మను చేతికందిన కొడవలితో నరికి చంపి పారిపోయాడట. అనక పోలీసులకు దొరికిపోయాక ఈ కథంతా చెప్పాడట —లవ్వీజానెవ్వర్ వోల్డ్ !

చావుతెచ్చిన మూడు తమలపాకులు...

కర్నాటక రాష్ట్రం మడకెరిలో 25 ఏళ్ళ నంజప్ప అనే ఓ యువకుడో కిళ్ళీ కొట్టుకు వెళ్ళి పావలా ఇచ్చి తమలపాకులిమ్మంటే ఆ కొట్టు ఆసామీకాఖ్ఖాన్ తొమ్మిదాకులు ఇచ్చాడట. మరితొమ్మిది అన్యాయమని, పన్నెండయినా ఇవ్వమని నంజప్ప పోట్లాడితే కన్నాను కోపం వచ్చి, అందుబాటులో వున్న కొబ్బరికాయతో నంజప్ప నడినెత్తిమీద ఓ పెట్టు పెట్టాడట. దాంతో అతని తలపగిలి చనిపోయాడట.

మగవేషంతో మగువ

22 ఏళ్ళ మేరి అనే అమ్మాయి మగవేషంలో హుబ్లీ నుంచి భద్రావతికి వెళ్ళి అక్కడ మగవారితో జట్టు పట్టి, వారి రహస్యాలకు వెళ్ళి, పోలీసు కళ్ళుగప్పి, తనపని నెరవేర్చుకుంటోందట. పోలీసులొకసారి అనుమానించి అరెస్టుచేసి తీసుకువెళ్ళినా కూడా ఆమె ఆడపిల్లని తేలిపోయిందట. అంతేగాక ఆమెకు భద్రావతిలో జరిగిన కొన్ని దొంగతనాలతో కూడా ఆమెకు ప్రమేయం వున్నట్టు తేలిందట.

దేవుడికే... ?


బికనీరుకు చెందిన "లక్ష్మీనాథ్ జీ" దేవాలయంలో దొంగలు ప్రవేశించి, 40 తులాల బంగారు నగలు ఎత్తుకు పోతూ పోతూ అందులో లేకుండాపడం చేసిన తలుపులుకూడా తీసుకు పోయారట. అంతేకాకుండా మూలవిగ్రహానికి వజ్రవైడూర్యాలతో చేసిన కళ్ళలో ఓ కన్నుకూడా వూడబీకి తీసుకు పోయారట. ఈ దేవాలయం అయిదొందలఏళ్ళనాటిదట.

ఆకలి మంట


పొట్టగడవడానికి చేదామంటే పనిలేని కారణంగా, ఆదాయంలేక, తినడానికి తిండిలేక, ఆకలి మంటలను భరించలేక కర్నాటక రాష్ట్రం కనువుపల్లి గ్రామంలో 45 ఏళ్ళ వెంకటాపుతను విషం తాగుతూ తనపదేళ్ళ కొడుకు నారాయణకు కూడా కొంచెం తాగించాడట. వారి శవాలను పోలీసు కనుక్కొని దర్యాప్తు చేస్తోందట.

—ఫాలాక్షుడు

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3, Editor: S. Radhakrishna



స్టూడియో కాలను
ఓ సిన్మాలో ఝాన్సీరాణీగా వేసింతర్వాత కారమ్మేసి గుర్రం కొనుక్కుంది!
సంతోషమే
సగము బలము
బాపు



అయ్యో బాబోయ్ మోర్ దాన్ డబుల్స్ అని వెంటబడితే ఎలాగయ్యా..?! ఇది మా సర్కస్ అడ్వర్టయిజ్‌మెంట్ ప్రోగ్రాం...!
STOP
తులసీరాం

Regd. No. VJ-41 ANDHRA SACHITRA VARA PATRIKA

